
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
24-5-68
40 పైసలు



ఆహ్లాదకరమైన పరిమళము మరియు తాజావంతమైన అద్భుత అనుభవాన్ని పొందుతారు

ఆ చల్లదనం రోజంతా వుంటుంది ఎక్కువ సేపు నిలిచే పరిమళము త్రివపాదుగుణా ఉత్సాహాన్ని చేకూరుస్తుంది పట్టువలె మృదువైన శాటిన్ వలె నున్నమైన కుటికురా టాల్కం పౌడరు చల్లుకొనిన ప్రతిసారి పూర్తిగా మీదే

కొద్ది ఔషధములు ఉపబడిన కుటికురా మీ చర్మానికి అవసరమైన మృదు సంరక్షణను కలిగిస్తుంది చెమట పొక్కులు వాసనపరచే చెమట మరియు చర్మపు చికాకుల వల్ల కలిగే హానినుండి రక్షణను కలిగిస్తుంది క్రమబద్ధంగా వాడేటట్లయితే కుటికురా మీ ముఖవర్చస్సుకు సౌందర్యాన్ని చేకూరుస్తుంది

పసిపాపకు కూడా సుఖాన్ని చేకూరుస్తుంది పసిపాప మృదువైన చర్మము మీద సున్నితంగా పనిచేసి పాప చర్మాన్ని మెత్తగాను ఉపశమన కరముగాను ఉంచుతుంది

నేడే ఒక కుటికురా డబ్బాను కొనండి



కుటుంబానికంతటికూ బహుళ ప్రయోజనకరమైన టాల్కం పౌడరు

NAS 1

ప్రతి వారము

లండన్‌కు

13 సర్వీసులు

న్యూ యార్క్‌కు 7 సర్వీసులు

అన్ని సౌకర్యాలతో కూడి సుఖకరమైన ప్రయాణము



కావాలంటే దారిలో మధ్యప్రాచ్యము
మరియు యూరప్‌లో ఎక్కడైనా
ప్రయాణమును తాత్కాలికంగా
ఆపి మళ్లీ వెళ్లవచ్చును.
లండన్‌కు వున్న
సర్వీసులలో రెండు
మాస్కో మీదుగా వుంటాయి.

ఎయిర్-ఇండియా

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ బిల్డింగ్, మౌంట్ రోడ్, మద్రాసు 2
టెలిఫోన్ నెం. 86198

సహకారులు: బి ఓ ఎ సి మరియు క్వాంటాస్

AI 7293

ఉత్తరాలు

కథలు

3—5—68 సంచిక చాలా బాగుంది యర్రంశెట్టి సాయిగారి టి సి అమోఘం, గురుద్యోగ పర్వం కడుపుబ్బ నవ్వించినవి. కార్టూన్లు ఎక్కువగా ప్రచురిస్తే బాగుంటుంది

వేగూరు ప్రభావతి, (నెల్లూరు)

* * *

"పీడ వెనుక నిజం కథలోని రాజారావు పాత్ర విచిత్రంగా ఉంది అందుకే కథ కథలా కాకుండా జీవితంలా సాగిపోయింది చదువుతున్నంతసేపు

వి వి స్వామి, (కరీంనగరము)

* * *

"పీడ వెనుక నిజం" ఈ కథ చాలా బాగున్నది

వీరా బాలా త్రిపుర సుందరి (పుల్లేటికుర్రు)

* * *

శ్రీ యర్రంశెట్టి సాయి కథ టి సి అమోఘం జీవితం...... విలువ నిజం ఉన్న కథ

రాజా, (హైదరాబాదు)

* * *

శ్రీ తెళ్లపల్లివారి గురుద్యోగపర్వం చదువుతుంటే ఎంతో ఆనందం కలుగతోంది వారు ఉపయోగించిన పదాలకు ఒక్కొక్కదాని విలువ అక్షర లక్షలని చెప్పవచ్చు వాస్తవాన్ని హాస్య రూపంగా పదిమందికీ తెలియ జేస్తున్నవారికి నా హృదయపూర్వకపు ధన్యవాదాలు

జి యస్ కాంతారావు, (కరీంనగరం)

* * *

నా రచన 'మిధ్యాబింబాలు', తద్వారా నాకూ, హృదయపూర్వక అభినందనల నందించిన వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు వినమ్రతతో అందజేస్తున్నాను

ఉత్తరాల ద్వారా నన్నభినందిస్తూ కొందరు, పర్సనల్‌గా మరికొందరూ కొన్ని సందేహాలను వెలిబుచ్చారు "డాక్టర్‌లో కవి ఇమడ లేడనటం న్యాయంకాదేమో ఎందరలా వుండటం లేదు? జానకి సూయిసైడ్ చేసుకోటం అనవసర మనుకుంటాము. అసలే ఐడియాతో వ్రాశారు? అందులోని పాత్ర లేవైనా మీ నిజజీవితానికి ప్రతిరూపాలా?" అన్నవి మచ్చుకు కొన్ని సందేహాలు అంత శ్రద్ధగా కథ చదివి అభినందనలను సందేహాలను అందించిన వారిని సమాధాన పర్చటం నా ధర్మం అనుకుంటున్నాను

డాక్టర్‌లో కవి వుండడనీ, వుండలేడనీ నా భావం కాదు మానవుని మస్తిష్కం ఒకే లాగుండదు కొందరు దేనినేనీ తట్టుకుని విధికి ఎదురుగా నిలబడి ఎదురీదగల మనస్తత్వం గల వారుంటారు చిరుగాలికే చలించే సున్నిత మనస్తత్వం కలవారు మరి కొందరుంటారు ఒకే సమయంలో అనేక పనులను నిర్విఘ్నంగా నెరవేర్చగలవా రుండరని నేనన కానీ సున్నిత మనస్తత్వానికి, తీయని భావుకతకీ అలవాటు పడి, చిరుతాపానికే తీవ్రంగా చలించి, విపరీతమైన మనోవ్యాకులతను అనుభవించే వారనేకు లుంటారు ఏ సంఘర్షణ ఐనా మనస్తత్వానికే గాని, వృత్తికి సంబంధించి వుండదు.

సృష్టిలో ఏ ఒక్కటి మరొక దానిని పోలివుండదు. అటువంటిది మానవ మస్తిష్కం అన్నింటా ఒకే లాగుండాలనే నియమం లేదని నా భావం

కృత్రిమ సౌందర్యానికి, మనో సౌందర్యానికి వన్నెలు చిన్నెలు కల్పించి భావుకతతో లేని లోకాలను సాకారంగా ముందూహించుకుని ఆనంద పరవశుడౌతాడు కవి

శస్త్ర చికిత్సలో మనసు కరడుగట్టి విరక్తిని పెంపు చేసుకుంటాడు సర్జన్ సున్నిత మనస్తత్వం మనోదవుర్బల్యం గల డాక్టర్ వేణు ఈ మానసిక సంఘర్షణని తట్టుకోలేకపోయాడు కేవలం డాక్టరుగా మిగిలి పోయాడు

అలాగే ఆవేశమేకాని ఆలోచనలేని జానకి, వేణు తిరస్కృతితో, ఏదో ప్రతీకారం సాధిద్దామనుకుని మరొక పెళ్లి చేసుకుంది కానీ త్వర పడ్డానని అర్థమయాక, అందరూ తనని వదిలినా తన పెన్నిధిని వెతుక్కుంటూవచ్చి తన ప్రియుని సన్నిధిలో కన్నుమూసింది

మరికొందరు వెలిబుచ్చిన సందేహానికి ఒక్కటే నా సమాధానం శాంతి, లక్ష్మి, జానకి ఏవీ నాకు ప్రతిబింబాలు కావు కేవలం నేను సృష్టించిన మిధ్యాబింబాలు

కుమారి కె వి కృష్ణ కుమారి, (కాకినాడ)

మెదడుకి మేత

22—3—68 వ తేదీ పత్రికలో మెదడుకి మేత శీర్షికలోని యుద్ధరంగపు బొమ్మలు రెంటిలోనూ కూడా తప్పులు ఏవిధంగానో దొర్లేయి సమస్యలోని యుద్ధరంగంలో 17 నుంచి 21 కి, 7 నుంచి 3 కి గీతలుండాలి అల్లాగే జవాబులోని యుద్ధరంగంలో 16 నుంచి 20 కి గీతఉండాలి

—మహీధర నళినీ మోహన్, (ఢిల్లీ)

కార్టూన్

3—5—68 తేదీ ఆంధ్ర సచిత్రవారపత్రికలో మీరు ప్రచురించిన "సౌండ్ ఆఫ్ మ్యూజిక్" కార్టూను చాలా బాగుంది

ద్రోణంరాజు సుభద్రా రామకృష్ణ, విశాఖపట్నం

మహీధరోక్తులు

కాంతమూర్తిగారు చెప్పినట్లు "మూఢుడెరుగంగ నేర్చునే?" అనే నేను వ్రాశాను, అచ్చులో ఒక "గ" ఎగిరిపోయింది అల్లాగే పాఠకులెవరూ చూపించ లేదు కాని "న్యాయవాదులకును నాయకాగ్రణులకు" అనే పద్యంలో "ను" అచ్చు పడలేదు ఇల్లాంటి ముద్రారాక్షసాలు ఇంకా ఉండవచ్చు వచనంలో అయితే ఫరవాలేదు కాని, పద్యాలలో ఇటువంటి అచ్చుతప్పులు మరీ కొట్టవచ్చినట్లు కనిపిస్తాయి

—మహీధర నళినీమోహన్.

(61వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం 24—5—'68

కీలకనామ సం॥ వైశాఖ బహుళ త్రయోదశి

సంపుటము · 60 సంచిక . 37

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26 00
6 మాసముల చందా	13 00
3 మాసముల చందా	6 50

విషయానుక్రమణిక

ముఖచిత్రం 'నటి వాణిశ్రీ'
ఫోటో: (ప్రభాకర్)

సీరియల్ నవలలు:


చీకటి కడుపున కాంతి — 16
హృదయం చిగిర్చింది — 44

కథలు :

ప్రేమకథ — 24
ప్రాకనితీగ — 34

శీర్షికలు వ్యాసాలు, సినిమా:

ఉత్తరాలు — 2, ఊమెన్ కార్టూన్ — 3, న్యూఢిల్లీలేఖ—4, హైదరాబాదులో దేశోద్ధారకుని శతజయంత్యుత్సవ సభ — 7, బృహత్కథామంజరి — 9, ఒకవారం విపరీతం — 10, ఆవేశాలూ — అపరాధాలూ — 11, అసియా ఆశయభావాల ఉత్పత్తి కేంద్రం — 13, ప్రశ్నావళి — 15 ధర్మపథం — 23, బాలసాహితి — 30, వనితాలోకం వ్యాసం — 31, కాలేజీ జ్యూలియట్లు (కార్టూన్లు) — 33, మహీధరోక్తులు—38 రంగుల రాట్నం — 39, వారఫలం — 40, ముగ్గురు మూర్ఖులు — 42, అభియోగాలలో వింతలు — 43, నటి షీలా పరిచయం — 50, అపీ—యుపీ —52, చిత్ర సమీక్ష, సినిమా — 53 సినిమాడైరీ — 55, మీకు తెలుసా ? — 58, ఆటలు — 63, పుస్తకాలు — 64.


తొట్టెతోపాటు
పాపాయిని కూడా
పారెయ్యకు
ప్రజల
డిపాజిట్లు
బ్యాంకుల
సోషల్.
కంట్రోలు
అది
చదవకు
చాల
అపాయం
ప్రభుత్వ ఆధిపత్యాలవల్ల
1966-67 లో
22.36 కోట్లు
నష్టం వచ్చింది.
ప్రజల
మీద
బరువు
ఫర్వాలేదు
రాజకీయ
పార్టీలకు
బిల్లు

ఆహార సమస్య - భవిష్యత్తు

ఇటీవలే తన దేశ ప్రజలతో టెలివిషన్ మీద మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ ఇలా అన్నారు— 'దేశం గురించి ఆలోచించేవారు కరువయి పోయారు. తమ స్వార్థం గురించి మాట్లాడేవారే ఎక్కువయిపోయారు'

భారతీయ సంస్కృతి అమెరికాకి ఇంత త్వరగా పాకినందుకు మనం సంతోషించాలి మన ఇతిహాసం మహాభారతం ప్రతి అమెరికన్‌కీ అందుబాటులో ఉండేట్లు చెయ్యాలి, బయిబిలు గ్రంథంలాగే కురుక్షేత్రయుద్ధం సోదర తుల్యులమధ్య పదిహేడురోజులు జరిగింది ఆర్యజాతి సగం నాశనం అయిన తర్వాత పాండవులు రాజ్యాన్ని గెలుచుకున్నారు.

పాండవులకి ఒక్కొక్కరికీ భార్యలు ఉన్నప్పటికీ ఉమ్మడిగా ఒక భార్య ఉన్న సంగతి అందరికీ తెలుసు అయిదుగురు సోదరులూ తమ వృద్ధాప్యంలో మోక్షం సాధించాలనుకున్నారు ద్రౌపది తప్ప తక్కిన భార్యలని ఇళ్లలో వదిలి హిమాలయారోహణ ప్రారంభించారు పాంచాలి మొదలుగా నలుగురు అన్నదమ్ములు దారిలో పడిపోయారు అయినా తమ తమ మోక్ష దృష్టిలో పడిపోయి ఏ ఒక్కరూ తమ అన్నదమ్ములు కూడా వస్తున్నారో లేదో వెనక్కి చూసుకోలేదు

స్వార్థం ప్రాముఖ్యత

ఇది అప్పటినుంచీ గమనార్హంగా ఉన్న హైందవ ధర్మాలలో ఒకటి వ్యాపారంలో కానివ్వండి, రాజకీయాలలో కానివ్వండి (రాజకీయాలే పెద్ద వ్యాపారం కదా?), మనదేశంలో వ్యక్తి స్వార్థం అన్నిటికన్నా ముఖ్యమయినది, దేశం, పార్టీ, వర్గం, కుటుంబం వీటన్నిటికన్నా స్వార్థమే ముఖ్యం ఈ స్వార్థమే శ్రీమతి గాంధీని పదవిలో నిలబెడ్తోంది. ఈ స్వార్థమే చేతగాని ప్రభుత్వాన్ని అధికారంలో ఉంచింది శ్రీమతి గాంధీ చుట్టూ మూగిఉన్న నవరత్నాలు తమ తమ ఇళ్లబయట పేరూ ఊరూ లేనివాళ్ళు, నిర్ణయాలు ముఖ్యం కాదు వినోద ప్రదర్శన ముఖ్యం నాశనం, దుఃఖం, అప్పులు, సరిగా నడవని పరిశ్రమలు, పోటీ లేని నిర్వహణ, చాలీచాలని ఎగుమతులు, క్షీణించిన నిల్వలు, రద్దీ ఎక్కువ అయిన రోడ్డులు, పాడుబడుతున్న నగరాలు, బాధ్యత తెలియని పిన్నవయస్కులు, దూరపుచూపు లేని అధికారులు, మనకవచ్చిన రాజకీయవాదులు– అందరూ కూలిపోతూ ఉన్న ప్రభుత్వపు శిథిలాలమీద నిలుద్దామని చూస్తున్నారు

ఇదీ మే 1968 లో న్యూఢిల్లీ పరిస్థితి

భారత విదేశీయాంగ మంత్రిత్వపుశాఖ ఏనుగులాంటిది దానిని పోషించటం ఎంతో కర్చుతో కూడినపని, ఎంతవరకూ ఉపయోగపడుతుందో ఎవరికీ తెలియదు అధ్యక్షుడు లిండన్ జాన్సన్ అమెరికా ఆసియానుంచి క్రమంగా వెళ్లిపోతుందని ప్రకటించగానే ఈ శాఖవారి మంద గమనం గురించి పత్రికలలో ఏవేవో వార్తలు పడ్డాయి. ఎంత బద్ధకస్తులకయినా ఎప్పుడో ఒకసారి పనిచెయ్యాలని బుద్ధిపుడుతుంది కదా!

హనాయి మర్యాద

చివరికి శ్రీమతి గాంధీ, ఆమె పరివారం గౌరవానికి భంగం తీసుకు వచ్చింది ఎవరు? దుర్మార్గులయిన అమెరికన్‌లా? కాదు, ఉత్తర వియత్నాంవారు న్యూఢిల్లీలో శాంతి చర్చలు పెట్టటానికి ఏమాత్రం వీలులేదని అన్నారు వాళ్ళు

శ్రీమతి గాంధీ అమెరికన్ల బాంబులని ఖండించే అవకాశాన్ని ఒక్కదానిని వదులుకోలేదు గాని ఉత్తర వియత్నాంవారి గెరిల్లా యుద్ధాన్నిగురించి మాట్లాడనే మాట్లాడరు పారిస్‌లో చర్చలు జరగపోటూ ఉండగా వియత్‌కాంగ్‌వారు యుద్ధతీవ్రతని ఎక్కువ చేస్తున్నారు.

డబ్బు సంచులు

అమెరికన్‌లని గురించి ఒకమాట. వీరి ధర్మం [illegible] ప్రముఖమయింది. వారి డబ్బుసంచులు గలగల లాడుతూ ఉంటాయి. భారతదేశాన్ని కమ్యూనిజం బారినుంచి తప్పించటం తమ ధర్మం, కర్తవ్యం అనుకున్నారు. ఇతరదేశాలలో కమ్యూనిస్టులు పోట్లాడి, యుద్ధంచేసి అధికారంలోనికి వచ్చారు భారతదేశంలో కొన్నివేలకోట్లు అమెరికన్ డబ్బు కర్చుఅయిన తర్వాత కమ్యూనిస్టులు ఎన్నికలద్వారా కేరళలో ప్రభుత్వం ఏర్పాటుచేశారు వంగరాష్ట్రంలో కూడా అధికారంలోకివచ్చారు కాని తొందరపడి పదవులు పోగొట్టుకున్నారు

నేడు బాంకులలో, రవాణాసంస్థలలో, రయిల్వేలలో, హార్బరులలో, నూనెపరిశ్రమలలో కమ్యూనిస్టు కార్మికనాయకులే దేశ పయిచెయ్యి. శ్రీ డాంగే తలుచుకుంటే ఒక్కక్షణంలో ఈ దేశం ఆర్థిక గమనాన్ని కుంటుపడేట్లు చెయ్యగలరు. అంటే అమెరికన్లు తమ పవిత్ర కర్తవ్యాన్ని నెరవేర్చలేక పోయ్యారన్నమాట.

భారతదేశానికి లభించిన ఆహార సహాయం గురించి ఎప్పుడూ వాదవివాదాలు పార్లమెంటులో జరుగుతూనే ఉంటాయి పి ఎల్. 480 ఎప్పుడూ విమర్శకి గురి అవుతూనే ఉంటుంది

భారతదేశపు విదేశీ మారక సమస్యగురించి ఒకమాట అవసరం. క్రమంగా అత్యవసరం కాని వస్తువుల దిగుమతి క్రమంగా ఆపివేశారు ఇది రెండవ ప్రణాళికతో మొదలయింది భారతదేశపు పారిశ్రామికాభివృద్ధి కూడా మరుకుగా సాగిపోతోంది దిగుమతులు ఆగటంతో బదులుగా దేశంలో ఉత్పత్తి పెరుగుతోంది

దిగుమతులు—దేశంలో ఉత్పత్తి

ఆహారం సాధారణ వస్తువులతో పోల్చదగ్గది కాదు కాని, దాని దిగుమతులు మన స్వయంకృషికి అడ్డుపడ్డాయి పి ఎల్. 480 వలన భారతదేశంలో అదనపు ఆహారం దినుసుల ఉత్పత్తి ప్రయత్నాలు జరిగాయి. శ్రీ కె. డి మాలవియా, పెంకులనుంచి బియ్యం తయారు చెయ్యటానికి ప్రయత్నించారు. కాని చివరికి

కాబట్టి పి ఎల్ 480 దిగుమతులని అనవసరంగా చేసినందుకు విమర్శిస్తారని గట్టిగా చెప్పవచ్చు. అమెరికానుంచి రూపాయి చెల్లింపుతో బియ్యం తెచ్చుకుని మనం ఎగుమతిచేసే వస్తుదినుసుల వంటి పంటలు వేసుకుని విదేశ మారకద్రవ్యం సంపాదించుకొనటానికి ప్రయత్నిస్తూ వచ్చాము


1942 వంగరాష్ట్ర క్షామం, 1967-68 బీహారు క్షామం పరిస్థితులు పోల్చిచూడటం అవసరం. 1942 క్షామం సందర్భంలో ప్రభుత్వంవారు ఎంతో ఉపయోగకరమయిన సమాచారం సేకరించి క్షామనివారణ పద్ధతులకి సంబంధించిన సూచనలు ఎన్నో చేశారు అవంతా తిరస్కారభావంతో ఉండి పుస్తకాలన్నీ ఆహారమంత్రిశాఖ కార్యాలయాలలో ఎవరూ చూడకుండా పడిఉన్నాయి.

నివేదికలు

ప్రణాళికా సంఘంవారు అందమయిన నివేదికలు ఎన్నో తయారుచేశారు. ఆహార ధాన్యాలు పండే భూములు వస్తుదినుసులు మొదలయిన పంటలకి వాడుతున్నారనే సంగతి వారు గమనించినట్లు లేదు. చక్కెర తీసుకోండి, 1965-66 లో చక్కెర పంటకి 679 లక్షల ఎకరాలు సాగుబడి చేశారు. 1931-32 లో 2905 లక్షల ఎకరాలు వాడారు. అంటే 35 సంవత్సరాలకి 3885 లక్షల ఎకరాలు ఎక్కువభూమి సాగుబడి చేశారన్నమాట. 1951-52 లో 4214 లక్షల ఎకరాలు సాగుబడి చేశారు. మూడు ప్రణాళికలలో 2576 లక్షల ఎకరాలు అదనంగా చక్కెర పంటకిందకి వచ్చాయి. ఇదంతా ఆహార ధాన్యాలపంట తగ్గింపుకేకదా?

బియ్యం—గోధుమ

భారతదేశంలో గోధుమపంట సాగుబడికోసం వాడేభూమి పరిమితంగా ఉంది. అదీకాక గోధుమ చలికాలంలో వేసేపంట. వరిసంగతి వేరు. రెండు పంటలు పండించవచ్చు, చేస్తున్నారుకూడా. అయినా ఇంకా అభివృద్ధి కావాలి. భారతదేశం తనకి కావలసినంత వరి పండించుకోగలదు కాని పి ఎల్ 480 ధర్మమా అంటూ బియ్యం తినేవారికి గోధుమ తినే అల



గోపవరపుగూడెంలో పెళ్లిపందిరి క్రింద సజీవ దహనమైపోయిన మనుష్యుల భీభత్స దృశ్యం. ప్రాణాలను రక్షించుకునేందుకు మగవారు తప్పించుకుపోగా, మిగిలిన ఆడవారు ఆహుతైపోయారు! ఈ దుర్ఘటన ఫలితంగా మొత్తం 70 మంది చనిపోయారు.

న్యూఢిల్లీ లేఖ

వాట్లు వస్తున్నాయి. ఇక గోధుమవంటి ఎంత ఎక్కువ అయినా మనకి సరిపోదు. 1971 తర్వాత ఆహారధాన్యాల దిగుమతి ఉండదు అనుకోనటంకల్ల.

అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ కార్య సాధనవివట్టి సహాయం అన్నారు. అందు చేతనే ఆహారోత్పత్తి విషయమయి ఇంత హడావుడి బయలుదేరింది. భారతదేశంలో చాలా పార్టీలు పి. ఎల్. 480 వద్దం టున్నా అమెరికా మనకి ఇంత ఆహారధాన్యం ఇస్తానంటున్నది? భారతదేశంలో పి. ఎల్. 480 డబ్బులు చాలా దుర్వినియోగం చేస్తున్నారని ఇంత ఆరోపణ జరుగుతూ ఉంటే ఇంకా ఆ సహాయం రూపాయలకే ముడిపెడుతున్నారెందుకు? ఈ ప్రశ్నలకి. బాబూ జగజీవనరామ్, అమెరికా ప్రభుత్వాలు రెండూ సమాధానాలు ఇవ్వాలి.

*   *   *

ఇటీవలే అమెరికాకి వెళ్లిన రయితు బిడ్డ బొమ్మ ఒకటి పత్రికలలో వేశారు. ఈ రయితుబిడ్డ ఒక యువతి. బొమ్మలో ఆమె కిందుగా ఉన్న మెడకల జంపర్ వేసుకుని ఉంది ఈ కర్షకపుత్రిక ప్రయాణపు కర్చులు భరించేది అమెరికా దేశపు జనం. నాలుగేళ్ల క్రితం మా విలేఖరి వాషింగ్టన్‌లో ఒక కర్షక బృందాన్ని కలిశాడు. దానికి కీ. శే. డా. దేశముఖ్ నాయకులు. ఒక సభ్యుడికి చాందినీ చవుక్‌లో చక్కటి పొలం ఒకటి ఉంది. ఈ రకం చాందినీచవుక్ కర్షకుల ధర్మమా అంటూ మన ఆహారధాన్యాల ఉత్పత్తి క్రమంగా తగ్గిపోతూ వచ్చింది.

కమ్యూనిటీ డెవలప్‌మెంటు మంత్రి శ్రీ ఎస్. కె. డే గారు మన పద్ధతులని అవలంబించి తమ ఉత్పత్తిని పెంచుకోమని కొన్ని పాశ్చాత్య దేశాలకి సలహా ఇచ్చారు.

మహర్షి మహేష్‌యోగి, ఎస్. కె. డే. ల సహాయంతో అమెరికా ఏమి సాధించలేదు? అధ్యక్షుడు జాన్సన్‌కూడా భారతదేశ ప్రభావాలు అమెరికాలో ఎక్కువ అవుతున్నట్లు గమనించారని ఇంతకిముందే అన్నాను.

హైదరాబాదులో దేశోద్ధారకుని శతజయంతి ఉత్సవసభ

దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి శతజయంత్యుత్సవ సభ మే 6వ తేదీ సాయంత్రం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ప్రభుత్వ సంగీత కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ జనగామ ఆంజనేయులు నేతృత్వం క్రింద జరిగిన షోడశ వీణానాదంతో ప్రారంభం అయింది

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, శతజయంతి ఉత్సవ సంఘాధ్యక్షులు అయిన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభికులకు స్వాగతం పలికారు పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం సభకి అధ్యక్షత వహించారు

ఈ సందర్భంగా, రవీంద్రభారతి మందిరం ప్రత్యేకంగా, మనోహరంగా అలంకరింపబడింది పంతులుగారి నిలువెత్తు చిత్రపటాన్ని గులాబి పుష్పమాలలతో వేదిక మధ్యలో శోభయమానంగా అలంకరించారు అనేకమంది ప్రముఖులతో ఆబాలగోపాలంతో ఆనాటి సాయంత్రం రవీంద్రభారతి కన్నుల పండువుగా కళకళ లాడింది

ఆంధ్రప్రదేశ్ జనసంబంధశాఖ శత జయంత్యుత్సవ సంఘం తరఫున పంతులుగారి జీవితము సేవ, ప్రతిభా విశేషాలని వివరించే ఒక సచిత్ర స్మారక సంచికని తెలుగులో ప్రచురించింది

పంతులుగారిని గురించిన పద్యాలని, గేయాలని ప్రముఖ నేపథ్య గాయకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు వీనుల విందుగా గానం చేశారు

అన్నిరంగాలలోను అమూల్యమైన సేవను అందించిన దేశోద్ధారకుని దివ్య స్మృతిని చిరస్మరణీయం చేయడానికి ఆంధ్ర మహాజనులంతా ఉదారంగా విరాళాలిచ్చి తోడ్పడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ స్వాగతోపన్యాసంలో స్వరాజ్య సమరంలో స్వరాష్ట్ర సాధనము సాహిత్య సముద్ధరణలో భాషావికాసోద్యమంలో యితర రంగాలలో బహుముఖంగా ప్రశంసనీయమైన సేవ చేసిన యావద్భారత జాతికి ఆదర్శమైన జీవితాన్ని గడిపిన పంతులుగారికి జోహార్లు అర్పిస్తూ యువతరం అంతా వారి ఆదర్శాన్ని తీసుకుని తమ జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని అన్నారు ఆంధ్ర జాతికి అపూర్వమైన సేవ చేసిన ఆ దివ్యపురుషుని స్మృతిని చిరస్మరణీయం చేయడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని వేసిందని రాజధానినగరంలో ఒక మందిర నిర్మాణం విజయవాడలో కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన, మూడు విశ్వకళాపరిషత్తులలో ప్రతిభావంతులైన పత్రికా వ్యాసంగ విద్యార్థులకు బంగారు పతకాలు బహూకరించే ఏర్పాట్లు చేయడానికి ఈ సంఘం నిశ్చయించిందని ఆయన అన్నారు

శత జయంత్యుత్సవ సందర్భంగా పంతులుగారి మూర్తితో తపాలాబిళ్లలు అచ్చు వేయవలసిందిగా భారత ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని కూడా ముఖ్యమంత్రి చెప్పారు

శ్రీ తెన్నేటి విశ్వనాథం తమ అధ్యక్షోపన్యాసంలో ఆంధ్రజాతికి పంతులుగారి సేవ మహోత్కృష్టమని ఎవరూ ఆలోచించని కాలంలో ఆంధ్రజాతికి సర్వతోముఖ వికాసం కలగటానికి ప్రత్యేక రాష్ట్రం అవసరమని ఆయన కృషి చేశారని, స్వరాష్ట్రం వచ్చిన తర్వాత కూడా మనం పరిష్కరించుకోవలసిన సమస్యలని వారు వివరించారని అన్నారు

రాజకీయరంగంలో, పత్రికారంగంలో, వైజ్ఞానిక రంగంలో, వాణిజ్యరంగంలో పేరిడే ముందడుగు అన్నిరంగాలలో మార్గదర్శకుడు ఆయన అని శ్రీ విశ్వనాథం అన్నారు




హైదరాబాదులో రవీంద్రభారతిలో మే 6న దేశోద్ధారక శతజయంత్యుత్సవసభలో స్వాగతోపన్యాసం ఇస్తున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి.

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమలరామచంద్ర

దేవస్మిత సాహసం



దేవస్మిత వృద్ధతాపసిని ఆమె శిష్యను గౌరవించింది మిరియాల కారం తలకెక్కిన కుక్క కళ్లవెంట నీరు ధారధారగా కారుతున్నది వాలుక వేలవేసి నానా అవస్థం పడుతున్నది దానిని చూచి యోగకరండిక ఏడుపు ప్రారంభించింది దేవస్మితకు ఇదేమీ అర్థం కాలేదు 'అమ్మా ఏమిటిది? మీ దుఃఖానికి కారణం ఏమిటి?' అని ప్రశ్నించింది

యోగకరండిక అదివరకే ఆలోచించుకొని వచ్చింది గనుక ఇలా చెప్పింది.— 'పుత్రీ! ఈ ఆడకుక్క చూచావా? ఇది నాకు పూర్వజన్మలో సవతి మే మిద్దరం ఎంతో ప్రీతితో ఉండేవాళ్ళం మా భర్త ఒక బ్రాహ్మణుడు ఆయన ఎప్పుడూ పని మీద దేశాలు తిరిగేవాడు ఇద్దరం లావణ్యంతో యౌవనంలో ఉన్నాము భర్త ఎప్పుడూ విదేశాలలో ఏమి చేయుము! నేను ఓర్చుకోలేకపోయాను. దీనాని కొక ప్రియుడితో ఉంటూ హాయిగా ఉండేదానిని. పురుషసంపర్కం ఉండడంవల్ల నా సౌందర్యం, ఆరోగ్యం చెక్కు చెదరకుండా ఉండేవి ఈ నా సవతేమో ఎప్పుడూ మితిమీరిన నియమాలతో కృశిస్తూ, పతివ్రత అనిపించుకొందామని బాధపడుతూ ఒళ్ళు చెడుపుకుంది ఇంద్రియాలను నిగ్రహించి మోహాంధులై మనస్సుకు శోషింపజేసేవారికన్న పాపులు మరొకరు ఉండరని మా అభిప్రాయం పూర్వజన్మలో అడ్డు లేకుండా ఇంద్రియ సుఖం అనుభవిస్తూ ఉండినందువల్ల నేను ఈ జన్మలో యోగిని అయి పుట్టాను అందరూ నన్ను ఆదరిస్తున్నారు అంత పతిభక్తితో గడిపిన నా సవతి కుక్కయి పుట్టింది. నన్ను చూడగానే పూర్వ జన్మజ్ఞానం కలిగి ఏడుస్తూంది, అంత నియనిష్ఠలతో ఉండి ఇలా అయిపోయానే అని భర్త జ్ఞాపకం వచ్చింది కాబోలు!'

వృద్ధతాపసి ఎత్తులు దేవస్మిత గ్రహించింది. దాని మనసులోని పాప చింతకు మనసులోనే నిందించింది

యోగకరండికకు తగినబుద్ధి చెప్పాలని దేవస్మిత తలపోసింది ఆమెతో 'అమ్మా, ఇదే ధర్మమయితే, నాకూ ఒక ప్రియుణ్ణి కుదుర్చండి అన్నది

దేవస్మిత మాటలు విని యోగకరండిక తన పాచిక పారిందని సంతోషించింది. 'పుత్రీ ఒక్కడే ఏమిటి? నా ఆశ్రమంలో

నలుగురు వణిగ్యువకులు ఉన్నారు వారితో ఆనందించు 'అన్నది వెంటనే శిష్యురాలితో పాటు వణిగ్యువకులను పంపించడానికి దేవస్మిత భవనం నుంచి బయలుదేరింది

యోగకరండిక వెళ్ళిపోయిన తర్వాత దేవస్మిత కోపం భగ్గున మండింది కోపం పట్టలేక ఆమె దేహం కంపించి పోయింది. తన సేవికను పిలిచి ఇలా అన్నది దేశాంతరంలో ఉండే నా భర్త మద్య పానంచేసి, ఆ మత్తులో తక్కిన వైశ్యులకు వాడని ఎర్రదామరల కథను తెలిపి ఉంటారు సందేహం లేదు ఆ వాడని తామరల సంగతి చూద్దామనే కుతూహలంతో వర్తకులు వచ్చి ఉంటారు నా భర్త ఏమో అక్కడే చాలకాలం ఉండిపోయారు నాకోసం వచ్చిన వీరికీ యథోచితంగా చేయవలసింది చేస్తాను 'దేవస్మితకు ఒక ఆలోచనతట్టింది తన అనుచరికి ఒకదానికి తన వేషం వేయించింది దానిని తన స్థానంలో ఉండమన్నది

యోగకరండిక ఆశ్రమం చేరింది సంగతులు వర్తకులకు వినిపించింది దివాని కొకరుగా దేవస్మిత భవనానికి వెళ్ళడానికి ఏర్పాటు చేసింది కాని, పరపురుషుడు దేవస్మిత భవనంలో ప్రవేశించడానికి అవకాశం ఉండదు కనుక వారితో ఒకనికి తన శిష్యురాలయిన సిద్ధికరి వేషం వేయించి, రత్నహారాలువేసి, అలంకరించింది దేవస్మిత భవనం చేర్చి వెళ్ళిపోయింది.

కామ మోహితుడైన ఆ వైశ్య యువకుడు దేవస్మిత భవనంలో సిద్ధికరి వేషం తీసివేసి, తన దుస్తులతో దేవస్మిత గదిలో ప్రవేశించాడు అక్కడ దేవస్మిత వేషంలో ఆమె దాసీది ఉంది ఆమెకూడా సుందరే అందువల్ల ఆమే దేవస్మిత లనుకొని, ఆవర్తకుడు సమీపించాడు

దేవస్మిత పరిచారిక అతనికి లొంగినట్లే అభినయిస్తూ, ఉమ్మెత్త విత్తులపొడి కలిపిన మద్యాన్ని అతనికి అందించింది అతడు, దానిని తాగి మత్తెక్కి వికార చేష్టలు చేశాడు గుడ్డలు ఊడ బీక్కున్నాడు, క్రరబారుగా పడి స్పృహ కోల్పోయాడు దేస్మిత పరిచారికలు, అతని వస్త్రాలు, ఆభరణాలు లాక్కున్నారు, నొసటిమీద కుక్కకాలితోగుర్తుగాగీకించారు మోసుకొనిపోయి ఒక బురదగుంటలో తోసివేశారు

తెల్లవారింది. వణిగ్యువకునికి మెలకువ వచ్చింది ఎలాగోలేచి, నొసటిమీది కుక్క కాలిగోటి గీతలు కనిపించకుండా మందు పట్టీవేసుకొని ఆశ్రమం చేరుకున్నాడు ఏమిటిది అని ఆశ్రమంలోని వారు అడిగారు 'దొంగలు కొట్టి నిలువుదోపిడి చేశారు' అని సమాధానం చెప్పాడు వాళ్ళూ నమ్మారు

తక్కిన ముగ్గురికి ఇలాటి శాస్తే జరిగింది వారు తమ దుష్కృత్యానికి వగస్తూ గుట్టుగా వెళ్ళిపోయారు

మరువాడు యోగకరండిక తన శిష్య సిద్ధికరితో పాటు దేవస్మిత భవనానికి వచ్చింది దేవస్మిత ఉమ్మెత్తగింజలపొడి కలిపిన మద్యం వారిద్దరికి ఇచ్చింది వారు బాగా కైపుఎక్కి పడిపోయారు దేవస్మిత దాసీలు వారిద్దరినీ చెవులు ముక్కులు కోసి బురద గుంటలో పడేశారు

ఇంతా జరిగిన తర్వాత దేవస్మితకు భయంపుట్టింది— ఈ వైశ్య యువకులు అవమానంతో సిగ్గుపడి, కటాక్షద్వీపం చేరినపిదప తనభర్తకు హాని తలపెడుతారేమోనని అందువల్ల తానుకూడా కటాక్ష ద్వీపానికి వెళ్ళడానికి నిశ్చయించుకొంది. అత్తగారితో ఇలా అన్నది:—

'అమ్మా, నేనూ కటాక్ష ద్వీపానికి వెళ్ళతాను ! నా భర్తను కాపాడుకుంటాను పూర్వం శక్తిమతిఅనే మహిళ కూడా ఈవిధంగానే తన భర్తను కాపాడుకొన్నది

'మణి భద్రుడనే యక్షనాథుడు జైనులకు పూజనీయుడు అతని దేవాలయం పూర్వం ఒకటి గొప్పది ఉండేది ఒకఊరిలో ఆ ఊరిలో సాగరదత్తుడనే వైశ్యుడు ఉండేవాడు అతడు పరస్త్రీలోలుడు అతనిభార్య మహాసాధ్వి పేరు శక్తిమతి సాగరదత్తుడు ఒకమారు ఒక రాత్రి పరస్త్రీతోపాటు మణిభద్రాలయానికి వెళ్ళాడు అతనిని రాజుకు పట్టిద్దామని చాలాకాలంగా కాచుకొనిఉన్న ఆ దేవాలయం దండవాసి—ద్వార పాలకుడు— వారిద్దరినీ దేవాలయంలోనే ఉంచి తలుపులు బిగించాడు తెల్లవారగానే రాజుకు అప్పగించి అవమాన పరుద్దామని అనుకున్నాడు

'తనభర్త మణిభద్ర యక్షాలయంలో బద్ధుండయాడనే వార్త శక్తిమతికి తెలిసింది ఆరాత్రే పూజనెపంతో ఆ యక్షాలయానికి వెళ్ళింది ఏ విధంగానో లోపల ప్రవేశించింది ద్వారపాలకుడు అనుమానించకుండా **పూజావిధి నిర్వర్తించింది. తన భర్త** పరస్త్రీ ఒకే మారుమూల మండపంలో బంధితులై ఉండటం చూచింది ఆ పర స్త్రీకి తన దుస్తులు నగలు ఇచ్చి ఆమె దుస్తులు తను ధరించి, తాను తెచ్చిన పూజా సామగ్రి కరండకంతో వెలుపలికి వెళ్ళిపొమ్మని చెప్పింది. ఆ పరస్త్రీ సిగ్గుపడిపోయి ఆమెకు నమస్కరించి వెలుపలికి నడిచింది.

'తెల్లవారింది' మందిర ద్వార పాలకుడు సాగరదత్తుని సంగతిని అతని కులస్థులయిన వైశ్యులందరికీ చాటించివచ్చాడు. వారంతా దేవాలయానికివచ్చి, అతనిని అతనితోపాటు ఉన్న స్త్రీని రాజాస్థానికి నడిపించారు శక్తిమతి ఆ సమయంలో తన ముఖం చూపకుండా అవగుంఠనంతో ముఖం ఆచ్ఛాదించుకొంది వైశ్యులు ఆమె శక్తిమతిఅని అనుకోలేదు దండవాసి చెప్పినట్లు పరస్త్రీయే అనుకొన్నారు. తమ కులానికి చెడ్డపేరు తెస్తున్న సాగరదత్తునికి తగినశిక్ష పడవలసిందేనని అనుకుంటూ నడిచారు

'రాజుకొలువు తీరి ఉన్నాడు. పరస్త్రీ గమనం మహాపాతకంగా భావిస్తున్నందున రాజు దండవాసి సాగరదత్తునిపై నేరం ప్రకటించగానే మండిపడ్డాడు అతనిపక్కన ఉన్న స్త్రీ అవగుంఠనం తొలగించవలసిందని ఉత్తరువుచేశాడు సాటివైశ్యులు చూచారు ఆమె సాగరదత్తుని భార్య పొరపాటు గ్రహించారు దండవాసిమాట విని మోసపోయామనుకున్నారు ఆమె శక్తిమతి సాగరదత్తుని భార్య అని రూఢిఅయింది. రాజు ఇంకా ఉగ్రుడయ్యాడు- ఆయన ఆలోచన కలవాడే కాని దండివాసి పొరపాటుతో లేనిపోని నేరం సాగరదత్తునిపై వేసినందుకు, పక్కన ఎవరున్నారో చూడకుండా తొందరపడినందుకు దండవాసిని చెరలో పెట్టమని ఉత్తరువు చేశాడు సాగరదత్తుణ్ని గౌరవంతో పంపివేశాడు

'అమ్మా! శక్తిమతి సాహసంతో ఆమె పతి రక్షితుయ్యాడు నేనుకూడా వెళ్ళి నాభర్తను రక్షించుకొంటాను'

దేవస్మిత అత్తగారిని ఈ విధంగా ఒప్పించి బేహారివేషం ధరించి సముద్ర ప్రయాణంచేసింది- కటాక్షద్వీపంచేరి తన భర్తను చూచింది భర్త సురక్షితంగా ఉన్నాడని తెలుసుకొని ఆనందించింది. గుహసేనుడు ఆమెను పురుషవేషంతో

(63వ పేజీ చూడండి)

విషాదంగా పరిణమించిన వివాహం

మే నాలుగువ కాన్పూరులో జరుగుతున్న ఓ వివాహం విషాదంగా మారి పోయింది వంటశాలలో పొంచివున్న నూనెకి నిప్పంటుకుని పందిరి తగులబడమేకాక, పెళ్ళికూతురు, ఆమె తమ్ముడు, చెల్లెలు, అమ్మమ్మ— మొత్తం నలుగురూ మసై పోయారుట

*　　*　　*

తను ప్రేమించి పెళ్ళిచేసుకుందామనుకున్న నాగం బాళ్ అనే ఆమెను వేరేఒకతనికిచ్చి వివాహం చేస్తున్నారన్న కోపంతో, రామకృషన్ అనే అతను పెళ్ళి కూతురు ముస్తాబులోవున్న ఆమెను కత్తితోపొడిచాడట కత్తిపోటు అంతరాయం కలిగించకపోవడం వల్ల వివాహం జరిగిపోయిందట ఇంత రభస జరిగినా, వివాహం చేసుకున్న ఆవ్యక్తి (పెళ్ళికొడుకు) మనస్సు సువిశాలం---ఆవునా!

అనుమానం - ఆపరేషన్

కాన్సర్ అని అనుమానించి (డాక్టర్లు) ఇద్దరి స్త్రీల స్తనాలను ఆపరేషనచేసి, తీసివేశారట ఒక



యొక పురుషుని రెక్టమ్ (మలాశయము) కూడా ఆపరేషనుచేసి తీసివేశారట కానీ, యీ మూడు ఆపరేషనులూ అయ్యాక ఆ ప్రాంతాల్లో అసలు కాన్సరు లేదనీ, పొరపాటున వుందనుకోడం వల్ల యీ ఆపరేషన్లు చేశామనీ తెలియజేశారట "పుయార్ సారీ"అంటే ప్రయోజనం ఏవిటి? పోయినభాగాలు తిరిగివస్తాయా!— ఈదారుణం కలకత్తాలో చిత్తరంజన్ కాన్సర్ ఆస్పత్రిలో జరిగింది

కాపీ పట్టుకున్నందుకు కత్తితో బెదిరింపు

పరీక్ష హాలులో తనని పట్టుకొని, "కాపీకొట్టే హక్కు" (కాపీరైటా?)ను అడ్డారన్న కోపంతో గోరక్‌పూర్‌లో పరీక్షహాలులో ఒక విద్యార్థి ఆ వుపాధ్యాయుని మీదకు కత్తితో లంఘించాడట అతనికి



సోదర విద్యార్థి బృందం సహాయం లభించడంవల్ల, వుపాధ్యాయులు హాలు వదిలి "బతికివుండిన బలిసాకు తినగవచ్చు"అని పారిపోయారట అయ్యో యిది విద్యనార్జిస్తున్న విధానం!

తల్లీ కూతుళ్ల హత్య

రాగిహోసహళ్లి (షిమోగా) గ్రామంలో ఒక నీళ్ల చెరువులో యిద్దరు స్త్రీల శవాలు దొరికాయి వీరిద్దరూ తల్లీ (గంగమ్మ) కూతురు (గౌరమ్మ) అనీ తేలింది గంగమ కొడుకు మంజప్ప అనే అతను, అతని భార్య లమ్మ, గౌరమ్మ భర్త వుంపుడుగత్తె పార్వతమ మొత్తం ముగ్గురూ కలిసి ఈ హత్యలు శారా తేలింది మంచినీళ్ళకు వెళ్లిన వాళ్ళిద్దరికీ విషప్రయోగం చేసి, చెర్లో పడేశారట వీళు ముగ్గురూ

పోయిన శివరాత్రినాడు గౌరమ్మ మొగుడు లక్కప్ప హఠాత్తుగా చచ్చిపోయాడని, అతని చావులో గంగమ్మ గౌరమ్మలకు ప్రమేయం వుందన్న అనుమానం వచ్చిందట మంజప్పకు అంతేగాక (అతని అక్క) గౌరమ్మ ఆవూళ్లోనే మరొకతనితో సంబంధం పెట్టుకుందనీ తెలిసి తల్లీకూతుళ్ళ అవినీతి ప్రవర్తనలకు విసుగెత్తి మంజప్ప ఖూహత్యలు చేశాడని పోలీసుల కథనం—మహాభారతం, రామాయణం కాలం నుంచి ధనమూలం, స్త్రీమూలంగానే వస్తున్నాయి ఏ కల్లోలాలయినా.

దౌర్జన్యం-దోపిడీ - అమానుషం

హాంషైర్ ప్రాంతంలో సోన్‌హెలీ గ్రామంలో దోపిడీదారులు ఒక ధనికుని యింట్లో ప్రవేశించి, చంటిపిల్లాడిని విసిరి, నేలమీద గిరాటువేసి, ఇల్లాలి చీరకు నిప్పంటించి మాడిమసి అయిపోయేవరకూ చూసి, ఆనక యింటాయన బుర్ర పగలకొట్టి, అడ్డొచ్చిన గ్రామనివాసులను తుపాకులతో భయపెట్టి, నగా నట్రా తీసుకుని పారిపోయారట— పోయిన్నెల ఇరవై ఎనిమిదిన జరిగిందిది

జైలులో ఊపిరాడక 13మంది మరణం

డార్‌ఇస్లాం అనేచోట— స్థానిక పన్నులు కట్టని కారణంగా 22 మందిని ఒకే జైలులో వుంచడంవల్ల వూపిరాడక, తెల్లారేసరికి 13 మంది చనిపోయారట స్థానికపన్ను చెల్లించని వారి విధి యింత దారుణమా! ఈ విషయం పరిశీలిస్తానని ప్రెసిడెంటు జూలియస్ నమెరెరీ అన్నారట (మే ఒకటిన జరిగినదిది)


చదువుకున్న దొంగ

యమ్మెస్సీ ప్యాసై సజావుగా వుద్యోగం చేసుకుంటున్న శ్రీధర్ అనే ఆయనకి మరో వ్యాపకం కూడా వుందట మద్రాసు మైలాపూరులో వుంటున్న యీయన మాడవీధిలో ఒక రేడియో షాపులోంచి రేడియో దొంగిలించబోతుండగా పక్కింట్లోంచి ఒకాసామీ చూసి అరిచాడట దాంతో అతన్ని నలుగురు ఎట్టుకుని పోలీసులకు వప్పజెప్పారట అతని కేసును సోదా చేసేసరికి—యీ రకంగా దొంగిలించిన రేడియోలు, ట్రాన్సిస్టర్లు, రికార్డు ప్లేయర్లు, స్టెయిన్‌లెస్ స్టీలు సామానులు కొల్లలుగా దొరికాయట అంత చదువూ చదివి యిదేం బుద్ధి అనుకున్నారు కొందరు— చదువులలో మర్మమెల్ల అంటే ఇదేనేమో! ఏమో!!

(62 వ పేజీ చూడండి)

ఆవేశాలూ – అపరాధాలూ

వి.ఎస్. సుక్తాంకర్



'మీరు దయాసముద్రులు, గొప్పమనస్సు కలవారు' అంటూ మధురనాథ్ చౌధురి రాణి సాహెబాని పొగిడి, 'మనవూరికే తమ కుటుంబం తల మాణిక్యం లాటిది బాధలలో, కష్టాలలో, నష్టాలలోవున్న ప్రతివాడి కష్టాలనూ తమ కష్టాలుగా భావించి ఎంతమందికో సహాయం చేశారు మంచిగుణం అనేది కేవలం తమ వంశంలోనే వుంది వంశ పారంపర్యంగా వచ్చే దాతృత్వ గుణం' అని వినమ్రడై ఓలిప్త ఆగాడు

రాణి సాహెబా అస్సాం ప్రాంతంతో ఒక గ్రామానికి జమీందారిణి ఆరోజు వుదయం ఆమె స్నానం చేసి, పూజా మందిరంలో కూర్చునివుంది చౌధురి చెప్పేమాటలు వింటూ అసలతను చెప్పదలుచుకున్నది ఏమా అని చూసింది

చౌధురి మళ్ళీ ప్రారంభించాడు.

'వ్యాపారంలో నాకు తీరనినష్టంవచ్చింది గంపెడు సంసారం గంగలో కలిసి పోయేలా వుంది. ఈ నష్టాన్ని కమ్ముకోడానికి వేరే వ్యాపారం చేయాలని, కొంతమందిని వాటాదార్లుగా కూడా పెట్టుకున్నాను. అస్సాం కొండలలో వుండే ఏనుగుల్ని పట్టి కలకత్తాలో అమ్మడం వ్యాపారం ఈపనికి ఒక పెంపుడు ఏనుగు కావాలి కానీ, ఏనుగుకోసం నేను ఎక్కడికి వెళ్ళను? అంతడబ్బు ఎక్కణ్ణుంచి తేగలను? ఒకవేళ చచ్చిచెడి సంపాదించినా నాపనికి వుపయోగపడే ఏనుగు ఎవరికుంది? మన 'లాల్ బహదూర్' వంటి ఏనుగు యీ చుట్టుపక్కల ఎవరికివుంది! కనుక తమరు . తమరు దయచూపించి 'లాల్‌ని' ఒక్క రెండునెలలపాటు యిస్తే – నేను వ్యాపారంలో

యిస్తాను' అంటూ ఆగాడు.

రాణీగారు వులిక్కిపడ్డారు.

ఆమె కనుబొమ్మలు ముడిపడ్డాయి.

ఆశ్చర్యంతో ఆమె మూగదయ్యింది.

ఇలాటి విపరీతమైనకోర్కె తనని కోరే సాహసం ఎవరికీ వుంటుందని ఆమె ఎన్నడూ అనుకోలేదు లాల్ తన ఆరో ప్రాణం!! ఆమెకు ఏమని సమాధానం చెప్పాలో తెలియలేదు ఈలోగా మళ్లీ చౌధురే ప్రారంభించాడు

'అమ్మగారు ఎలాగయినా దయచూపాలి ఇలాటి విపరీతమైనకోర్కె కోరడం సాహసమే. నాయీ పరిస్థితి, తమ దయార్ద్ర హృదయం నాకీ సాహసాన్నిచ్చింది. తమరు పైగతా అలికి జమీందారులలా అద్దెకు యిచ్చేదికూడా లేదు ఈ బీదసోదరుడు తన కాళ్లమీద నిలబడేలా చెయాలి' అన్నాడు.

రాణీగారి గుండె కరిగింది కానీ ఏనుగును మాత్రం యివ్వ బుద్ధి-లేదు. కాస్త ఆలోచించి, 'చౌదురిగారు ఊరా గ్రామంలో వాళ్లంతా నా కుటుంబంలోవారు లనే అభిప్రాయం నాది. అందర్నీ కాపాడమని దేవుణ్ణి నేను రోజూ ప్రార్థిస్తాను. కానీ, నా 'లాల్'ని మాత్రం యివ్వలేను. కనుక ఒక అయిదువందలు యిస్తాను. అంతకన్నా యివ్వడానికి కూడా నాకు ఆర్థికంగా వీలు లేదు ఈ అయిదువందలకూ వడ్డీ యివ్వనక్కరలేదు వ్యాపారంలో బాగుపడ్డాక లివ్వండి' అని చెప్పి, అతనికి మళ్లీ మాట్లాడే అవకాశం యివ్వకుండా పూజ ప్రారంభించింది. చౌధురి ఆశాభంగంతో వెళ్లిపోయాడు.

పూజ తరువాత పశువుల శాలకువెళ్లి తన 'లాల్'కి ఆహారం వేయడం ఆమెకు అలవాటు. ఆ రోజూ అలాగే ఆహారం 'లాల్'కు వేసింది. 'లాల్' తనతొండంతో ఆమె పాదాలను ముట్టుకుని తన కృతజ్ఞత చూపించి.

రాణీ సాహెబా అక్కడనుంచి వచ్చి భోజనాలశాలలో ఫలహారం చేస్తుండగా 'అమ్మగారు మన్నించాలి' అంటూ ఒకావిడ లోపలకు వచ్చింది ఆవిడ చౌధురి భార్య రాణీగారు ఆటువైపు చూసి, 'రండి రండి ఎప్పుడొచ్చారు, కూర్చోండి' అని, వంటశాలవేపే తిరిగి 'ఎవరక్కడ! ఇంకో టిఫిను పట్టండి' అని పురమాయించింది

టిఫిను పూర్తయ్యాక చౌధురి భార్య గమ్మున రాణీగారి పాదాలమీదపడి, లాల్ని తన భర్తకుయిచ్చి తన కుటుంబాన్ని కాపాడి తీరాలని ప్రాధేయపడింది గంపెడు సంసారం అని విలపించింది చౌధురి చేయలేనిపని ఆమె చేయగలిగింది ఆమె కన్నీరు రాణీగారి మనస్సు కరిగించింది.

ఆమె దివాన్ని పిలిచి, తన నిశ్చయాన్ని ప్రకటించింది దివాన్ ఆశ్చర్య పోయాడు వారించలేకనూ పోయాడు కానీ, చౌధురి చేత ఒక పత్రం రాయించుకుని ఏనుగును యివ్వటం మంచిదని సలహాయిచ్చాడు లాల్బహదూర్ చౌధురివద్ద వున్న సమయంలో అకారణంగాగాని, సకారణంగాగాని చనిపోయినా లేక అనారోగ్యంతో పనికి రాక పోయినా, అపహరింపబడినా, అన్న కాలం లోగా తిరిగి యివ్వలేకపోయినా రాణీగారికి అయిదువేల రూపాయలు యిచ్చేలాగ పత్రం రాసి, ఏనుగును యిస్తే మంచిదని చెప్పాడు

మర్నాడు చౌధురివచ్చి ఆ ప్రకారంగా పత్రంరాసి, ఏనుగును తీసుకున్నాడు లాల్కి అలవాటైన మహూంత్ (మావటీడు) పనిలోకి రానందువల్ల మరొక మహూంత్ని యిచ్చి పంపారు. 'లాల్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలి' అని రాణీగారు మరీ మరీ చెప్పింది.

* * *

లాల్ బహదూర్ చాలా చాకచక్యంగా ఏనుగులను పడుతోందనీ, చౌధురి ఆ ఏనుగును అమ్మడానికి కలకత్తా వెళ్లాడనీ వార్తలు వచ్చాయి. తన 'లాల్ బహదూర్' అంత మంచిపేరు సంపాదించినందుకు రాణీగారు మురిసిపోయింది.

కానీ అది మూణ్ణాళ్ల ముచ్చటయ్యింది.

'లాల్' అకస్మాత్తుగా చనిపోయింది.

ఈ వార్తవిని రాణీగారు రెప రెప లాడిపోయారు వారంరోజుల వరకు ఆవిడ శోక దేవతగా అయిపోయారు. లాల్ చనిపోయిన ... రాణీగారి వద్దకు వెళ్లి పత్రం విషయం గుర్తుచేసి, తమ 'లాల్'ని' పొట్టన పెట్టుకున్నందుకు చౌధురిమీద పగ తీర్చుకోవాలని నచ్చచెప్పాడు రాణీగారు వుదాసీనంగా వుండడంవల్ల దివాన్ వారిమీద కేసు పడేశాడు ఆ సమయంలో చౌధురి వూళ్లో లేకపోవడంవల్ల వ్యాపారంలో అతని భాగస్వాములు తమకి సంబంధంలేదు పొమ్మన్నారు. కాసీ కోర్టు రాణీగారివైపే న్యాయం చెప్పింది అవతలివారు కలకత్తా హైకోర్టుకు అప్పీలు చేశారు

1927వ సంవత్సరం మేనెల 26వ తేదీన హైకోర్టు జడ్జీలు శుహ్రావర్డీ, మాలిక్లు తీర్పు రాణీగారివైపే చెప్పారు.

'పత్రంలో అన్నివిషయాలూ స్పష్టంగా వున్నాయి వీటినిబట్టి చౌధురి పత్రంలో రాసిన ప్రకారం అయిదువేల రూపాయలు యివ్వవలెను'-అని వుంది

విజయోత్సాహంతో దివాన్ రాణీగారి వద్దకువెళ్లి, ఆమెపాదాలకు నమస్కరించి చౌధురివద్ద వసూలుచేసిన అయిదువేల రూపాయలూ బల్లమీదపోసి, 'అసలు విషయం' అంటూ లాల్ చనిపోయినరీతి బయటపెట్టాడు


అధిక శ్రమవల్లగానీ, అనారోగ్యం వల్లగాని చావలేదని, కేవలం ఆహారం తీసుకోక పోవడం వల్లే చనిపోయిందనీ, రాణీగారు ఆహారం వేస్తేతప్ప వేరొకరువేస్తే ఆహారం తినని 'లాల్ బహదూర్' ఆవిడకోసం బెంగ పెట్టుకుందని, ఆహారంతినక చిక్కి చనిపోయిందనీ, మహూంత్కూడా కొత్తవాడు అవడంవల్ల అతనివల్లకూడా కాలేదనీ చెప్పాడు.

ఈ విషయం తమతో చెప్పకపోవడం నేరమనీ, చౌధురిమీద ఆయన మండిపడ్డాడు.

రాణీగారి దుఃఖం ఆగలేదు

తను ఆహారం వేస్తేగానీ లాల్ తినదన్న విషయం తనకానాడు గుర్తురానందుకు తనని తను తిట్టుకుంది 'భగవంతుడా, లాల్ని చంపిన పాపం నాది నా చేతులతో నేనే లాల్ని చంపాను. ఇది హత్య' అని రోదించింది.

ఆసియా ఆశయ
ఖాపారాల ఉత్పత్తి కేంద్రం



సింగపూర్ లోని హైందవ దేవాలయం

దారిద్ర్యం, అధిక జనాభా, పెట్టుబడికొరత, బద్ధకం, లంచగొండితనం, చేతకానితనం—వీటితో పోరాడి ఇంకా దూరదృష్టి, ఆశయాలతో వెలువడిన ఆసియా (వెనుకబడిన) దేశాలు ఎన్నో లేవు. సింగపూర్‌కి ఈ గవురవం దక్కింది.

1965 లో సింగపూర్ మలేసియా నుంచి విడిపోయింది. దాని వైశాల్యం 224 చదరపుమయిళ్లకి తగ్గిపోయింది. జనాభా సుమారు 20 లక్షలు. ఈ పరిమాణాలతో పరిశ్రమల, వ్యాపారాల అభివృద్ధి అవసరం విపరీతంగా పెరిగిపోయింది పంచవర్ష ప్రణాళికలద్వారా, దూరదృష్టి వల్లాను అవసరాన్ని కొంతదాకా తీర్చుకుంది సింగపూర్

నేడు సింగపూర్ ప్రజలలో సగంమంది వయిగా 21 సంవత్సరాలకిందవారే ప్రధాన మంత్రి వయస్సు 44 మాత్రమే అలిసిపోయిన ఆసియా జన సమూహాల మధ్య ఈ యువప్రజల ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది

త్వరలో సింగపూర్ 'ఆగ్నేయఆసియా—న్యూయార్క్'గా మారిపోనున్నది 'బహుమత్తుల పద్ధతి', 'సుస్వాగతవిధానం' పెట్టుబడిని బాగా ఆకర్షించాయి. సింగపూర్‌లో ఉక్కు మిల్లు, నూనె కర్మాగారం, విద్యుత్ తంతుల కర్మాగారం, పేస్త్ర నిర్మాణ కర్మాగారాలు, టయర్ల ఉత్పత్తి ఫాక్టరీలు, స్కూటర్ల కర్మాగారాలు, ఇంకా ఇతర లఘుపరిశ్రమలు అతివేగంగా సృష్టి అవుతున్నాయి.

ఇండస్ట్రియల్ ఎస్టేట్లని ఏర్పరిచారు, పెట్టుబడి ధనం తేలికగా కదిలే అవకాశాలు కల్పించారు; పన్నులకి కొన్ని 'సెలవులు' ఇచ్చారు రాయల్టీ విషయంలో ఉదారంగా ఉన్నారు, ఇంకా ఎన్నో సదుపాయాలు ఇస్తున్నారు విదేశపు పెట్టుబడి ముంచుకు వస్తోందంటే ఆశ్చర్యంలేదు ప్రజాస్వామ్య పద్ధతులమీద ఆధారపడిన స్వేచ్ఛా విపణివిధానం సోషలిస్టు విధానాల కట్టుబాటులకి లొంగిఉండటమే ఈ దేశపు విధానంలోని ముఖ్యాంశం

1819 లో సర్ స్టాంఫోర్డ్ రాఫెల్స్ 150 మంది గ్రామాన్ని చూసి అక్కడ ఒక స్థావరం ఏర్పరిచాడు ఆయన దూరదృష్టికి సింగపూర్ ప్రగతి పెద్ద నిదర్శనం.

యూరోంగ్ పారిశ్రామిక కేంద్రం వైశాల్యం సుమారు 17000 ఎకరాలు. ఇది ఆగ్నేయఆసియా ఇండస్ట్రియల్ ఎస్టేట్లన్నిటిలోనూ పెద్దది.

సింగపూర్‌లో ప్రతి 45 నిముషాలకీ ఒక కొత్త గృహం కడ్తారు!

సాంఘిక సేవాసదుపాయాలు బాగా



సింగపూర్ మధ్యపాలేకాలువలో ఒక రేవు సింగపూర్‌లో ప్రభుత్వ భవనం ముందు కనిపిస్తున్న అమ్మాయి చైనా జాతికి చెందినది కాని ఆమె దుస్తులు ఇండొనేషియావి

అధికం. విద్యాసౌకర్యాల విషయంలోనూ సింగపూర్ చాలా ముందంజ వేసిందనే అనాలి

ఈ అభివృద్ధి ప్రధాన మంత్రి లీగు వాన్ యూ నాయకత్వపు ఫలితమే అన వచ్చు ఈయన వ్యక్తిత్వంలో ఒక తీవ్రత, సూక్ష్మబుద్ధి, విశాలమయిన దృక్పథం, కొంచెం గరుకుదనం అన్నీ ఇక్కడఉన్నాయి.

ఆసియా ఆశయం...

అయితే ఆయన రాజకీయవేత్తగా కూడా చాలా గడుసువాడు సింగపూర్ ని అధునిక ప్రపంచపు 'సాంకేతిక–సవాలు' ని ఎదుర్కొనే దేశంగా చెయ్యటమే ఆయన ధ్యేయం

జాతి ద్వేషాలు,కమ్యూనిజం సింగపూర్ ని బెదిరించే రెండు ప్రమాదాలు అందుకనే బహు సమాజ సిద్ధాంతాన్ని ఇక్కడ అంతగా ప్రోత్సహిస్తారు – చెయినావారు, భారతీయులు, యురేసియన్లు, యూరోపియన్లు, అందరూ తమ శక్తి కొలదీ, తమ సంస్కృతుల ప్రతినిధులుగా సింగపూర్ ప్రగతికి తోడ్పడే అవకాశాలు కలుగ చేస్తారు.

లీగువాన్ యూ ఒక అపురూపమయిన రకపు ఆసియా నాయకుడు ఆయన మేధావి మాత్రమేకాదు, కార్య సాధకుడు కూడా. సింగపూర్ నేడు ఆసియా ఆశయభావాల ఉత్పత్తి కేంద్రం.

ఇటీవల లీగువాన్ యూ అమెరికాకి వెళ్లి వచ్చాడు అమెరికా కమ్యూనిజాన్ని అరికట్టే విధానానికి సింగపూర్ ఎలా తోడ్పడగలదా తెలుసుకుందామని వెళ్ళాడు. అసలు ఆసియాలో అమెరికా ఉద్దేశం ఏమిటో ఆయనకి తెలుసుకోవాలని ఉంది.

వియత్నాంలో అమెరికా ఎంత కాలం నిలవ గలదా, అని ఆయన అనుమానం. అంతేకాక, ఆసియాలో అమెరికా స్నేహల పట్ల ఆయనకి అంతగా నమ్మకం లేదు తొందరగా ఫలితాలకి ఆశపడి ఈ ప్రాంతంలో అమెరికా తప్పుడు విధానాన్ని అనుసరిస్తుందని లీగువాన్ యూ భయం.

'మీ మేధాశక్తిని మాకోసం వినియోగించండి, మీ యంత్రాలు మాకంత అవసరం లేవేమో!' అన్నాడు ఆయన అమెరికా కమ్యూనిస్టు ప్రమాదాన్ని కేవలం బాంబులతో అరికట్టలేమని హెచ్చరించాడు 'ఆగ్నేయ ఆసియాపరస్పర వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక సంబంధ బాంధవ్యాలతో బలపడాలి' అని ఆయన చెప్పాడు అభివృద్ధి సాధించిన కొద్దీ కమ్యూనిస్టు చెయినా ధోరణి కూడా మెత్తబడుతుందని ఆయన నమ్మకం

అమెరికా, రష్యా, చెయినాలు కలిసి ఆగ్నేయ ఆసియాకి అభయం ఇవ్వటం– ఇది కేవలం పగటి కలకాదని లీగువాన్ యూ నమ్మకం కొన్ని బురద లంకలు నేటి ఆధునిక సింగపూర్ అయినప్పుడు ఈ ఆశ నిరాశ ఎందుకుకావాలి? ఈ ఆశయాల చిహ్నం ఇటీవలే ఏర్పాటు అయిన 'ఆగ్నేయ ఆసియా దేశాల సమాజం' (ASEN) సింగపూర్ ఆశయాలకి ప్రతి బింబం

ఆ ఆదేశ ఇవ్వాళ, రేపు ఫలితాలని ఇచ్చే కూటమికాదు, అంటాడు సింగపూర్ విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ రాజరత్నం. జాతీయ దృక్పథం బదులు ప్రాంతీయ దృక్పథం అలవరుచు కొనటానికి ఇది ఎంతయినా సహాయ పడుతుంది. సహనంతో కూడిన కృషి ఇంకా ఎంతో కావాలి!

—ఎన్ జె నాన్ పూరియా

('టయిమ్స్ ఆఫ్ ఇండియా' మాజ సంపాదకుడు)

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయితగాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేనని, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించ లేము.

సంపాదకుడు

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఆర్. కె. ఎమ్, నూజివీడు

పెళ్లి చేసుకోవాలనీ ఉంది, భయంగానూ ఉంది ఏం చెయ్యమంటారు

పెళ్లిలో పెక్కు ఇబ్బందులున్నాయనుకో, కాని బ్రహ్మచర్యంలో ఏం సౌఖ్యంఉంది?

వి. వి. ఆర్. ఎస్, విజయనగరం

మీరిస్తున్న జవాబులను పట్టి మీరు బాగా చదివి ఉంటారని అనుకుంటాను కొందరిలాగా చదివిన చదువు చెప్పకోవడం మీకూ ఇష్టంలేదా ?

బి ఏ చదువుకోవడం కూడా యీ రోజుల్లో 'బాగా' చదువుకోవడం అనుకుంటే— అది చదివాను సోదరా

జి. సి. బి, నంద్యాల

దయచేసి 'ప్రేమ' అంటే ఏమిటో సెలవిస్తారా ?

మీరు తౌ అన్న పదానికి కాబోలు అడుగుతున్నారు. అంటే — మోహము, వలపు, ఇచ్ఛ స్నేహముఅంటూ అర్థాలు చెప్పాడు బ్రౌన్ దొర!

బి. ఆర్. ఆర్, తాడిపాక

భార్యను పేరుపెట్టి పిలవడానికి సిగ్గుపడే భర్తను ఏమనాలి ?

నిజంగా సిగ్గుపడే భర్తనైతే— అలా పిలిపించుకో నవసరం లేకుండా భార్య మసలుకోవాలి భార్యను పిలవడానికి నామోషిగా ఫీలయే భర్తనైతే ఏమనీ ప్రయోజనం లేదు కురువృద్ధు తాపీ వారోసారి అన్నారు 'నేను తొలిసారి నా భార్యని పేరుపెట్టి పిలిచినప్పుడు— చాలామంది వింతగా చెప్పుకునేవార'ని! ఇప్పటికీ కాలం మారలేదు మరి ఏం చేస్తాం?

ఎస్. హైదరాబాదు

కథలలో కనిపించే పాత్రలు రెండు రకాలు. మనుషులు యిలా ఉన్నారు అని చెప్పే పాత్రలు–వాస్తవం. మనుషులు ఇలా ఉండాలి అనిచెప్పే పాత్రలు–ఆదర్శం ఈ రెండింటిలో మీ కెటువంటివి ఇష్టం!

నాకు రెండు రకాలవి కలసి ఉండాలని పిస్తుంది వాస్తవానికి ఆదర్శం జొప్పిస్తే తప్పించి ఆ పాత్రకు ప్రయోజనం కలగదని నా ఉద్దేశ్యం

పి యస్ కె. ఆర్, సూళ్లూరుపేట

సినిమాలు వాటి — ఆవశ్యకత అనునదీ వాడు ఎంతవరకు ఉపయోగం తెలిపేది ?

ఉపయోగమేగాని మానవ మాత్రుడికి సరదా ఉండకూడదా? మామూలు మనిషికి అందుబాటులో ఉండే కాలక్షేపం ఒక్క సినిమాలే కద!

పి. హెచ్. ఎస్, మారుటేరు

మిషనుకుట్టు నేర్చుకోవాలనిఉంది కాని మా ఇంటిచుట్టూ చీడపురుగులు ఏమన్నా అంటారని భయంగాఉంది మీరు నేర్చుకోమంటారా ? వద్దంటారా ?

వద్దంటే నన్నూ వో చీడపురుగు అనవాసోదరీ! అయినా ఇరుగుపొరుగు వాళ్లకోసం— మనం చేయదలచిన పని మానాలా అవి!

వి ఆర్ ఆర్, హైదరాబాదు

జీవితంమీద ఎన్నో ఆశలు పెంచుకుంటాడు అవి అడియాశలుగా నిలచిపోయిన రోజున అతని ఫీలింగ్సు ఎలా ఉంటాయండీ ?

శూన్యం ఆవరించుకుని ..

కె ఎల్. డి, కాకినాడ

ప్రేమిస్తున్నా నంటారు ఎలానమ్మడం?

ప్రేమ నమ్మకాన్ని, నమ్మకం స్థిరత్వాన్నీ కోరుకుంటుంది సోదరీ ఎలా నమ్మడం అంటూ పునాదినే శంకించ కూడదు

జి పి, మచిలీపట్నం

పరస్త్రీలోలుడుగా ఉంటూ, అందమైన భార్యా పిల్లలని కాలతన్ని సంసారం పాడు చేసుకొనే దుర్మార్గపు పురుషులని ఏమి చేసిన బుద్ధివచ్చును ?

ఏం చేయాలని కాదు సోదరీ, ఆడది ఆలోచించవలసినది— ఎందుకిలా తయారయ్యారన్నది కారణాలు లేకుండా ఇలాంటి పరిస్థితులు ఏర్పడవని నమ్మేవాళ్లలో నేనొకత్తెని

పి ఎస్. ఆర్, భీమవరం

పుంఖాను పుంఖాలుగా వస్తున్న నేటి రచయిత్రుల నవలలమీద మీ అభిప్రాయం ఏమిటి ? ఏవిధమైన సోషల్ పర్పస్ లేని ఈ రచనల భారంతో ఆంధ్ర భాషాయోష ఎలా కృంగి కృశించి పోతున్నదో మహాకవి ఆరుద్ర ఏదైనా గేయంరాస్తే బాగుండును.

మీరన్నట్టు పుంఖానుపుంఖాలుగా వస్తున్న ఈ నవలలు సరదాగా చదువుకొందుకేగాని తలబద్దలు కొట్టుకుందుకా?! మహాకవుల గేయా లేం చేస్తాయి?— విటమినులు యిప్పించాలి! ...

వి. ఎమ్ ఎస్. ఆర్, హైదరాబాదు

రామలక్ష్మి గారూ మీకు చేరిన ప్రతి ప్రశ్నకూ జవాబులిస్తారా ? లేక కొన్ని చెత్తబుట్టకు ఆహారం చేస్తారా ? రెండు సార్లు ఉత్తరం రాశాను జవాబులేదు.

మీకు జవాబు లేకపోవడం చూసేనా గ్రహించి వుండవలసింది రావుగారూ.

జి. ఎస్, కొవ్వూరు

స్త్రీకి ఉద్యోగజీవితం మంచిదా? సంసార జీవితం మంచిదా ?

సాగితే రెండూను!

కె ఆర్. ఎస్, విశాఖపట్నం

కవిత్వం రాయాలని ఉంది ఎలా ?

ఓ రాయండి అర్థం ఏమిటని ఆలోచిస్తే పదాడంబరం దానంతటదే వస్తుంది . ఈరోజుల్లో మొదటిది లోపించడంతో డేంజరుగా ఉంది

ఆర్. ఎన్. ఆర్, జగదల్‌పూర్

ఈ నాటి ఆహార సమస్యకై దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడు అవలంబించుచున్న కుటుంబ నియంత్రణ పై మీ అభిప్రాయం ఏమిటి ?

మనదేశం ఎన్నో ఈతిబాధలని ఎదుర్కొంటూంది అందులో తలమానికం లాంటిది జనాభా బెడద ఆహార సమస్య సవ్యంగా పరిష్కరింపబడాలంటే జనసంఖ్య పెరుగుతూ పోకూడదు. అలా జరిగితే—మన పథకాలన్నీ ఒకడుగు ముందుకూ రెండడుగులు వెనక్కీ వేసి నడుస్తాయి గమ్యం వేపు అందుకే కుటుంబ నియంత్రణకు అంత ప్రాముఖ్యం ఇవ్వక తప్పదు

డి. ఆర్. ఆర్, తిరుపతి

అక్కగారూ, నేడు సంఘంలో స్త్రీలు గౌరవింపబడి నంతగా పురుషులు గౌరవింపబడడం లేదు ఎందుచేత ?

పొరబడుతున్నావు తమ్ముడూ, ఎప్పుడూ ఎవరి గౌరవం వారికి ఉంటూంది సంఘంలో.

కె వి. ఎస్, ఆరుమ్మారు

నేను ఇతరుల దృష్టిలో ఎలాంటి వాడినో తెలియదు. కాని అప్పుడప్పుడు నన్ను నేనే మంచివాణ్ణి, అనుకొంటాను. మనసొప్పడంలేదు. కారణం ?

మీరు ఉందని ఊహించుకుంటున్న మంచితనం మీలో ఉందో లేదో అన్న అనుమానం చేత ●

సీరియల్



సి. ఆనందారామం

జరిగిన కథ

రామచంద్రమీద అభిమానం పెంచుకుంటుంది వారిజ రామచంద్ర కూడా వారిజని ప్రేమిస్తాడు గతంలో ఆమె ఒక సినిమాతార అని తెలుసుకున్న తర్వాత అతను గుండెరాయి చేసుకుంటాడు వారిజ వృత్తిని విరమించుకుని తన కుటుంబానికి సాయ పడుతూవుంటుంది అయినా ఆమెమీద అందరికీ దురభిమానమే వారిజ చెల్లెలు లత రామచంద్రానికి లతతో వివాహం ం పోటుంది లతలో వారిజని వూహించుకున్న రామచంద్ర ఆశలు ఫలించవు రామచంద్ర తన చెల్లెలు లతనే వివాహమాడాడని తెలుసుకున్న వారిజ ఆ వూరు వచ్చినందుకు చింతిస్తుంది రామచంద్ర అభిమతానికి ఎదురు తిరుగుతూ ప్రవర్తించ సాగింది లత రామచంద్ర తల్లి వారి సంసారాన్ని చూసి చాలా నొచ్చుకుంది

12

ఉపాధ్యాయినీ జీవితానికి బాగా అలవాటు పడిపోయింది వారిజ—తన విద్యార్థినులందరిమీదా మాతృత్వపు మమకారాన్ని కురిపిస్తుంది — అందుకే వాళ్ళకుకూడా వారిజ అంటే ప్రాణం — కొంతమంది స్కూల్ అయిపోయాక కూడా వారిజ ఇంటికి వస్తారు—వారిజ దగ్గర పాటలు నేర్చుకుంటారు—పాడించుకుంటారు — పాడతారు—ఇప్పుడసలు వారిజకు ఏ చికాకులూ కలగటంలేదు—ఆశలులేవు—అందుకని భయాలులేవు — ప్రత్యేకించి కొంతమంది మీద మమతలులేవు—అందుకని సమస్యలు లేవు—

మొత్తం సృష్టిమీదే ఏదో వల్లమాలిన ప్రేమ — అందుకని ఎక్కడ చూసినా ఆనందమే కనిపిస్తోంది

రామచంద్ర ఆమెకు గుర్తుకురాని క్షణం ఉండదు — కాని, ఆ స్మృతిలో ఆవేదనలేదు-విరహంలేదు-తన ఈ జీవనాని కంతకూ ఆధార భూతమయిన ఏదో అనిర్వచనీయానందం ఆ స్మృతిలోనూ ఆమె కనుభూతి మవుతుంది—

నలుగురు పిల్లలు చుట్టూ కూర్చుని ఉండగా ఒకపిల్ల ఏదో పాడుతోంటే వింటోంది వారిజ—అకస్మాత్తుగా వచ్చాడు రామచంద్ర—ఏం మాట్లాడకుండా వారిజ ఎదురుగుండా కూర్చున్నాడు—పాట పాడుతోన్న పిల్ల పాట ఆపేసింది మిగిలిన వాళ్ళు తెల్లబోయి చూస్తున్నారు—ఏదో ఉన్మాదంలో ఉన్నట్లున్న రామచంద్ర ముఖం చూసి భయంతో తల్లడిల్లింది వారిజ హృదయం—

'ఇవాళ్టికి మీరంతా వెళ్ళిపొండి—' అంది పిల్లలతో—

పిల్లలంతా బిలబిల లాడుతూ వెళ్ళిపోయారు—

'ఏమిటిలా మీరు. '

వారిజ మాటలు పూర్తి కాకుండానే వారిజను బలంగా కౌగిలించుకున్నాడు రామచంద్ర—సంవత్సరాల తరబడి మనసులో పాతిపెట్టిన ప్రేమ ఒక్కసారి ఉధృతంగా పొంగింది—కసితీరా నలిపేసాడు—పెదవులమీద, కళ్ళమీద, చెక్కిళ్ళమీద, శిరసుమీద ఉన్మాదంతో ముద్దుల వర్షం కురిపించేస్తున్నాడు—వదిలించుకోవాలని ప్రయత్నించినా సాధ్యంకా లేదు వారిజకు—చివరకు అతి ప్రయత్నంమీద బలవంతగా విడిపించుకొని దూరంగా జరిగి 'ఏమిటిది ? మీకు మతిపోయిందా?' అంది కోపంగా—

'పోయింది—నేనే వదిలేసాను మతి, మతి అన్నీను—వేగిపోతున్నాను—అలా దూరంగా ఉండకు—ఇలారా ! దగ్గరగా నాలో ఒదిగిపో ! నీకోసం ఎలా అలమటించి పోతున్నానో చూడు—రా వారిజా! నావారిజా! నాలోకిరా !'

'మీ విలువలు '

'మన్ను — నాకు విలువలక్కర్లేదు—ఆనందం కావాలి—మూర్ఖురాలైన పతివ్రత అక్కర్లేదు—నా మనసులో చికాకులన్నీ మరిపించే ప్రియురాలు కావాలి—మంచీ, చెడూ, అక్కర్లేదు—అన్నింటికీ అతీతమయిన ప్రేమ కావాలి—'

మళ్ళీ బలంగా వారిజను దగ్గరకు లాక్కున్నాడు — అదిమేసుకుంటున్నాడు తనలోకి — శక్తినంతా ఉపయోగించి దూరంగా జరిగింది వారిజ—

'మీరేనా ఇలా మాట్లాడుతోంది? ఏవో ఒకటి రెండు లోపాలున్నంత మాత్రాన కట్టుకున్న భార్యను వదిలి ఇలా...'

'ఒకటి రెండు లోపాలా? అది పరమ మూర్ఖురాలు—దాని నసలు మనిషిగా చూడటమే నాకు చేతకావటంలేదు—ఇంక భార్యగా ఎలా ప్రేమించగలను? నా వల్ల కాదు వారిజా! నువ్వు కావాలి—నువ్వన్నట్లు నీ ప్రేమానుభవం నాకుండటంవల్లనే తనను మరింత అసహ్యించుకుంటున్నానేమో — అయితే కానియ్యి—నువ్వు కావాలి—నీ ప్రేమ కావాలి— అందుకోసం విలువలన్నీ వదులుకుంటాను — పరువు ప్రతిష్ఠలు పోయినా సహిస్తాను —నరకానికి వెళ్లవలసివస్తే వెళతాను—రా వారిజా! ఇంక కాదనకు—'

వణికిపోతూ మరింత దూరంగా జరిగింది వారిజ — రామచంద్ర కళ్లలోని ఎర్రజీరలు భరించలేక పోయింది — ఆమె కాళ్ల క్రింది భూమి వణుకుతోంది—

'ఏమిటి ఆవేశం—మీ విచక్షణ జ్ఞానమంతా ఏమయి పోయిందీ? నేను మిఠాయినే! కానీ ఎంతో మంది ఎంగిలిచేసి చెత్తకుండీలో పారేసిన మిఠాయిని—కుళ్లూ దుమ్మూ, చెత్తా, పెంటా అంటుకున్న మిఠాయిని—మిఠాయిలో మాధుర్యానికి ఆశపడి ఈ హైన్యమంతా సహిస్తారా? అంత ఛండాలం అంటించుకొన్న ఆ దరిద్రపు మిఠాయి కన్న ఊరగాయి మెతుకులయినా ఇంట్లో ఇల్లాలు శుచిగా వడ్డించినది నయం కదా!'

'అబ్బా! ఇట్లాంటి ఉపమానాలతో నా ప్రాణాలెందుకు తీస్తావు వారిజా! ఇంట్లోతినే వాళ్లందరికీ ఊరగాయమెతుకులే ప్రాప్తమంటావా?'

'అనటంలేదు — కొందరదృష్టవంతులకు ఇంట్లోనే మధుర పదార్థాలు లభిస్తాయి—మీ అదృష్టం అంత గొప్పదికాదు— కానీ, పూర్తిగా దురదృష్ట వంతులూకాదు— మీరు కొంత ప్రయత్నిస్తే—'

'ప్రయత్నం—ప్రయత్నం—నీ కెలా చెప్తే అర్థమవుతుంది? ఎంత ప్రయత్నంచేసి విసిగిపోయి చివరికి ఈ దశకు వచ్చానో నువ్వెలా అర్థం చేసుకోగలవు? అశాంతితో నిద్రపట్టక ఇంటిముందు పూలమొక్కలకు వాగోడు చెప్పుకుంటోన్న రాత్రులలో నువ్వు నన్ను చూసావా? గుండెలు ముక్కలు ముక్కలవుతూన్నా చిరునవ్వుతో లతకు విషయం వివరించి చెప్పాలని ప్రయత్నిస్తూండటం నువ్వెరుగుదువా? ఆ మూర్ఖత్వాన్ని మమకారంతో కరిగించాలనీ, ఆ శిలని



నా ప్రేమతో స్పందింప చెయ్యాలనీ, లౌకిక సుఖాలు తప్ప మరోటి తెలియని ఆ దౌర్భాగ్యురాలికి అలౌకిక మాధుర్యాలు రుచి చూపించాలనీ నేను పడ్డ తాపత్రయంలో నెయ్యోవంతు నువ్వు ఊహించగలవా? లాభంలేదు వారిజా! నావల్లకాదు. ఇంత అశాంతిని భరించే శక్తి నాకింక లేదు—నాకు పిచ్చెక్కిపోతోంది — ఏమూలనుండైనా సమాశ్వాసన దొరకకపోతే, నేను భరించలేను—నీకంటే బాగా నన్ను సమాశ్వించగలిగే వాళ్ళెవరూ? చెప్పవారిజా! నీకూ నామీద ప్రేమ పోయిందా? నేనంత దౌర్భాగ్యుడినా? ప్రేమింపబడే అర్హత నాకసలు లేదా?'

బాధతో రామచంద్ర కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి — వారిజ భరించలేకపోయింది—అతని హృదయం మీద వాలిపోయింది—వెక్కివెక్కి ఏడుస్తూ 'మీకు తెలీదూ! మీ వారిజ మిమ్మల్ని ఏ వేళా అతి గాఢంగా ప్రేమిస్తూ ఉంటుందని తెలీదూ!' అంది—

ఆమెచుట్టూ ఆప్యాయంగా చేతులు వేసాడు.

'తెలుసు వారిజా! ఆ ధైర్యంతోనే నీ దగ్గరకు వచ్చాను — పద—ఇంకే ఆలోచనలూ వద్దు—వెంటనే ఎక్కడికైనా వెళ్లిపోదాం—'

అతడిని విడిపించుకొని దూరంగా జరిగింది వారిజ—

చీకటి కడుపున...

'వస్తానని అనుకున్నారా? నా సాటి ఆడదాని జీవితంలో నిప్పులు పొయ్యటం నావల్ల అయ్యేపనే అనుకున్నారా?'

రామచంద్ర ముఖం శిలలా కఠినమయింది—

'సరే! నువ్వురాకు—ఇంకెవరో వస్తారు—సుఖాన్ని వెతుక్కుంటూ ఎక్కడికో నాకే తెలియని అయోమయంలోకి పారిపోతాను—'

గడగడ వణికింది వారిజ—

'ఏమిటంటున్నారూ ?'

'అవును—నా నిశ్చయం చెపుతున్నాను—ఇంక ఈ క్షోభ నేను భరించలేను—'

అతి గంభీరంగా ఉన్న రామచంద్ర ముఖం చూసి హడిలిపోయింది వారిజ—అమాయకురాలైన చెల్లెలి ముఖం మనసులో మెదిలింది—రామచంద్ర దగ్గరగా వచ్చి అనునయంగా భుజంమీద చెయ్యి వేసింది—

'ఒకనాడు మీరే అన్నారు—' సృష్టి అందమైనది—జీవితం మధురమైనది—ఈ సౌందర్యం, ఈ మాధుర్యం అనుభవించటానికి సున్నితమైన మనసుండాలి—కానీ, ఈ సున్నితత్వం కలవాళ్లు క్షోభను కూడా అంత గాఢంగా అనుభవించవలసి వస్తుంది—ఈ క్షోభకు భయపడి తమ సున్నితత్వమే వదులుకుంటే వాళ్లు మానవత్వంలోంచి పాశవికదశలోకి దిగుతున్నారన్నమాట !'— ఈ మాటలన్నీ మరిచిపోయారా ? కొద్దిపాటి ఆనందంకోసం మీ మానవత్వాన్నే కాలరాయడలుచుకున్నారా ?'

'వారిజా !'

దీనంగా— ఆర్తిగా—క్షోభగా...పిలిచాడు రామచంద్ర—

అతని శిరసుమీద చెయ్యివేసి లాలనగా నిమిరింది—వారిజ—

'ఈ వారిజ ఎప్పటికీ మీదే! కానీ, మీరిలా కృంగిపోతే ఎలా ? లత తప్పకుండా మారుతుంది—మీ ప్రేమను ఒకసారి అనుభవించిన స్త్రీ మిమ్మల్ని ప్రేమించకుండా ఉండగలదా ?'

దిగ్గున తలెత్తి వారిజ ముఖంలోకి చూసాడు రామచంద్ర—

'నేను నిజం చెప్తున్నాను—మీరు గతం తవ్వకుండా, మనసులో ఏ శంకలూ పెట్టుకోకుండా లతను గాఢంగా ప్రేమించండి—అటువంటి ప్రేమ అనుభవించాక లత మిమ్మల్ని ప్రేమించకుండా ఉండలేదు — మీ ఇద్దరిమధ్యా గాఢమైన ప్రేమానురాగాలు అల్లుకున్న తరువాత మిగిలిన సమస్యలన్నీ మంచులా కరిగిపోతాయి—'

అనుమానంగా చూసాడు రామచంద్ర—

అతని గెడ్డం పట్టుకుని ఆప్యాయంగా ఊగించింది వారిజ—

'ఈ ఒక్కసారి నామాట వినరూ ! పూర్తి సహనంతో గతమంతా మరిచి ఒక్కసారి—చివరిసారి ప్రయత్నించి చూడండి — ఈ నెల అలా ఉండండి — అప్పటికీ లత మారకపోతే, నేను మీతో వస్తాను—'

'వస్తావా ?'

'తప్పకుండా ! కానీ, మీరు హృదయపూర్వకంగా ప్రయత్నిస్తారు కదూ !'

రామచంద్ర విషాదంగా నవ్వాడు—


'లతలో పరివర్తన రావటం కంటె నేను కోరుకునేది ఏం ఉంది ?'

దిగాలుగా వెళ్లిపోయాడు రామచంద్ర—బరువుగా నిట్టూర్చి—అప్పుడిక తన కర్తవ్యమేమిటా అని ఆలోచించ సాగింది వారిజ.

*　　*　　*

రామచంద్రలో పరివర్తన చాలా విచిత్రంగా అనిపించింది లతకు—

తను నైలాన్‌చీర బాగుందంటే కన్నుమనే మనిషి తనే స్వయంగా నైలాన్‌చీర





జి-11 తో
తయారయిన
సింథాల్
మిమ్ములను, మిగతవానికంటె,
కాపాడును
(సింథాల్ టాయిలెట్ పౌడరుయందు గల జి-11 (హెక్సాక్లోరొఫీన్) హానికరమైన, క్రిములను నిర్మూలించు, అసమాన పదార్థము. చెమటతో కూడిన దుర్గంధమును నిరోధించును. మిమ్ములను రోజల్లా సువాసనతో హాయిగా ఉంచును.
NEW
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
WITH G.11
BY
INTERPUB/GCP/15

తెచ్చిపెట్టాడు—సినిమా పోరెట్తే మండిపడే వ్యక్తి తనే సినిమా కెళ్దాం రమ్మని తీసి కెళ్తున్నాడు — తను కాస్త గట్టిగా మాట్లాడితే చిరాకుపడే వ్యక్తి తను ఎంత గట్టిగా దెబ్బలాడినా మాట్లాడకపోగా, పై పెచ్చు తనకే కితకితలుపెట్టి నవ్విస్తున్నాడు—లత మురిసిపోయింది - ఆవిడ కోరికలు తీర్చుతున్న కొద్దీ పెరుగుతున్నాయి - అన్నీ ఓపికగా చిరునవ్వుతో తీరుస్తున్నాడు రామచంద్ర—

పక్కింటి నాగమణి కొనుక్కున్నలాంటి పనువచ్చ ఫారిన్ నైలెక్స్ కొనమని రామచంద్రను అడగాలనుకొంటూ మంచంమీద పడుకుని కలలు కంటోన్న లత తలుపు చప్పుడు విని తలుపు తెరిచి వారిజను చూసి విస్తుపోయింది —

'ఇలా వచ్చావేవిటక్కా! ఎవరైనా చూస్తే?-' అంది కంగారుగా—

వారిజ ముఖం పాలిపోయింది—

రామచంద్ర తన దగ్గర్నుండి వెళ్లిన దగ్గర్నుండి వారిజకు మనసు[illegible]లేకుండా పోయింది— లత స్వభావం బాగా తెలిసిన వారిజ రామచంద్ర ప్రగాఢ ప్రేమకైనా లత కరుగుతుందని ఆశించలేక పోయింది— ఒకవేళ రామచంద్ర ఎంతగా ప్రేమించినా, లత అతనిపట్ల శ్రద్ధ చూపకపోతే? అతని మనసు పూర్తిగా విరిగిపోతే? అప్పుడు లత గతి ఏం కావాలి? రామచంద్ర

చీకటి కడుపున...

మాత్రం ఏం సుఖపడగలడు? ఆలోచించి ఆలోచించి లత నొక్కసారి హెచ్చరించాలని నిర్ణయించుకుని వచ్చింది—

'చాలా అవసరమైన పని ఉండి వచ్చానులే! లోపలికి రానా?'

'రా! కూర్చో! ఇవాళ ఒంటిగంటకి నాగమణి షాపింగ్‌కి వెళ్దాం తోడు రమ్మంది —వస్తానన్నాను—'

తనతోనే ఇలా మాట్లాడుతోన్న మనిషి రామచంద్రను అసలు అర్థంచేసుకో గలదా?

'వెళ్దువుగాని లే!—ఇవాళొక్క రోజుకి వెళ్లకపోయినా పరవాలేదు — నీతో అత్యవసరంగా కొంత మాట్లాడాలి—'

'ఏవిటి, నాతో నీకు అత్యవసర విషయాలు? నీ పదీ ఇస్తాలే మెల్లిగా వీలు చూసుకుని'

వారిజ కృంగిపోయింది—

'అదికాదు—చెప్పేది విను—ఇదివరకు నీ సంసారంలో ఏవో కలతలున్నాయని చెప్పే దానివికదూ! ఇప్పుడెలా ఉందీ?'

'ఓస్!—అందుకోసం పని కట్టుకుని వచ్చావా? ఇప్పుడే కలతలూ లేవు — ఆయన చాలా మారిపోయారు — నేనేదడిగితే అది కొంటున్నారు—ఎలా ఉండమంటే అలా ఉంటున్నారు—మారకేం చేస్తారు? నేనెంత అందమైనదాన్నో నీకుమాత్రం తెలీదూ? నా అందంముందు దాసోహం అనలేని మొగవాడుంటాడా? సిగ్గుగ్గులు లేకుండా తైతక్కలాడటం నాకు చేతకాలేదు కానీ, లేకపోతే నీకంటె పెద్ద స్టార్ నయి ఉండేదాన్ని తెలుసా?'

వారిజకు తల తిరిగింది—సరిగ్గా తను భయపడినట్లే జరుగుతోంది—లతలో పరివర్తన రాకపోగా అహం మరింత ఎక్కువవుతోంది—ఎలా చెప్పటం ఈ మూర్ఖురాలికి ముందున్న ప్రమాదాన్ని?—

లత ఇంకా ఉత్సాహంగా చెప్పుకుపోతోంది—

'అసలీ మురికి ఊళ్లో ఉండటం నాకిష్టంలేదు—నాగమణి ఉండబట్టి కాస్త తోస్తోంది కాని, లేకపోతే పిచ్చెక్కిపోయేది— ఈ వ్యవసాయం వదిలేసి ఉద్యోగం చూసుకోమని ఎంత పోరుపెట్టినా వినిపించుకోవటం లేదు — ఇదిగో ఇప్పుడిప్పుడు నా వలలో పడుతున్నారా, నెమ్మదిమీద ఏదైనా ఉద్యోగం చూసుకుని ఈ వ్యవసాయం వదిలెయ్యమని చెపుతాను — వినకపోతే బతిమాలుతాను — బతిమాలినా లొంగకపోతే ఏడుస్తాను — అప్పటికీ జాలి కలగకపోతే, లేచిపోతానని బెదిరిస్తాను — అప్పుడిక చచ్చినట్లు నేను చెప్పినట్లు వింటారు.'

లత ఆలోచనలు వింటోన్న వారిజకు కొన్ని క్షణాలు నోట మాటరాలేదు—లాభం లేదు తనంత తనుగా లత పరిస్థితి అర్థం చేసుకోలేదు—ఉన్నసంగతి స్పష్టంగా విడమరిచి చెప్పటంతప్ప కర్తవ్యంలేదు—

'నీకు పుణ్యం ఉంటుంది—లేచిపోతానని మాత్రం అనకు — వెంటనే రైలెక్కిస్తారు—'

గంభీరంగా అంది వారిజ—


వేళాకోళంగా విరగబడి నవ్వింది లత—

'మరే! రైలెక్కిస్తారు—ఆయనకు నామీదెంత వ్యామోహమో నీకేం తెలుసు? పొలంలో ఉన్నప్పుడుకూడా నేనే గుర్తొస్తానట! నన్నువిడిచి ఒక్కగంట ఉండాలన్నా ఏలాగో ఉంటుందట—అట్లాంటి మనిషి నేను లేచిపోతానంటేనాకోసం ఏంచెయ్యరు?'

'నువ్వు పరమ మూర్ఖురాలివి లతా!'

నిగ్రహించుకోలేక కోపంగా అంది వారిజ—లత కస్సుమని లేచింది—

'ఏవిటి చూపావు నా మూర్ఖత్వం?



గుట్టుగా వేరే సంసారం చేసుకుంటు న్నాననా? అవునులే, పెద్దవాళ్ళు వయ్యే తెలివి నా కెక్కడిది?'

వారిజకు బాధ కలగలేదు — జాలి కలిగింది—రూపుదాల్చిన మూర్ఖత్వం లాంటి ఈ లతకు స్పష్టంగా చెప్పవలసిందే కాని లేకపోతే అర్థంకాదు—

'లతా! స్థిమితంగా విను—మీ ఆయన ప్రస్తుతం నీమీద చూపిస్తున్న ప్రేమంతా నీ రూపానికి వ్యామోహపడికాదు—ఒకరకంగా ఇది నీకు పరీక్ష—నీమీద గాఢమైన ప్రేమను చూపిస్తేనన్నా నువ్వాయనను తిరిగి ప్రేమించగలవేమోనని పరీక్షించు కొంటున్నారు — ఇది నువ్వు వ్యామోహ మనుకొని మరింత పెట్రేగిపోతే, ఆయనకు నీమీద పూర్తిగా విరక్తి కలుగుతుంది — ఆ తరువాత నువ్వెంత విచారించినా ప్రయోజన ముండదు—'

లత కనుబొమలు ముడిచి వారిజ వంక చుర చుర చూసింది —

'అనుభవిస్తోన్నదాన్ని—నాకంటే ఎక్కువ తెలుసా నీకు? అసలు నీకెలా తెలుసు ఈ సంగతులన్నీ?'

కొన్ని క్షణాలు వారిజ మాట్లాడలేక పోయింది—

'మాట్లాడవేం?'

తీక్ష్ణంగా అడిగింది—

'ఆయనే స్వయంగా చెప్పారు కనుక తెలుసు—'


నిదానంగా చెప్పింది వారిజ—


అదిరిపడింది లత—

'ఆయన స్వయంగా చెప్పారా? ఎప్పుడు చెప్పారు? అసలాయన ఎలా తెలుసు నీకు? ఎంతకాలంగా జరుగుతోంది ఈ నాటకం? చివరకు నా మొగుణ్ణే నాకు కాకుండా చేస్తున్నావా?'

విపరీతమైన వేదనతో అల్లల్లాడిపోతోన్న హృదయాన్ని అదిమి పెట్టుకొని శాంతంగా అంది వారిజ—

'లతా! నన్ను కాస్త అర్థం చేసుకోమ్మా! నీ మొగుణ్ణి నీకు కాకుండా చెయ్యాలనుకునే దాన్నే అయితే ఈ తిప్పలన్నీ ఎందుకు నాకు? నీకు నచ్చచెప్పడానికి పనికట్టుకొని ఇంతదూరం ఎందుకొస్తాను? పదిరోజుల క్రిందట ఎంతో అశాంతితో నా దగ్గిర కొచ్చారు — విన్ను





భరించలేక విష్ణువదిలి తొక్కినా వెళ్లిపోతావని అన్నారు — నేనే అతి కష్టంమీద ఆయన మనసు మళ్లించాను—నిన్ను ప్రేమించి ఆ ప్రేమతోనే నీ ప్రేమను పొందాలని చెప్పాను—ఇది నీకు చివరి అవకాశం—ఇప్పుడు కూడా నువ్వు—'

'అదంతా సరేలే! ఆయనకంత అశాంతి ఎందుకొచ్చిందిట? వస్తే నీ దగ్గర కెలా వచ్చారు? నిన్నెలా తెలుసు?'

చూపులతో పిడుగులు కురిపిస్తూ అడిగింది—

'ఆయన ఈ మధ్యంతా అశాంతిగానే ఉంటున్నారు—అందుకు కారణం నీ ప్రవర్తనే నని వీరన్న చెప్పాడు — పదిరోజుల క్రిందట—శుక్రవారంనాడు—'

'వాళ్ల అమ్మవచ్చి వెళ్లిపోయిననాడు—'

'వాళ అమ్మవచ్చారా? నీ మాటలకు కష్టపెట్టుకుని వెళ్లిపోయారా? ఎంత పని చేసావు లతా!'

'నోరు మూసుకో? నేనేం మాటలన లేదు—అన్ని సేవలూ చేసాను—ఆవిడే 'మీరు దరిద్రులు' అంటూ తిట్టి అర్ధాంతరంగా వెళ్లిపోయింది—అందుకోసం ఈయనగారికి అశాంతా? పైపెచ్చు నీదగ్గిరికి పరుగెత్తుకొచ్చారా?'

వారిజ నమ్మలేక పోయింది — సాధారణ స్టీడర్ గుమస్తాని పెళ్లిచేసుకుని ఎంతో వివేకంతో వ్యవహరించి, పిల్లల్ని వృద్ధిలోకి తీసుకొచ్చి, కష్టాన్ని కాశించకుండా లతను కోడలిగా చేసుకున్న వ్యక్తి అలా నోరు పారేసుకుంటుందంటే ఎలా నమ్మటం? రామచంద్రకు తల్లి అంటే ఎంత గౌరవమో, ఎంత ప్రేమో వారిజకి తెలుసు—తన వింతవాడిని చేసిన తన తల్లి తన ఇంటికొచ్చి పరాభవింపబడి వెళ్లిపోతే అతని హృదయం క్షోభతో ఘూర్ణిల్లదా? ఆ ఆవేశంలో విచక్షణా జ్ఞానమంతా నశించి పోయినా ఆశ్చర్యమేముందీ?

'నువ్వు కాస్త మంచీ మర్యాదా తెలుసుకోవాలి లతా!' బాధగా అంది—

'ఆ! నీదగ్గిర నేర్చుకుంటాలే మంచీ, మర్యాదా!—ముందు ఇది చెప్పు—ఆయన నీ దగ్గిరకి ఎందుకు రావాలి? నిన్నెలా తెలుసు? నా మొగుడితోనే రంకు సాగిస్తున్నావా?'

'లతా!'

విల విల లాడుతూ దీనంగా ఆక్రోశించింది వారిజ—

'అతడు నీ మొగుడు కాకపూర్వమే నాకు తెలుసు—అతడితో నాకు అనుబంధం లేదనలేను—కానీ, అది రంకుకాదు—'

'ఓహో! అయితే ఇది చాలా రోజులుగా సాగుతున్న భాగవత మన్నమాట! మరి, పెళ్లికిముందే ఎందుకు చెప్పలేదు నాకీ సంగతి? ఈ ముండల మురాకోరుకు కట్టబెట్టి నాగొంతు కోస్తుంటే ఎందుకూరుకున్నావు చూస్తూ—'

'నీ పెళ్లి ఎవరితో జరుగుతోందో నాకు తెలుసా? నాకు చెప్పారా ఎవరైనా? ఆ నాడు నీ పెళ్లికోసం డబ్బుతెచ్చిన నన్ను గుమ్మంలోంచే వెళ్లకొట్టారుగా! ముందు తెలిస్తే తప్పకుండా హెచ్చరించే దాన్ని — నీ కోసం కాకపోయినా, అతని కోసం—'

రామచంద్రను ముండల మురాకోరనటం సహించలేని వారిజ కొంత కటువుగా లనకుండా ఉండలేక పోయింది—

'అతనికోసం! అవును — నీకు ఆయన ముఖ్యం—అన్నట్లు నువ్వు పనికట్టుకొని ఈ ఊరికే ఎందుకొచ్చావ్? ఆయన కోసం కదూ! ఇకనేం? నిన్నుమరిగి నాకు నానాగడ్డి తినిపిస్తున్నారు—నువ్వు చెప్పావా ఆయనకు నన్ను ప్రేమించమని? అందుకని నీమాట కాదనలేక నన్ను ప్రేమిస్తున్నారా? అంతకన్న విషం పెట్టమనలేక పోయావా? పైగా నాకు బుద్ధి చెప్పడానికి తయారయ్యావా? నీకు సిగ్గెంత లేకపోయిందే! రానీ అడుగుతాను—చెప్పేవి శ్రీరంగనీతులూ దూరేవి దొమ్మరి గుడిసెలూను — సినిమా స్టార్‌తో ప్రేమాయణం సాగిస్తున్న పెద్దమనిషికి పెళ్లాం కష్టసుఖా లెందుకు? నామీద చిరాకూ, విరక్తీ కాక, ప్రేమా, అనురక్తీ ఎలావస్తాయి?'

తనను లత అన్ని వాడిమాటలన్నా గాలికి కొట్టుకుపోగా 'రానీ అడుగుతాను—' అన్న ఒక్కమాటకి హడలిపోయింది వారిజ—

'వద్దు—వద్దు—లతా! మూర్ఖంగా ఈ సంగతులన్నీ ఆయనకు చెప్పకు — నీకే ప్రమాదం—నువ్వు కొంత వివేకంతో ప్రవర్తిస్తావేమోనని ఆశపడి అసలు విషయం చెప్పాను—కానీ ఇలా రెచ్చిపోతావనుకోలేదు—'


'వివేకం! నాకే వివేకముంటే నా వెనక మీరిలా నాటకం ఆడగలిగేవారా? ప్రమాదమా! ఇంతకంటె ప్రమాదమేముందీ? చేసిన నిర్వాకం చాలుకాని, ముందు నాగడప లోంచి అవతలకు నడు— నా సంసారంలో నా యిష్టమొచ్చినట్లుంటాను—నా మొగుడితో నా యిష్టం వచ్చినట్లు మాట్లాడతాను—ఇంకోసారి నువ్వు జోక్యం కలిగించుకుంటే సహించను—'

'లతా!—'


'ముందు అవతలికి నడు—'

పైట వంటి నిండా తీసుకుని తలవంచుకుని దుఃఖాన్నంతా తన గుండెల్లో దాచుకుని గబగబ అడుగులువేస్తూ వీధిలోకి నడిచింది వారిజ—

(ఇంకావుంది)



ధర్మపథం



ఆత్మాభిమానం

మానవజన్మ ఎత్తిన ప్రతివారికీ ఆత్మాభిమానం వుంటుంది ఇది వుండక తప్పదు ఇది ఒకప్పుడు ఆత్మగౌరవాన్ని నిలుపుకొనుటకు సహకరిస్తూ ఉంటుంది ఆత్మగౌరవం నశించి అపకీర్తిపాలు కంటె మరణించడమే మేలు ఈ విషయాన్ని

సంభావితస్య చాకీర్తి

మరణా దతిరిచ్యతే

అనే భగవద్గీతా వాక్యం వ్యక్తం చేస్తూ ఉన్నది

కాని, ఒక్కొక్కప్పుడు ఈ ఆత్మాభిమానం విపరీత పద్ధతికి దారితీస్తూ ఉంటుంది తన పరిస్థితి తనకు దయనీయంగా తోచవచ్చు దాన్ని చూచి ఎవరైనా ఏమన్నా అనుకుంటారేమోనని ఆ విధంగా అనుకోకుండా వుండడానికి ప్రయత్నించవచ్చు ఇది ఆత్మవంచన అనే అనవలసి వుంటుంది

ఏదో ఆపత్సమయంలో ఏ దేవుడికో మొక్కుకొని ఆ ఆపద తప్పిపోయాక ఉపేక్ష వహించేవారు ఉండవచ్చు "ఏదో ఆ సమయానికి అలా మొక్కుకోవడం జరిగింది మరొకప్పుడు చూసుకోవచ్చు" అని అనుకునే వారూ ఉన్నారు ఇలాంటి పిచ్చినమ్మకాలు ఉన్నాయని ఆగినవారు ఆక్షేపిస్తారేమో అని


ఏ దేవుడికి మొక్కుబడులకు ఎగనామం పెట్టి తప్పించుకున్నా తిరుపతి వేంకటేశ్వరుడికి మొక్కుబడి చెల్లించి తీరవలసిందే! ఆవిధంగా చెల్లించక పోతే ఆయన చక్రవడ్డీతో కూడా వసూలు చేసి తీరుతాడు ఈ భయం మాత్రం అందరికీ వుంది అందువల్ల ఏడుకొండల వానికి వీలాలు సమర్పిస్తామని—ఏదో ఆపత్సమయంలో మొక్కుకోవచ్చు ఆ కష్టం నుంచి గట్టెక్కిన తర్వాత మొక్కుబడి తీర్చడంలో కొంత జాప్యం జరగవచ్చు ఎందువల్ల నంటే—ఆపదలు వచ్చేటప్పుడు వుండే ఆందోళన కొందరపాటు తర్వాత వుండకపోవడం సహజం కొంత ఆలస్యం జరిగినా మొక్కు తీర్చుకోక తప్పదు కదా! అందువల తమ రోజాలను ఆ దేవునికి అర్పించి, తాత్కాలికంగా అయినా తల బరువును తగ్గించుకోవడం జరుగుతుంది ఈ విషయంలో స్త్రీపురుష విచక్షణ వుండదు ఆ విధంగా శిరోజాలను భగవదర్పణం చేసిన తర్వాత—నలుగురూ చూసి నవ్వుతారేమో అని అనుకుని టోపీలూ, టోపీలూ పెట్టుకోవడం క్రమంగా చాలా వ్యాప్తిలోకి వచ్చింది అట్టి సందేహం ఉన్నవాళ్లు అలాటి మొక్కులు మొక్కుకోకుండా ఉండడమే మేలు! మొక్కుకున్న తర్వాత ఆమొక్కుబడిని యేవిధంగా అయినా చెల్లించవలసిందే!

వెనకటి కొకాయన తన వేలినున్న ముద్దుటుంగరాన్ని మొక్కుబడి చెల్లిస్తానని ఒక ఆపత్సమయంలో మొక్కుకున్నాడట! కాని ఆతర్వాత ఆ వుంగరం మీద వున్న మనస్సుకొద్దీ—దాని విలువకు సరిపోయే పైకాన్ని తిరుమల హుండీలో వెయ్యదలచుకున్నాడు దేవుణ్ణి మోసం చెయ్యకూడదని అతనికి తెలుసును తీరా హుండీ దగ్గరకు వెళ్ళి సొమ్ము హుండీలో వేస్తూ ఉన్నప్పుడు ఆ ఆ పైకంతో పాటు వేలి ఉంగరం కూడా జారి హుండీలో పడిపోయింది శ్రీనివాసుడు తనకు వాగ్దత్తమైన మొక్కుబడిని వసూలు చేసుకున్నాడు వ్రేలికి చాలా ఇరుకుగా ఉన్న ఉంగరం జారిపోవడం ఆ భక్తుడికే ఆశ్చర్యం కలిగించింది దేవుణ్ణి "వంచించా"లని అభిప్రాయం లేకపోయినా మనస్సు మార్చుకోవడం కూడా అపరాధమే అని అప్పుడతనికి తెలిసింది! ●



నిండైన నవ్వు

ఫొటో: బ్రహ్మదేవ్ (బొంబాయి)



నిరంజనం మెడిసిన్ (స్పెషలియర్) చదువుతున్న కుర్రాడు.

అందంగా వుంటాడు అతని మనసూ అంతకంటే అందంగానూ వుంటుంది

అందర్లానే అతనికీ కోర్కెలున్నాయి

కార్లలో తిరగాలనీ (నాలుక్కార్లు కొనగల తాహతు అతనిది) ఏర్ కండిషన్డ్ రూమ్‌లో హాయిగా వుండాలనీ అతనికి లేదు!

అతని కోర్కెలూ, అతని సరదాలూ చాలా స్వల్పమైనవి అంచేత—

అతనెప్పుడూ ఆ కలల్లోనే కరిగి పోతాడు వాటినే మనసారా కావాలని కోరుకుంటాడు.

ఈ కథలో నిరంజనంతో పాటు రాధ అనే ఓ ఆడకూతురు, సదానందం అనే మరో కుర్రాడునూ వస్తారు వాళ్ళనూ అతనితో పాటు చదువుతున్న వారేనూ.

రాధ — ఓ వెన్నెలరేఖ. గులాబీల పరిమళం గలగలా పారే సెలయేరు మత్తుగా నవ్వగలదు, నవ్వించగలదు. అందరితోనూ అందంగా, చనువుగానూ మాట్లాడగలదు!

ఆ వెన్నెలరేఖను సొంతం చేసుకోవాలని చాలా మంది చాలా రకాలుగా కలలుగన్నారు. ఆశించారు. ఆ గులాబీల పరిమళాన్ని శరీరం నిండా పులుముకోవాలని ఆత్రుత చెందిన వారూ వున్నారు గలగలా పారే సెలయేటిలా గుక్క తిప్పుకోకుండా ఆమె మాట్లాడుతుంటే గుడ్లప్పగించిన వారూ వున్నారు!

హాయిగా, తియ్యగా, నిర్మలంగా వున్న ఇంతందమైన రాధనుగురించి చాలా రకరకాల కథలు చాలా మలుపులు తిరిగాయి.

ఈ రకమైన ముద్ర పై కోవకి చెందిన ప్రతి ఆడకూతురికీ లభ్యమవుతుంది దీన్ని కాదనే వారెవరూ వుండరు. నిజం ఇది!

*   *   *

సూర్యుడు పశ్చిమదిశలో కృంగి పోతున్నవేళ, సముద్రం నుంచి చల్లని గాలులు వీస్తున్న సమయంలో బీచ్ వొడ్డున ఇసుకలో రాధ వయ్యారంగా కూర్చునుంది ఆమె పక్కన ఓ యువకుడు కూర్చుని ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకుని మాట్లాడుతున్నాడు మధ్య మధ్య ఇద్దరూ చల్లని గాలికన్నా హాయిగా నవ్వుకుంటున్నారు.

చీకటిపడి పోయింది బీచ్ కొచ్చిన జనం వెళ్ళిపోయారు. ఫర్లాంగ్‌కో జంట చొప్పున కొందరు ప్రేమికులు గుసగుసలాడుకుంటున్నారు

అక్కడ రాధ మైమరచి అతని వొడిలో తలదాచుకుంది అతను అతి సున్నితంగా ఆమె ముంగుర్లని సవరిస్తూ మెల్లిగా మాట్లాడుతున్నాడు

'రాధా! నువ్వు నా దేవతవు నా గుండెల్లో అతి పవిత్రమైన చోటు చేసుకున్న దేవతవు మన ఈ అనురాగాన్ని ప్రేమనూ చూసి ఈలోకం ఈర్ష్య చెందితే చెందనీ. 'ప్రేమ' అనే పదార్థానికి కొత్త నిర్వచనాన్ని మనం సృష్టించాలి, నీ అడుగులో నా అడుగై ఇద్దరం దూర దూరాలకు వెళ్ళిపోదాం'

రాధనవ్వి—

'పిచ్చివాడా! నామీద నీకింత ప్రేమ పనికిరాదు ఈ ప్రేమ ఎప్పుడు పుడుతుందో ఎప్పుడు చస్తుందో తెలీదు ఇదో మత్తుపదార్థం రంగులరాట్నంలా గిరగిరా తిప్పుతుంది. ఒకచోట గభాలున పడేస్తుంది. ఈ మత్తులోపడి సర్వస్వాన్ని పోగొట్టుకోకూడదు మనం—ఎప్పుడూ ఇలాగే వుండిపోదాం, అంతకంటే ఏమీ ఆశించొద్దు'

అంది.

'రాధా!' అన్నాడు చలించిపోతూ.

'అవును రాధనే నాకు ఈ మనుషుల మీద నమ్మకాలు కొన్ని వున్నాయ్, వివాహం అదొక యమకూపం, అందులో పడి మండి పోలేను అది నావల్ల కాదు'

చాలాసేపు నిశ్శబ్దం—

రాధనవ్వి—

'నా గురించి ఆలోచిస్తున్నావా? ఆలోచించకు, నీమతి చెడుతుంది, నేనెవరికీ అర్థం కాని ఆడపిల్లని' అంది.

'రాధా! ప్లీజ్ నువ్వలా మాట్లాడకు ప్లీజ్ ఇంకెప్పుడూ అలా మాట్లాడకు రాధా'

రాధ అతనిభుజంమీద చేతులువేసి—

'ఎప్పుడూ ఆడదానిముందలా పిరికి వాడిగా మాట్లాడకు. దెబ్బతినేయగలవ్ ఇప్పుడు నామీదున్న 'నీ ప్రేమ మరోరోజు వుండకపోవచ్చు. కారణమంటావా? ఏకారు కిందోపడి నాకాలు విరిగి కుంటిదాన్ని కావొచ్చు జ్వరంలో మాటపడిపోనూవచ్చు అంతకంటే భయంకరంగా స్ఫోటకం పోసి ఈ అందమైన శరీరం వికృతమైపోనూ వచ్చు. అప్పుడు నువ్వు నన్ను ఇదివరకటిలా ప్రేమించగలవా? నీ వొడిలో తలపాల్చుకోనిస్తావా? నో! నువ్వలా చెయ్యలేవ్ ఏ మగ వాడునూ చెయ్యలేడు కాదంటావా?' అంది

'వొద్దురాధా! వొద్దు! నువ్వంత భయంకరంగా మాట్లాడొద్దు!

'చూశావా? మాటల్లోనే వొణికి పోతున్నావ్ నిజంగానే జరిగితే నానుంచి పారిపోకుండా వుండగలవా? వొద్దు నన్ను గోలొద్దు మనిద్దరం దూరంగానే విడి పోదాం.'

రాధ అతన్నుంచి విడిపించుకుని ఆ చీకట్లో వొంటరిగా నడుస్తూ వెళ్లి పోయింది!

మరో రోజు రాత్రి—

రాధ వొంటరిగా సినిమాకెళ్ళి వొస్తోంది నడుచుకుంటూ. చాలాదూరం వచ్చేసరికి జనం ఎవరూ ఆ ప్రాంతంలో లేదు

బిక్కు బిక్కుమంటూ రాత్రి కురుస్తోంది. ఆరాత్రికి ఆకాశంలో నక్షత్రాలు కాపలా కాస్తున్నాయి ఈదురుగాలి రివ్వున వీస్తోంది

రాధ పమిట చెంగు నిండుగా కప్పుకుని నడుస్తోంది. హఠాత్తుగా ఒకచోట ఆగి పోయింది ఎదురుగా ఓమానవాకారం వికటంగా నవ్వుతో నించుంది.

'ఎవరునువ్వు?' రాధ ధైర్యంగా అంది.

అతను పెద్దగా నవ్వి—'నే నెవర్నో తెలీదా? నాలోవున్న సహనాన్ని మంచితనాన్ని మంటగలిపిన విషగులికవు కదూ నువ్వు' అన్నాడు

'అడ్డుతొలుగు'

'తొలగనురాధా! నీ ప్రేమకోసం చల్లని నీ చూపుకోసం పరితపించి ఎన్నో ఉత్తరాలు రాశాను ఒక్కదానికీ నువ్వు బదులు రాయలేదు. నీ మౌనంతో నా బంగారు బతుకంతా తినేశావ్. ఈరాత్రి నిన్నొదలనుగాక వొదలను నువ్వు నాదానివి కావాలి'

రాధ విలాసంగానవ్వి—

'ఓహో! ఇంతకాలం అజ్ఞాతంగా ఉత్తరాలురాసి కనుపించకుండా తిరిగిన మగధీరుడవా చిట్టీ! జోహార్ ప్రేమికుడా! జోహార్! నువ్వెంతగా ప్రేమించావో తెలుస్తూనేవుంది అంత గాఢంగా ప్రేమించిన వాడివి ఒక్కసారైనా ఎదుటకొచ్చి—

'రాధా! నిన్ను ప్రేమిస్తున్నాను రాధా! అని అన్నావా?

నీది పిరికిగుండె,' అంది.

'రాధా! యూనివర్శిటీలో నాకు మంచి వాడని పేరుంది ఆపేరుకు రాత్రితో సమాధి కట్టాలనుకున్నాను నేను చెడ్డ వాడినిగానే వుండిపోతాను ఫర్లేదు ఓ అందమైన ఆడకూతురు కోసం ఆ మాత్రం బిరుదు పొందడం పాపంకాదు!'

'ఇది డ్రామాకాదు మిస్టర్ నటించకు నాకోపం ఇక్కడ్నుంచివెళ్లిపో. ఈరోడ్డు మీద జనం ఎవరూ లేరనుకోకు చుట్టూ ఇళ్ళు చాలావున్నాయ్ వాళ్లందనీ పిలిచి నిన్నల్లరి చెయ్యడం నా ఉద్దేశ్యం కాదు, మర్యాదగా వెళ్లిపో!'

'వెళ్లను. నిజం రాధా! నీకోసం నా హృదయాన్ని విశాలం చేసుకున్నాను నాగది కిటికీలూ, పుస్తకాలూ నీపేరుతోనే నిండిపోయాయి నీ కలల్తో పిచ్చివాడ్నయ్యాను చదువులేదు ఆకలిలేదు.'

'చిట్టిబాబూ! నువ్విప్పుడు సినిమా కెళ్లొస్తునావనుకుంటాను ఇంకా మత్తొదిలుండదు నువ్వు హీరోవి కాదూ, నేను హీరోయిన్నికాదు బుద్ధిగా చదువుకో. నిన్ను చూస్తుంటే జాలేస్తోంది పో' అంది.

'రాధా! నన్ను కించపరచకు నిన్నిప్పుడే. మయినా చెయ్యగల్ను నీ మాటల్తో నన్ను ఇంగారు పెట్టకు ఇంతసేపూ నా మంచితనాన్నీ, సహనాన్ని పరీక్షించావ్ నాతోరా సరదాగా వెళ్లిపోదాం' చెయ్యి పుచ్చుకున్నాడు దగ్గరగా తీసుకుని ముద్దు పెట్టుకో బోయాడు.

రాధచెయ్యి విదిలించుకుని—

'ఛీ! నువ్వొట్టిరోగ్‌వి అయినా ఆడదానితో చెంపదెబ్బ తినలేదు కాబోలు రుచిచూడు' అంటూ అతని చెంప వాయించేసింది

'రాధా' అన్నాడు కోపంగా.

'అవున్ రాధనే, చెంపదెబ్బ తియ్యగా వుందా చేదుగావుందా చిట్టిబాబూ'

అతను చెంపను తడువుకుంటూ—

'చేదుగా వుందిరాధా! ఈ చెంపదెబ్బ అనుభూతిని కలకాలం నాలో దాచుకుంటాను ఓ మంచివాడ్ని నీ అందంతో విలన్‌గా మార్చేశావ్' అన్నాడు.

ఇంతలో ఆరోడ్డంట చిన్నకారుమోత, వెల్తురు పడడంతో అతను గబగబా అంగలు వేసుకుంటూ ఎటో వెళ్లిపోయాడు!

ఇవి రాధగురించి చెప్పుకుంటున్న రెండు కథలు రాధ ధైర్యం గురించీ, మాట తీరును గురించీనూ ఇటువంటి కథలు చాలావున్నాయి. పై సంఘటల్ని చాలామంది చూశామన్నారు ఏది ఎంత వరకు నిజమో ఎవరికీ తెలీదు!

అందుకే రాధంటె అందరికి—

రోహిణి కార్తెలో మంచిపిల్ల దొంక్క మైళ్ల కొద్దీ పరుగెత్తుతున్నట్టూ, విమానంలోంచి పారచూట్ లేకుండా దిగుతున్నట్టుగానూ వుంటుంది!

* * *

అవును, ఏమండీ రామారావుగారూ! ఏమిటలా గడ్డం కింద చెయ్యి ఆన్చి క్యాలండరుకేసి చూస్తూ తీవ్రంగా ఆలోచిస్తున్నారు? ఇంకెన్ని రోజుల్లో రాధను పత్రిక్కి పంపగల్నా? రాయండి మీకేం ఫర్లేదు మీ ఊహల్లో, మీ మనసులో నే నున్నాను ఈ కథ తిరిగిరాదు ఎందుకంటే రాధ అందంగానూ నవ్వగలదు, మాట్లాడనూ గలదు. ఇంతకంటె ఇంకేం

కాదారి? ఆగడ కిగిద చెయ్యి తీసేయ్యలేది.' అన్నాడు. రాధను ఆసరపూర్తిగా వుంచ గుర్తుపెట్టిన్.

* * *

నిరంజనం క్లాసులోంచి వరండాలోకి రాగానే రాధ కనుపించింది రాధ అతని దగ్గరకొచ్చి–

'హలో డాక్టర్! క్లాసుఅయిందా?' అంది.

అవునన్నట్టు తలూపాడు.

'చాలా డల్‌గా కనుపిస్తున్నావు? ఏమిటి సంగతి?'

నిరంజనం నవ్వి–'ఏమీలేదు' అన్నాడు–

'ఇప్పుడు ఏకేం పనేదుగా అలా వెళ్లి కొండ మీద కూర్చుని సముద్రాన్ని చూస్తూ కబుర్లు చెప్పుకుందాం'

ఇద్దరూ వెళ్లి కూర్చున్నారు

'ఏమిటో నిరంజనం! తెలిసిన దగ్గర నుంచి ఒకటే బిజీ. మనకేం కావాలో మనకే స్పష్టంగా తెలీదు ఏదో అసంతృప్తి.'

రాధెప్పుడూ ఇలా మాట్లాడగా అతను చూడలేదు ఆశ్చర్యంగా రాధను చూస్తుండి పోయాడు

'ఆశ్చర్యపడకు నిరంజనం నాకెప్పుడూ సరదాగానూ కులాసాగానూ వుండాలనిపిస్తుంది అలా వుండగలగడం ఈ బతుకోగ్లామర్ ఎంత సుఖంగా బతుకుతున్నామని అనుకున్నా ఎప్పుడో ఒకప్పుడు మనిషి ఏడవక మానడు. గుండె కార్నర్‌లో విషాదం దాగి వుంటుంది'

ఒక ప్రేమ కథ

(రాధా! నువ్వు చాలా మాట్లాడగలవ్ రాధా! నాదగ్గరిలా మాట్లాడకు మనిద్దరం ప్రేమకథలు చెప్పుకుందాం కాశ్మీరపు ఉద్యానవనాల్లో విహరిద్దాం ఒకరి నొకరం కళ్లతో పలుకరించుకుందాం వెన్నెల్లో మల్లెల పాన్పుమీద పవళించి మైమరచి పోదాం అవునురాధా! ఇదే నేను మనసారా నీతో కోరుకుంటున్నాను.)

'నిరంజనం! నువ్వు నాకు నచ్చిన ఫ్రండ్‌వి నేనేం చెబుతున్నా వింటూ కూర్చుంటావ్. నీ సంగతులేవీ చెప్పవ్ చెప్పు నిరంజనం చెప్పు'

(ఏం చెప్పను రాధా! ఎలా చెప్పను నిన్ను పెళ్లిచేసుకుంటాను రాధా! ఈ సంగతి చెప్పలేకపోతున్నాను నువ్వు నా గుండె విరాగ తలుపులు విను రాధా! నీపేరే స్మరిస్తూవుంటాను నీతో ఎన్నెన్నో చెబుదామనివున్నా చెప్పలేను నువ్వంటె ఏవిధమైన భయం, సంకోచం కారణంచెప్ప లేను అంతే రాధా! 'కొన్నింటికి కారణాలు చెప్పలే-' క్షమించు రాధా!)

'ఏం చెప్పను రాధా! నువ్విలాగే కబుర్లు చెప్తూ నిన్ను చూస్తూ గడిపేస్తాను'

రాధ నవ్వి -

'అయ్యా! మహానుభావా! నువ్వూ మొదటెట్టావ్ సరేసరి ఈ చదువైపోయిన తర్వాత ఏం చేద్దామనుకుంటున్నావ్' అంది.

'నువ్వేంచేద్దామనుకుంటున్నావో చెప్పు రాధా?'

రాధ వింతగా నవ్వి–

'భలేవాడివి నిరంజనం! ఈ ప్రశ్న ఒక ఆడదాన్నా అడిగేది? ఆడదంటే ఏమిటో తెలుసా? పెద్దలు నిశ్చయించిన పెళ్లి చేసుకోవడం, ఆనందంగా సంసారం చెయ్యడం, పిల్లల్ని కనడం పెంచడం ముసలోళ్లైపోవడం' అంది.

నిరంజనం వులిక్కిపడ్డాడు రాధను చూశాడు. ఇంకా నవ్వుతోంది.

(వొద్దు రాధా! ఇట్లా నవ్వకు. నువ్వు చాలా మారిపోయావ్ నేనూహించుకున్న రాధకంటే చాలా ఎత్తులోవున్నావ్. ఎన్నో అనుభవాల్ని, కష్టసుఖాల్ని జీర్ణించుకుని వయస్సు మళ్లిన వ్యక్తిలా మాట్లాడుతున్నావ్ రెండే రెండు వాక్యాల్లో అరవై ఏళ్ల జీవితాన్ని చెప్పేవ్).

నిరంజనం నవ్వి–

'ఎన్నో అనుభవాల్ని పొందిన దానిలా మాట్లాడుతున్నావు' అన్నాడు

'మనకళ్లెదుట జరిగే వాటిని గురించి మాట్లాడ్డానికి అనుభవం అక్కర్లేదు నిరంజనం కాస్త ఆలోచిస్తే చాలు అన్నీ అర్థమవుతాయి'

(నాకూ ఎన్నో చెప్పాలనివుంది. నీకంటే ఎక్కువే చెప్పగలను అయినా, చెప్పలేను నీముందు ఓడిపోవడమే నాకిష్టం రాధా!– ఐ టేకిట్ ఏ ప్లెజర్! నన్నూ మాటల్లో చేతకానివాడిగా ఊహించుకోకు. నీ 'హజ్‌బెండ్'నయిన తర్వాత చూడు రాధా నన్ను'. నువ్వాశ్చర్యపోగలవ్.)

'నీకేం నిరంజనం! అందంగావుంటావు. బోల్డాస్తి. అమెరికావెళ్లి చదవ్‌గలవు. అంతకంటే మంచి మనిషివి'


ఈ మాటలకు నిరంజనం హాయిగా గాలి పీల్చుకున్నాడు

(చాలు రాధా! చాలు క్వాలిఫికేషన్ నాకు. నిరంజనం అనే కుర్రాడి, అతి మంచితనాన్ని, అన్నీ గుర్తించావ్, అతిలోక సుందరివైన నీనుంచి ఆ మాత్రం మాట చాలు)

'నాకు చాలా కలలున్నాయ్ రాధా! అవన్నీ ఫలిస్తే చాలు. నానుంచి ప్రపంచమంతా పచ్చగా వుంటుంది.'

'నువ్వో కలల మనిషివి. వాటికోసం





1000 కోట్ల హద్దును అధిగమించింది

స్టేట్ బ్యాంకు డిపోజిట్లు ఇప్పుడు 1000 కోట్లను మించినవి

ప్రతి సంవత్సరమునా వేలాది మంది తమ ఆదా నిధిని స్టేట్ బ్యాంకులో నమ్మకంగా దాచుకొంటున్నారు ఆ నిధి ఈ నాడు 1000 కోట్ల రూపాయలను మించిన మొత్తమైంది. అది పరిశ్రమకు మరియు వ్యవసాయమునకు స్టేట్ బ్యాంకు చాలా ఎక్కువగా సహకరించునట్లు చేయుచున్నది అది లక్షలాది భారతీయులు నివసించియుండే చోట్లకు బ్యాంకు పోవుట సంభవనీయమగునట్లు చేయుచున్నది, అన్నిటినీ మించి అది విశ్వాసమునకు, నమ్మకమునకు నిశ్చల గుఱుతుగా నిలిచి యున్నది జనులు తమ బ్యాంకుయందు కలిగియున్న నమ్మకము.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

S 394 TL

ప్రకాశిస్తుంది. తప్పకుండా నీ మొహమ్మీద వెలుగు నిండుతుంది'

ఆరాత్రి వాళ్ళ గదిలో నిరంజనం కులాసాగా సదానందంతో మాట్లాడాడు.

'యస్ మిస్టర్ సదానందం.'

'నువ్వూ రాధా కొండమీదకెళ్ళి సరదాగా గడిపారు'

'చాలా ఆనందంగా మాట్లాడుకున్నాం.'

'నువ్వు రాధని ప్రేమిస్తున్నావ్'

నిరంజనం బిగ్గరగానవ్వి—

'అవును సదానందం! రాధ కూడా నన్ను ప్రేమిస్తోంది ఇది నువ్వు గుర్తించాలి' అన్నాడు.

'నిరంజనం! నువ్వు నా ఫ్రెండ్‌వి రాధను గురించి చాలా కలలున్నాయ్ వాటినన్నిటినీ అవతలకు నెట్టి ఆమెను ప్రేమించానననడం ...,

'కాదు సదానందం! ఓ అందమైన ఆడకూతురికి ఆ మాత్రం కథలు తప్పని సరిగావుంటాయ్ ఇది రూల్ వాటిని మనం సీరియస్‌గా తీసుకో కూడదు రాధ నన్ను కదిలించింది. ఒక అప్సరి ఒక యువకుడ్ని పట్టుకుని—

'నువ్వు మంచివాడివి, అందగాడివి, ఆస్తిపరుడివీనూ అంటే, మనస్సెంత హాయిగా వుంటుందో తెలుసా? నీకు తెలిదు. రాధ పై మాటలు నన్నుద్దేశించి అంది మగాడి కంతకంటే పెద్ద సర్టిఫికెట్ ఇంకేమి అక్కర్లేదు'

ఒక ప్రేమ కథ

'ఒక యువతి మనల్నిచూసి నవ్వినంత మాత్రాన ప్రేమించినట్లు కలలు గనకూడదు'

నిరంజనం నెమ్మదిగా వెళ్ళి సదానందం భుజంమీద చెయ్యివేసి ముఖంలోకి సూటిగా చూసి—

'నా సంతోషానికి జెలసీ చెందుతున్నావా? సదానందం, నాకు బోల్డు కోర్కెలున్నాయ్ నాక్కాబోయే భార్య అందంగా వుండాలి మత్తుగా మాట్లాడాలి నే నామెవొడిలో తలవాల్చి మైమరచిపోతూ గడిపెయ్యాలి నా దేవతతో సుందర స్వప్నాలలో తేలిపోవాలి. నా ఆనందంలో ఆనందమై, విషాదంలో విషాదమై నాతో కరిగి, పోవాలి అటువంటి భార్య నాక్కావాలి సదానందం ఇవన్నీ రాధలో చూసుకున్నాను' అన్నాడు.

'నీలాంటి అనుభవం లేనా నాకూ కావాలని పిస్తోంది నిరంజనం. నువ్వ దృష్టవంతుడివి జాతకుడివి.'

'ఓ అందమైన సాయంత్రం మలయ పవనుడు హాయిగా వీస్తున్నప్పుడు నీరెండ రాధ ముఖంమీద పడి మెరుస్తున్నప్పుడూ రాధ నడిగేస్తాను సిగ్గుపడి తలొంచుకుంటుంది ఆ ముఖాన్ని నా చేతుల్లోకి తీసుకుని రాధను కౌగిలించుకుంటాను ఈ సుందర దృశ్యాన్ని చాలాసార్లు కావాలని కలలు గన్నాను' ఆశీర్వదించు సదానందం ఆశీర్వదించాలి నన్ను.'

'నిరంజనం! నీకా అదృష్టం పట్టాలని కోరుతాను ముఖమల్ తివాచీమీదా, పువ్వుల మీదనూ నీ జీవితం గడిచిపోవాలని కోరతాను నీ హృదయంలో కోటి వెన్నెల కాంతులు ప్రకాశించాలనీ కోరతాను,'

'చాలు సదానందం ఈ ఒక్క ధైర్యం, ప్రోత్సాహం చాలు రాదను అతి తేలిగ్గా అడిగేస్తాను నాలుగైదు రోజుల్లో నీకు శుభవార్త చెప్పేస్తాను ఎవరూ పొందలేని రాధను నా సొంతం చేసుకోబోతున్నాను నాకెంతో ఆనందంగానూ వుంది ఈరాత్రికి హాయిగా, తృప్తిగా నిద్రపోతాను'

అతనన్నట్లుగానే ఆ రాత్రి హాయిగా నిద్రపోయాడు!

* * *

రాధ క్లాసునుంచొస్తుండగా గేటు దగ్గర నిరంజనం ఆపి—

'రాధా! బీచ్‌కెళ్ళి చల్లని గాలిలో చల్లగా మాట్లాడుకుందాం' అన్నాడు

రాధ, నిరంజనం ముఖంలోకి చూసి నవ్వి—

'పద' అంది

ఇద్దరూ నడుచుకుంటూ చాలా దూరం వచ్చేశారు దార్లో ఏవేవో పనికిరానిమాటలు మాట్లాడుకున్నారు ఓచోట ఇసుకలో కూర్చున్నారు మనుషుల అలికిడి లేదు సముద్రపు కెరటాల అలజడి ఆందోళనగా కాకుండా లయబద్ధంగా వుంది

రాధ మోకాళ్ళమీద తల అన్చి ఇసుకలో పిచ్చిగీతలుగీస్తూ—

'చెప్పు నిరంజనం! ఏదో చెప్పాలను కుంటున్నావ్' అంది

'అవున్ రాధా, చెప్పేస్తాను రాధా, చెప్పేస్తాను రాధా!' అన్నాడు

రాధ వెన్నెల కురిసినట్లుగా నవ్వి—

'భలేవాడివి ఎందుకలా కలవర పడుతున్నావ్' అంది


'కలవరంకాదు రాధా! నీ ప్రక్కన కూర్చుంటే కలిగే గగుర్పాటు

'అవున్ రాధా! నిన్ను ప్రేమిస్తున్నాను. నీవొడిలో తన్మయత్వంతో మరచిపోని!'

'నిరంజనం!' అంటూ సెలయేటిలో గులకరాళ్ళు దొర్లినట్లుగా నవ్వింది.

'నువ్వలా నవ్వకురాధా! నాకు దిగులుగా వుంటుంది. ప్లీజ్ వొద్దురాధా వొద్దు.





వహ్వాడు'

'నీ ప్రేమను వెల్లడించడానికి మైలు దూరం నడిపించి తీసుకొచ్చావా?

ఇదేమన్నా సినిమాలో ఔట్‌డోర్ షూటింగను కున్నావా?'

రాధ లేచి చేతులకంటుకున్న ఇసుక దులుపుకుని—

'పద నిరంజనం' అంది.

*   *   *

పరీక్ష లయిపోయినై. రాధను రెండు సార్లు కల్సుకున్నాడు నిరంజనం. ఇదివరకు రాధ ఎలా మాట్లాడేదో ఇప్పుడూ అలాగే మాట్లాడింది—ఏమీ జరగనట్లుగా, చలాకీగా, హుందాగా అందంగా.

నిరంజనం మటుకు చాలా ఇబ్బంది పడిపోయాడు.

రాధ ఏ సమాధానమూ చెప్పలేదు! సెలవుల్లో రాధకు ఉత్తరం రాద్దామనుకున్నాడు. సదానందానికి రాధ విషయం అడిగినా ఏమీబదులు చెప్పలేకపోయాడు!

నిరంజనం ఇంటికెళ్ళి పోయాడు. రాధకు ఉత్తరం రాద్దామని అనుకున్నా రాయలేకపోయాడు. ఏదోవెల్తి అతని ఉద్దేశాన్ని తినేసింది.

ఆరోజు తను రూమ్‌లో పడుకునుండగా పోస్ట్‌మాన్ రెండుకవర్లు ఇచ్చివెళ్ళాడు. ఒకటి రాధదగ్గర నుంచి!

నిరంజనం చించి చూశాడు.

క్షణంపాటు ప్రాన్పడిపోయాడు.

అది రాధ పెళ్ళి తాలూకు శుభలేఖ! వరుడు సదానందం!

నిరంజనం ఆత్రంగా రెండోకవరు చించి చదివాడు.

నిరంజనం!

'ఇది నాపెళ్ళిపిలుపు. రాధ నాకాబోతున్న భార్య.

రెండు సంవత్సరాల క్రితమే మేమిద్దరం పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం.

రాధనుగురించి చాలా రకాలైన కథలున్నాయని నాకూతెలుసు. ఆమెంటే నాకెప్పుడూ అనుమానంలేదు. అయినా, ఒక్కోసారి వాళ్ళూవీళ్ళూ రాధనుగురించి చెప్పుకుంటూ వుండగా విని అనుమానించవలసి వచ్చేది.

కాని ఎప్పటికప్పుడు రాధ నాకన్ని విషయాలూ చెప్తుండేది. నీ విషయంలో రాధ తన నిర్ణయాన్ని మార్చుకుంటుందను కున్నాను. నువ్వు అందగాడివి, ఆస్తిపరుడివి. కోరిన సుఖాలన్నీ నీనుంచామెకు లభ్యంకాగలవు.

నువ్వు ప్రేమించినట్లు చెప్పిన రాధ నిన్ను కాదంది.

ఇంత నిర్మలమైన రాధను ఎలా వొదులుకోగలను? రాధ నిన్ను తప్పకుండా పెళ్ళికి రమ్మంది. నీకు శుభలేఖకూడా పంపుతానంది.

నిరంజనం! మనం స్నేహితులం. ఈ ఒక్క సంఘటనతో మనస్నేహం తెగిపోవడం నేను భరించలేను. నిజం నిరంజనం! మనస్సులో ఏమీ పెట్టుకోకు ఒక విధంగా నేను మిత్రద్రోహిని కాదనను. ఈవిషయం నీకు ముందే చెప్పివుంటే ఇలా జరిగేది కాదేమో.

మా పెళ్ళికివచ్చి మమ్మల్ని ఆశీర్వదించు.

నీ

సదానందం.

నిరంజనం ఆ ఉత్తరం శుభలేఖా ఒకే కవర్లోపెట్టి వేదాంతిలా నవ్వుకున్నాడు!



■ ఒకప్పుడు దక్షిణదేశపురాజు పది వేల సైన్యంతో మల్లన్నమంత్రి రాజ్యంమీద దండయాత్రకు బయల్దేరాడు. దక్షిణదేశపు సైన్యం యింక రెండురోజుల్లో తమ కోటను ముట్టడించబోతున్నదని గూఢచారులు మల్లన్నమంత్రికి తెలియజేశారు.

మల్లన్నమంత్రి సైన్యం అప్పుడు యుద్ధానికి సిద్ధంగా లేదు అందుచేత 'దక్షిణదేశపు సైన్యాన్ని ఓడించడం చాలా కష్టం' అని అందరూ అనుకొన్నారు. మల్లన్నమంత్రి వెంటనే రెండువందలమంది సైనికులను ఉత్తరదేశంవైపు పంపించాడు. మల్లన్నమంత్రి యెందుకు అలాగ చేశాడో రాజుకుగాని సైన్యాధిపతికిగాని అర్థం కాలేదు.

ఇంతలో దక్షిణదేశపు సైన్యం మల్లన్నమంత్రికోటను ముట్టడించింది. యుద్ధం జరుగుతూంది. రెండు రోజులుపోయిన తరువాత దక్షిణదేశపు సైనికులకు ఒక గూఢచారి చిక్కాడు. ఆ గూఢచారి రాత్రిపూట కోటలో ప్రవేశించడానికి - ప్రయత్నిస్తుండగా, దక్షిణదేశపు సైనికులు అతనిని బంధించి తమ రాజువద్దకు తీసికొని వచ్చారు.

ఆ గూఢచారిని సోదాచేయగా అతని వద్ద ఒక ఉత్తరం దొరికింది. ఉత్తరదేశపురాజు మల్లన్నమంత్రికి ఆయుధాలను పంపిస్తున్నట్లుగా ఆ ఉత్తరంలో ఉంది. ఆయుధాలను తీసికొనివస్తున్న బళ్లు, మల్లన్నమంత్రి రాజ్యానికి ఉత్తరంగా ఉన్న అడవిలోనికి రాబోతున్నట్లుగా ఆ ఉత్తరంలో వివరించబడింది.

మల్లన్నమంత్రికి ఆ యుధాలు లభించినట్లయితే కోటను పట్టుకొనడం సాధ్యంకాదు. అందుచేత ఆయుధాలను తామే ముందుగా స్వాధీనం చేసికొనడం మంచిదని దక్షిణదేశపురాజు అనుకొన్నాడు. వెంటనే తన సైనికుల్లో సగం మందిని ఉత్తరప్రాంతపు అడవిలో రహస్యంగా ప్రవేశించవలసినదిగా దక్షిణదేశపురాజు ఆజ్ఞాపించాడు.

దక్షిణదేశపు సైనికులు రహస్యంగా ఉత్తరప్రాంతపు అడవిలో ప్రవేశించారు. ఆ సైనికులు చెట్లచాటున దాగుకొని ఆయుధాల బళ్లకోసం యెదురుచూస్తున్నారు.

ఇంతలో ఆకస్మికంగా ఆ అడవిలో మంటలు బయల్దేరాయి 'ఇదంతా మల్లన్నమంత్రి వ్యూహమే'నని దక్షిణదేశపు సైనికులు గ్రహించేలోపున మల్లన్నమంత్రి సైనికులు అడవికి అన్నివైపులా నిప్పుముట్టించివేశారు. దక్షిణదేశపు సైనికులు ఆ మంటల్లోనుంచి తప్పించుకొనలేక పోయారు.

ఈ వర్తమానం తెలియగానే దక్షిణదేశపురాజు మిగిలిన సైన్యంతో తన దేశానికి పారిపోయాడు ●



కె.రామలక్ష్మి

''మేం చిన్నవెూ, చితకవెూ ఉన్నవాళ్లమే కాదనను ఇప్పటికి పెళ్ళయి రెండుసంవత్సరాలలా, ఇద్దరు పిల్లలూను నాకీ రేటున బెంగగా ఉండడంలో ఆశ్చర్యం ఏముంది?'' అంటూ స్వప్న ప్రపంచంలోంచి నేలమీద కాలూనిన ఇల్లాలు వాపోవడంలో ఆశ్చర్యం లేదు ''నేను కుటుంబ నియంత్రణ గురించిఎత్తితే చాలు, 'ఎంతబరితెగించిందో'అన్నట్లు చూస్తారు పోనీ అని చదువుకోనివారనుకోకండి ఉన్నతవిద్యలు ముగించి ఉద్యోగం చేస్తున్నవారే కాని యీ విషయం తప్పించి యింకే విషయమైనా చెప్పు అంటారు నాకీ బెంగతో బుర్రపాడై పోతూంది నాకుసంసారం పిల్లలూ ఉండాలనే ఉంటుంది కాని కొన్నాళ్లు కొంచెం ఎడంగా ఉండాలనీ, పిల్లలు పిశాచాల్లా కాకుండా ముద్దుగా తోచాలనీ అనిపిస్తుంది ఎంతో చెప్పి చూశాను కాని గోడకేసి తలకొట్టుకున్నట్టే — నాకు నమ్మకం లేదు అంటారు ''అంటూ వాపోయింది ''అది వారి తత్వం అని పూరుకుంటే ఎలాగ?'' అంటూ ప్రశ్నిస్తుంది

ఈ సమస్య విషచక్రం లాంటిది దాన్ని ఎక్కడో అక్కడ నరికితే తప్పించి చక్రభ్రమణం ఆగదు పిల్లలు తక్కువగా ఉంటే కుటుంబం హాయిగా ఉంటుంది చిన్న కుటుంబం ఉంటే జీవనప్రమాణం ఉన్నతంగా ఉంటుంది జీవన ప్రమాణం ఉన్నతం కావాలంటే కుటుంబం పరిమితంగా ఉండాలి కుటుంబం పరిమితంగా ఉండాలంటే ఇంక దానికి అంతెక్కడ—అందుకే ఈ సమస్య విషచక్ర భ్రమణం లాంటిది—అన్నాను


సమస్యను చర్చించడానికికూడా సుముఖంగాలేని భర్త ఎప్పటికేనా మనస్సు మార్చుకుంటాడని నమ్మకం ఏమిటి? అందులోనూ ఈ సమస్య ఎవరిజీవితానికి అతిసన్నిహిత మైనదో కూడా గుర్తించకుండా పూరుకునే వ్యక్తి మారడం సంభవమా? పైగా అటువంటి వ్యక్తి తన వూహాపోహలవల్ల సంక్షోభించే నిజపరిణామాలను గురించి ఆలోచిస్తాడా అని!

అసంఖ్యాకమైన కాన్పులవల్ల తన గృహిణి ఆరోగ్యం డొల్ల అయిపోతుందన్నది వూహామాత్రంగానైనా ఆలోచించని పెద్దమనిషి ఆర్థికమైన ఇబ్బందులుంటాయని ఆలోచిస్తాడా? కల్ల

జీవిత గమనానికి ప్రాతిపదికలనదగ్గ నిర్ణయాలపై ఏకీభావం లేకుంటే ఆ సంసారాలు ఇతరత్రా స్వర్గ తుల్యమైనటు కనిపించినా అంతర్వాహికంగా నరకం అనుభవిస్తూ ఉండిఉంటాయనడం ఏమంత సత్యదూరం కాదు


ఎంతమంది పిల్లలుంటేనేం? 'హో రొట్టె రెండుకు బదులు పది ముక్కలు చేసుకు తిందాం'అనే మెట్టవేదాంతం— సాంకోపాంజా టోపీల కథలాగా ఉంటుందేగాని అర్థం ఉండదు తలకు సరిపడే టోపీ కావాలా? లేకుంటే టోపీలు ఎన్నయితేఅన్నె కావాలా? అన్నది నిర్ణయించుకోవాలి తలకిసరిపడే రెండు టోపీలైనా చాలు, బొటనవేలుకి సరిపడే పాతిక టోపీలకంటే అవునా? పిల్లలవిషయంలోనూ లంతే—ఇద్దరు ముగ్గురు పిల్లలకి సవ్యంగా అన్నీ సమకూర్చడం మేలు—వో పది మందిని అర్థఆకలిగా అర్థనగ్నంగా పెంచిపోషించేకంటే కాదంటారా?

మానవతాదృష్ట్యా చూసినాసరే—ఇష్టంలేకుండా పిల్లలనికనే అవస్థ ఏ స్త్రీకీ ఉండకూడదు అది సహించకూడదు అందుకే పురుషులకంటే స్త్రీలే పరిమిత కుటుంబాల ఎడ్ల ఎక్కువ శ్రద్ధ వహించాలనడం 'వారిష్టంలేదు' అంటూ సిగ్గుపడి నరకానికి దగ్గరదారి వెతుక్కునేకంటే, 'నేనే ఏదైనా చేయాలి— అప్పుడిద్దరికీ బాధలేదన్న ధైర్యాన్ని స్త్రీ తెచ్చుకుని—జీవితపధాన్ని నిర్ణయించుకోవాలి?'పెట్టి పోషించే వాణ్ణి నేనుండగా?'అని భర్తగారు ఎంత బోర విరుచుకు తిరిగినా 'కనిపెంచడానికి నాకు వోపిక వద్దా?' అని అడగ్గలిగిననాడు— సంసారాలు మూడు పూవులు ఆరుకాయలుగా ఉంటాయి




Jayadev


కాలేజి


ఇంత పొడుగు జడ వుంటేనే సరదా— వెనక బాయిస్‌కి అందేలా వుండాలి !!
కాలేజీలో వొద్దన్నా జేర్పించావు కదా నాన్నా- ఇప్పుడు ఆశీర్వదించను పొమ్మంటావేలా నాన్నా ??
అతను నిన్ను కేవలం ప్రేమించడానికే మాత్రమే అనుమతించి వుండాల్సింది నువ్వు— ప్చ్
నీ హృదయంలో నాకో చిన్న చోటివ్వవా సుశీలా!
ఇలా అడిగిన వాళ్ళకల్లా ఇవ్వనని నేనెప్పుడో అన్నాను రమేష్

జూలియటూలు



** ఈ కార్టూను కాలేజి రోమియోలకు అంకితం **



"వాడి'షేప్' మార్చేశానురా!"— పబ్లిక్ ప్రాసిక్యూటరుగారి పిల్లలురోజూ బడికి ఆ దారినెవెళ్తుంటారు మరి అది వాళ్లనాన్నగారి ఉద్యోగప్రభావమో, యేమోగాని వాళ్లు మాట్లాడుకునే మాటలెప్పుడూ అట్లాగే ఉంటాయి పిల్లలు నలుగురూ ఒకే పోలిక అంతాసైజు వారీగా ఒకేరకంచొక్కాలూ లాగులూ వేసుకుని వెళ్తుంటారు

ఆషేప్ మార్చాలన్న కుర్రవాణ్ని ఆరోజున పిలిచి నీ పేరేమిటంటే 'గాంధి'—అన్నాడతను గాంధిగారుకూడా దేశంయొక్క 'షేప్' మార్చాలని ప్రయత్నించాడు కానీ—

శనివారం సాయంత్రం— బాగా చీకటి పడ్డది— భట్ హోటల్ వెనుక సందుగుండా వెళ్తుంటే—అది సానివాడ— ఎవరో తలుపు కొడుతున్నారు, పేరున పిలుస్తున్నారు 'ఫో! పోనీకాదు, ఫో'—మంటున్నది శరీరాన్ని అమ్మకానికి సిద్ధం చేసిన ఒక పడతి ఆ బజారుగుండానే ఒకరోజు సాయంత్రం—సుమారు నాల్గుగంటలవేళ— వెళ్తుంటే— ఒక తీయని గొంతు— ఆ బజారులో అంతతీయని గొంతు ఎందుకున్నదో?—'అబ్బాయ్' అని పిలిచింది గొంతు తీయగాఉన్నా పిలుపసహ్యంగా ఉన్నది దూరంగా పరుగెత్తాలనిపించింది బెదురుగాపోతుంటే మరొకతె యెవరో— మల్లెపూలు మాలగా గుచ్చుకుంటున్నది నావైపు చూసిందో ఏమో, పూలు క్రిందపారబోసుకున్నది 'నిన్ను చూస్తుంటే పూలు కిందపోయినయబ్బాయ్!' అన్నది ఆ వయ్యారం చీదర కలిగించింది కాని ఆ పలుకుల్లో యేదో శృంగారం వినిపించింది అనవచ్చో అనకూడదో తెలియకుండానే, అయ్యో! పాపం—అని ఒకపావలా ఆమె దగ్గరకు విసరివేసి పరుగెత్తాడు తాను వళ్లంతా చెమట పోసింది. ఆనాటి ఆ సంఘటన మనసులో చాలాకాలం నిలిచింది దానిని గురించి యేదో ఆలోచన! అది రూపంలేని ఒక భావంలా మాత్రమే నిలిచిపోయింది

శివాలం వారి వీధిచివర— రోడ్డుకానుకుని— ఒక ప్రక్క వర్కుషాపులో మిషనుల రణగొణధ్వని— మరొకప్రక్క— వీధికుళాయివద్ద గోల— అటు ప్రక్క మేదరపని వాళ్లసందడి— ఇటుప్రక్కయిల్లు —అయింటి నానుకుని ప్రవహిస్తున్న మురికి కాలువ — ఆయింటిలో నిండునెలలతో ఒక నెలత—ఆమె శరీరాన్ని కప్పలేకపోతున్న ఆ చినుగుల చీర— అసుర సంధ్యవేళ—ఆమె భర్త తప్పత్రాగివచ్చాడు— ఒళ్లు తెలియడంలేదు వాల్చిఉన్న మంచం మీదకు వాలాడతను ఒంటిమీద బట్ట—పట్టు తప్పిన అంగకాలు మాదిరిగా ఉన్నది ఆబట్టను సవరిస్తూ ఇల్లాలు భర్తనడుగుతున్నది— 'డబ్బులెక్కడియ్?'—అని పాపం!

శేషగిరి సందులు గొందులు తిరిగి పోతున్నాడు. అతడు సరదాగా స్నేహితుల వెంటవెళ్లి 'బార్'లో కొద్దిగా మద్యం పుచ్చుకున్నాడు ఆ స్నేహితులు అక్కడిదాకావచ్చి లతని వదలి వెళ్లిపోయారు పోతూ పోతూ 'యేం ఫరవాలే'దన్నట్లు లీలగా బుజం వంచి

నవ్వి వెళ్లిపోయారు మనిషి మానసికంగా బల హీనుడు అందువల్ల క్రమంగా పట్టుతప్పుతున్న తన శరీరాన్ని గురించి వాళ్లకు చెప్పడానికి సిగ్గు పడ్డాడతను

అతనలా దారిన తూలుతూ వెళ్తున్నాడు పూర్తిగా అవశంకాని స్థితి మరపు క్రమ్ముక వస్తున్నది కళ్లు మూతలు పడుతున్నాయి శక్తినంతాకూడగట్టుకుని, తప్పుచేసిన వానిలా, తలవంచుకుని పోతున్నాడతడు అతని మనోఫలకంమీద యేవో చెరిగిపోని అనుభూతులు చిత్రాల్లా కదిలిపోతున్నాయి జీవితమంతా అనుభూతుల మయం మనిషి ననుసరించి ఆ అనుభూతులు అతని జీవితంలో నిలుస్తాయి, ఆలంబనాన్ననుసరించి తీగె ప్రాకినట్లు.

పార్వతీపురంలో స్వాములవారు వసంత నవ రాత్రులు శారదాపూజ నిర్వహిస్తున్నారు ఆరోజు ఆదివారంకావడం వల్ల చాలామంది వచ్చారక్కడకు స్వామివారు తదేక నిష్ఠతో పూజాదికం కావిస్తున్నారు ఇద్దరు వ్యాపారస్తులు స్వామివారి పూజను గురించి మాట్లాడుకుంటున్నారు అందులో లావుగాపొట్టిగా ఉన్న అతనంటున్నాడు— బేరం బాగా ఉంటే మనం కదలకుండా యెట్లా కూర్చుంటామో స్వామివారట్లా కూర్చున్నారు!!'

నవ్వు వచ్చింది అవతల మేడమీద బాలస్వామి వారున్నారు చాలామంది అక్కడకు కూడా వెళ్లి వస్తున్నారు ఆస్వామివారిముఖాన యెప్పుడూ పసి నవ్వులు వెలుగుతుంటాయి ఎవరో ఒక కుటుంబిని స్వామివారికి కాషాయ వస్త్రాలు, భిక్షా తీసికొని వచ్చింది స్వామివారవి గ్రహించి అనుగ్రహించారు ఆమె స్వామివారిని ఆ శాటిని ధరించవలసినదిగా కోరింది వెంటనే వారు శాటిని భుజాలపై కప్పుకున్నారు అదిచూసి ఆమె—వో!— ఆ స్థితి వర్ణనాతీతము ఆమె కనులనుండి ఆనంద్రాశువులు! ఆమె ఆత్మ మాటలాడుతున్నది కాబోలు—ఆ పెదవులు వణకుతున్నవి ఆ వణకుతున్న పెదవులనుండి శాంత వాహినివలె ఆనందం— అది ఒక దివ్యమైన సన్నివేశం! అది దివ్యమైన వేళ! నియతిలేని కాలానికి నియతమైన దివ్యత్వం అది చైతన్యం—అది ఆనందం!

అతనికేదో ఒక భయంకర తరంగం గట్టిగా వచ్చి తగిలినట్లైంది కానీ అతని మానసిక స్థితి మృత్యుస్థితి సమీపంలో ఉన్నది ఇది 'ఇది'యని విచికిత్స చేయలేని పరిస్థితి

చంద్రుడు కొత్త కాపురాన్ని సర్దుకుంటున్నాడు అప్పుడే గృహప్రవేశం చేసినట్లు చుక్కలు బడలికగా కూర్చున్నాయి మసకచీకటి— యిరుకు సందు ఆ సందు చివరనే శేషగిరి యిల్లు—పెద్ద మేడ!

ఎవరో పిలిచారతన్ని అతని పరిస్థితి వాళ్లకు తెలియదు

డబ్బుదాచిన యినపెట్టెలా ఉన్నదామేడ డబ్బు లేని యినప్పెట్టెల్లాంటి కొన్ని కుటుంబాలందులో కాపురముంటున్నాయి

ఇంటికి చేరామన్న ధైర్యం అతనికి కొంతశక్తి నిచ్చింది ఆశక్తితో నిర్భయంగా అతడు మేడ యెక్కాడు గదిలోకి వెళ్లి వాల్చిఉన్న మంచం మీద వాలాడు.

వంటమనిషికి మాట్లాడే ధైర్యం లేదు హాస్పిటలు నుండి అపర్ణయింకా రాలేదు ఆమె అట్లాగే వసారాలో గోడకానుకుని కూర్చుండి కునికిపాట్లు పడుతున్నది

అపర్ణ అప్పుడే వచ్చింది ఇల్లు మత్తుమందు పుచ్చుకున్న రోగిలా ఉంది భర్తనులేపడానికి మనస్కరించలేదామెకు పైగా నిద్ర చెడగొట్టావంటారు అంతచదువుకుని శేషగిరి నిర్వ్యాపారి నిర్వ్యవసాయుడు తరగని ఆస్తి ఉన్నది క్లబ్బులు, సినిమాలు, స్నేహితులు—యివి అతనికి కాలక్షేపాలు

వంటమనిషిని లేపి, స్నానం చేసి—భోజనానికి కూర్చునేముందు మళ్లీ ఒకసారి భర్తగదిలోకి వెళ్లిందపర్ణ

నిస్సంగునివలె, నిర్లిప్తునివలె ఆయన నిద్రలో ఉన్నారు అపర్ణ నిట్టూర్చింది వెళ్ళి భోజనం ముగించుకునివచ్చి, గదిలో లైటువేసి—యేదో పుస్తకం చూస్తూ కూర్చున్నది

అతనికి మెలకువ రాలేదు

మంచంమీద ప్రక్క వాల్చలేదు చివరకి దిండైనాలేదు ఇంత అలసట యేమిటోనను కున్నది అపర్ణ

దిండు తెచ్చి తలక్రింద అమర్చింది

ఆయనకు మెలుకువ రావేదు వంటమనిషివెళ్లి పోయింది

అతని ప్రక్కన ఒత్తిగిలి పండుకున్నది అపర్ణ అతని ముఖాన్ని తనవైపుకు త్రిప్పుకున్నది ఏదో ఒక వింత వాసన గుప్పున తగిలింది ఆవాసనను గుర్తుపట్టేందుకు ఆమెకు యెంతో సేపు పట్టలేదు

గదిలో లైటు ఆరిపోయింది

* * *

'ఏమండీ పరధ్యానంగా ఉన్నారేం?'

అపర్ణకా పిలుపు వినిపించలేదు

సంధ్యవేళ వింత వెలుగులు ఆసుపత్రికిరంగులు వేస్తున్నవి

కృష్ణమోహన్ మళ్లీ పిలిచాడు.

"ఊ——"

"నేను బయటకు వెళ్తున్నాను కాస్త వార్డు చూస్తుంటారుగా!"

"ఆ——" ఆయన వెళిపోయాడు

రోగం లాంటి చీకటి ఆసుపత్రి నరాలకెక్కుతున్నది

అవుషధాల దీపాలను వెలిగిస్తున్నారు నర్సులు అలిసిపోయినట్లున్నయ్ ఆలైట్లు

"సిస్టర్! నాకు మందియ్యలేదేం?"

"'ఊ ! నీకు మందియ్యలా? బలేవాడివే—అరవకుండా పడుకో!"

"సిస్టర్! ఈవారం సీరియల్ చాలా బాగా ఉంది"

"ఇంకా చదవలేదు"

"సిస్టర్! కాస్త బయటకు వెళ్లివస్తాను."

"అసిస్టెంటున్నారు చెప్పి వెళ్లండి"

"సిస్టర్! కాస్త అటు వెళ్లివస్తాను"

"త్వరగా రావాలి!"

"ఊ ఊఁ ఊ ఊఁ ......"

"ఊరుకో రామయ్యా, యేడవకూడా నిజు మాటలు వస్తయ్‌తే!"

....

"అమ్మా! ఇక అంతావెళ్లిపోవాలి! సుబ్బయ్యా! అందరినీ బయటకు పంపించేయ్"

"మాడమ్! నెం 12 బెడ్— ఇంజెక్షన్‌యివ్వాలి ఇస్తారా?" తననుద్దేశించిన ఆపిలుపులు అపర్ణకు వినిపించలేదు

నర్సు దగ్గరకు వచ్చి మళ్లీ అడిగింది.

"ఆ—!"

నర్సు విసుకున్నది యాంత్రికంగా వెళ్ళి ఇంజెక్షన్ యిచ్చి వచ్చిందపర్ణ

"డాక్టర్! నెం 9 కి ఆక్సిజన్ యివ్వమంటారా?"

బాగా చీకటి పడింది

అపర్ణమనస్సు ఆలోచనలతో బాగా అలసిపోయింది

తనవివాహం నిశ్చయమైనప్పుడు నిజంగా తానెంతో అదృష్టవంతురాలననుకున్నది తనకుకావలసిన తోడు, తనకు లేని కలిమి, తను పొందగలనను కోని సుఖం—అన్నీ తనకు కరతలామలకములుగా కనుపించినవి

'సంపెగ బోలు నీ స్వాంతమ్ము గురితించి షట్పద దూరమ్ము సాగగలను'—అని సీతాదేవి అన్నట్లు తను మెడిసిన్ చదివినన్నాళ్లు తనకోసం యెన్నో నియమాలను పాటించారు ఒక్కొక్కసారి తను అనుకొనేది— తనలో దురహంకారము ప్రబలుతున్నదేమోనని మరి తానెంత? తనకు సమాన ప్రతిపత్తి నొసగి, తన నింటికి యజమానురాలిని చేసి, తను ఊహించని తను కోరలేని అంతస్తులను నిర్మించారు ఆ అంతస్తులను తేలికగా అధిగమించింది తాను

అలిసిపోయిన ఆమె కుర్చీలో అలాగే నిదుర కొదిగింది

నర్సులామెను చూసి ముఖాలు చూసుకున్నారు

* * *

శేషగిరి అపర్ణకోసం హాస్పిటల్‌కు వచ్చాడు.

మధ్యాహ్నం రెండు గంటలవుతుంది

నర్సులు తమ తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు.

వార్డునానుకొని ఉన్న ఆఫీసురూములో కృష్ణమోహను, అపర్ణ ఉన్నారు వాళ్లేవో సరదా కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు మూడవ అంతస్తు కావడాన బాగా గాలి వస్తున్నది.

శేషగిరి ఆఫీసు గదివైపు నడిచాడు

కుర్చీలో కూర్చుని ఉన్నది అపర్ణ కుర్చీచేతుల మీద చేతులుంచి కృష్ణమోహన్ కబుర్లు చెప్తున్నాడు

అపర్ణను పిలిచాడు శేషగిరి ఆమె వెంటనే బయటకు వచ్చింది ఆమెతోబాటు కృష్ణమోహన్ బయటికి వచ్చి శేషగిరిని విష్ చేసి లోపలకి వెళ్లిపోయాడు

'ఏమిటి?'

"ఇవిగో యింటితాళం చేతులు నేను స్నేహితులతో శ్రీశైలం వెళ్తున్నాను".

ప్రాకని తీగ

"అదేమిటి? ఇంతహఠాత్ప్రయాణం?"

"ఏదో వాళ్ళు బయలుదేరుతున్నారు నాకుకూడా వెళ్దామని పించింది"

"నేను కూడా వస్తాను. శ్రీశైలం చూడలేదు"

"రాగలిగితే నాకేమీ అభ్యంతరంలేదు కాని నీ వొక్కదానివే అయిపోతావు వాళ్ల ఆడ వాళ్లెవరూ రావడంలేదు."

అతని కళ్లలోనికి చూసింది అపర్ణ

ఏదో లోలత్వం, మరేదో పట్టరానితనం— తన గుండె లింకా కొట్టుకుంటూనే ఉన్నాయి హాస్పిటల్లో వీళ్లంతా అతి చనువుగా మెలుగుతుంటారు తను యిందాక కుర్చీలో కూర్చున్నప్పటి పరిస్థితి చూసి ఆయనే మనుకున్నారో?

ఆరిపోయినట్లుండే ఆమె కన్నులు ఒక్కసారిగా ఆర్ద్రములైనవి

అతడు నవ్వాడు పట్టుకున్న చేతిని గట్టిగా నొక్కింది అపర్ణ యేదో జారిపోతున్న వస్తువును గట్టిగా పట్టుకున్నట్లు

"మరి వెళ్లిరానా?"

"మీ యిష్టం"

"ఎల్లుండి పొటికి వచ్చేస్తాను శాస్త్రి కారులో వెళ్తున్నాం."

"మీ యిష్టం"

"అమ్మ వారికేం చెప్పమంటావు?"

"గుడికి వెళ్తారా?"

శేషగిరి తీక్షణంగా చూశాడామె వైపు ఆమె నవ్వింది.

"బట్టలేం తీసుకువెళ్తున్నారు?"

"నే నిట్లాగే వెళ్తున్నాను వాళ్లేవో తెస్తార్లే అవి సరిపెట్టుకుంటాను"

"మీరు మరీ యిట్లా అయిపోతున్నారే?"

"ఏం?"

"ఇట్లా నిల్చుని యెంతసేపు మాట్లాడుకుంటాంగాని ఇంటికి వెళ్దాం పదండి!"

"నీవు డాక్టరు వన్న సంగతి మర్చిపోతున్నావు!"

"అంటే?"—కృష్ణమోహనుకు చెప్పి అపర్ణ బయటకు వచ్చింది

"శ్రీశైలం దేవుణ్ణి చూడడానికేనా మీరు వెళ్తున్నది?"— సూట్‌కేసులో బట్టలు సర్దుతూ అడిగిందామె చేపలు నీళ్లలో ఈదినట్లుగా ఆమె కళ్ళు కదలినవి

"అంటే నీ ఉద్దేశ్యం?"

"వేరే యేమీలేదు"

"నీ అనుమానమేమిటో చెప్పరాదూ! డాక్టరు గదా! రోగికి వైద్యం పెట్టడానికి కూడా యిలాగే మొగమాట పడతావా?"

"మీరు చేసిన డాక్టరుని అయినా మాటి మాటికి 'డాక్టరువి, నీవు డాక్టరువి!' అని హెచ్చరిక చేస్తుంటారెందుకు? అది నాకు చాలా కష్టంగా ఉంటుంది. పైగా"

"పైగా.? అదేమిటపర్ణా? నీవు మాటకు మాట అంటుంటే నాకదేదో హాయిగా ఉంటుంది. అందుకని ఊరికే మాటలు పెంచుతాను తప్ప మరేమీ లేదు నీవు వేరే యేమీ అనుకోకు! మరి యీరోగికి పథ్యమేమిటో చెప్పావు కాదు?"

"మీరు మొన్న శనివారంనాడు"

ఆమె నోటిని చేతితో మూసి గట్టిగా కౌగిలించుకున్నా డతడు

సగము సడలిన కౌగిలి! తదనుభూతి పారవశ్యాని కెగ్రబాకుతున్న రెండు కన్నుల చూపులు—ఆ అల జడికి వణకుతున్న రెండు పెదవులు— ఎగసి పడుతున్న వక్షోజాలు ఒకానొక వ్యవస్థను దాటి ఒయటకు రాలేని ఒక విచిత్ర ప్రకృతి! దానిని 'భీతి' అనీ, 'అబలత్వ'మనీ మరేమో అనీ— ఎవడెన్ని పేరుల హేళన చేసి మార్చ ప్రయత్నించినా, మారని, మారకూడని మనోహర ప్రవృత్తి అది సృష్టి అందం, ఆనందం

"ఇప్పుడు వాళ్ళు రావాలి!"

తనను తాను సంబాళించుకున్న దపర్ణ.

"వెళ్లిరండి!"

"తిరిగి వచ్చేటప్పుడు మీ వాళ్ల యింటికి వెళ్లిరమ్మంటావా?"

"మీ యిష్టం! వీళ్లందరితోనూ వెళ్తారా?"

"భోజనాలకేమీ వెళ్లంలే!"

"భోజనాలకని కాదు అయినా ఆమాత్రం పెట్టలేక పోరు"

"మరి?"

"ఏమో? మీ స్నేహితులంటే నాకు గౌరవం తగ్గిపోతున్నది"

"అబ్బే! అది మర్చిపో అపర్ణా!"

"మర్చిపో గలగాలి!"

పల్లానికి పారే నీటిలా ఆక్షణంలో ఆతని మనస్సు పశ్చాత్తాపాభిముఖమైంది

"మరి మామయ్యగారి ఉత్తరం సంగతేం చేశారు? ఇక యిప్పుడిప్పుడే మామయ్యగారి దగ్గరకు వెళ్లి వచ్చే ప్రయత్నం యేమీలేదా? వెళ్తా వెళ్తా నంటున్నారు తప్ప రోజులు గడిచి పోతున్నాయి"— సంభాషణ మార్చ డానికి ప్రయత్నించిందామె

"సెలవు పెట్టి నీవటు వెళ్లరాదూ? అమ్మ కూడా రావడం లేదెందుకోమరి"— భయపడిన వాడు మాట్లాడినట్లుగా ఉంది

"బాగుంది నేను వెళ్లడం మీరు వెళ్లడం ఒక్కటేనా?"

బయట కారు హారన్ వినిపించింది

"సరే, వెళ్లొస్తాను, జాగ్రత్త!"

* * *

కోర్టు! పెద్దగా జనమేమీ లేరు శేషగిరి ముఖాన నెత్తురు చుక్కలేదు బోనులో నిలుచుని ఉన్నాడతడు అలడు కోర్టు వారికి సంజాయిషి చెప్పుకుంటున్నాడు

"జీవితంలో నిజమైన విషాదం కోర్టులో కనుపిస్తుం దన్నాడు అలెగ్జాండర్ డ్యూమాస్. నేను నా విషాదాన్ని మీ ముందు వెడల గ్రక్కుతాను

"నేను బాగానే చదువుకున్నాను. నాకు తలిదండ్రులు సంపాయించిన ఆస్తి చాలా ఉన్నది,

ఇప్పుడు దొరకుతాయి

ప్రొటీన్‌తో పోషకవంతంగా చేయబడిన

బ్రిటానియా గ్లూకోజ్ మిల్క్ బిస్కట్లు



కేవలము

బ్రిటానియా గ్లూకోజ్ మిల్క్ బిస్కట్లలోనే

శక్తికోసం అదనపు ప్రోటీన్లు వుంటాయి. అవి శ్రేష్ఠమైన గోధుమ, పంచదార, గ్లూకోజ్, పాలు మరియు అదనపు విటమిన్లు చేర్చి చేయబడుచున్నవి.

బ్రిటానియా
గ్లూకోజ్
మిల్క్ బిస్కట్లు

వేను వేరే సంపాదించనక్కరలేని అవసరం లేనందున యేమీ ఉద్యోగం చేయడం లేదు. అపర్ణను నేను ప్రేమించి పెళ్లి చేసుకున్నాను ఆమె బీదకుటుంబంలో పుట్టింది హైస్కూల్లో చదువుకొనే రోజుల్లో ఆమెకు నా ప్రేమను వెల్లడించాను అందరు ఆడపిల్లలవలెగాక ఆమె యేదో నిరాశను, దైన్యాన్ని వెల్లడించింది కానీ నే నామెను పెండ్లి చేసుకోవాలను కున్నాను ఇందులో దురుద్దేశ్యమేమీ లేదు అతి బీదతనంలో పరమదైన్య స్థితిలో ఉన్న ఒక స్త్రీని చేరదీసి ఆమెకు భోగ భాగ్యాలను సమకూరిస్తే నాతోబాటు ఆమె జీవితం కూడా సుఖమయమవుతుంది అంతేకాదు, ఆమెలో కలిగే మానసిక పరివర్తన, ఆమె వ్యక్తిత్వంలో వచ్చే మార్పు— ఇవి చూడడానికి వింతగా ఉంటాయి మీదుమిక్కిలి నాకు ఆమె మీద స్త్రీ పై పురుషుని కుండే ప్రేమకూడా ఉన్నది నా కోరిక ఫలించింది అపర్ణతో నా వివాహం జరిగింది.

"శోభనం నాటి రాత్రి— దంపతులుగా జీవిత ద్వారంలోనికి అడుగిడుతున్న ప్రథమవేళ అది

ప్రైకింతిగె

తెల్లని గ్లాస్కో చీర, పచ్చని వెడల్పాటి అంచు ఆ అంచుమీద వెన్నెల రాత్రి అడవి— అందులో లేళ్లు పరుగిడుతున్నవి జాకెట్టు కూడ గ్లాస్గోదే! నల్లని అంచు— ఆ చీకటిలో నవ్వుతున్నచంద్రుడు

"అపర్ణా! నిన్ను పట్టుదలతో పెండ్లి చేసుకున్నానని బాధపడుతున్నావా?" అని అడిగాను లేదన్నట్లుగా తల వూపింది 'తల వూపడం కాదు, మాటలతో చెప్పు!'— అని అడిగితే 'బాధపడ డ మెందుకు యింతటి అదృష్టం లభించినప్పుడు?'— అన్నది 'నీ కోరిక లేమిటి? ఆశలేమిటి? ఆశయా లేమిటి? ఇంకా చదువుకోవాలని ఉందా?'— ఏమేమిటో అడిగాను 'ఎట్లాగూ తీరదని తెలిసిన కోరిక— మెడిసిన్ చదువుకోవాలన్న కోరిక ఉన్న'దని చెప్పింది 'మరి యీ వెన్నెల! యీలేళ్ళు— వీటి సంగతేమిట'న్నాను ఆమె చిరునవ్వు మవునం వహించింది.

"అపర్ణ మెడిసిన్ చదివింది ఆమెను నా తండ్రులుగాని ఆమె తలిదండ్రులుగాని యెవ్వరూ అభ్యంతరం చెప్పలేదు ఆమె డాక్టరైంది ప్రైవేటుగా డిస్పెన్సరీ పెట్టమని ప్రోత్సహించాను. 'చాల్లెండి! ఎవరో మునీశ్వరుడు పిల్లిని పెంచిన కథ చెప్తారు చూడండి అట్లా అవుతుంది ఆ బాదరబందీ అంతా యెవరు పడ్తారు?'—అన్నది. జనరల్ హాస్పిటల్‌లో అసిస్టెంటుగా చేరింది

"ఇంత అయినా ఆమెలో పెద్ద మార్పేమీ రాలేదు ఆ భీతి, కాతరత్వమూ, అబలహీనత పోలేదు. తను యేదో నానుండి దూరమవుతున్నట్లుగా బాధ పడేది

"కాలం గడిచిపోతున్నది ఇంగ్లీషులో సామెతొకటున్నది - 'సోమరిగా తిరిగే వాడిమనస్సులో దయ్యాలు పనిచేస్తుంటా'యని ఆవిధంగా నిర్వ్యాపారుడనైన నామనస్సులో విచిత్రమైన ఆలోచనలూ, కోరికలు పుడుతుండేవి మద్యం సేవించాలనీ, కారాకిల్లీనములాలని, సానియింటికి పోవాలని—యీవిధంగా ఈ ప్రకృతి నేమంటారో నాకు తెలియదు దయచేసి మీరు నవ్వవద్దు!

"ఒకసారి స్నేహితులవెంట 'బార్'కు వెళ్లి మద్యం రుచిచూశాను అది తెలిసిన అపర్ణ నన్ను చాలా రోజుల వరకు క్షమించలేదు అంతేకాదు. ఆమెకై ఆమే యెంతో ఆవేదన పొంది హింస ననుభవించింది

"నేనెంతో బాధపడ్డాను, సిగ్గుపొందాను అవును అపర్ణ నాభార్య అన్న విషయాన్ని అవతలవుంచితే ఆమె ఒకస్త్రీ—తనవారని ఉన్నవాళ్లనందరినీ వదలుకుని నన్ను నమ్ముకుని వచ్చిన ఒకవ్యక్తి. ఆవ్యక్తిముందు నేను తుచ్ఛుడ నౌతున్నాననే ఒక 'కాంప్లెక్సు'.

"అది యెన్నాళ్లో లేదు అంతా మామూలుగా మారిపోయింది ఇక్కడ నేను కవిత్వం మాట్లాడుతున్నానని మీరు భావించ వద్దు ఉన్నది ఉన్నట్లుగ చెప్పడం కవిత్వం కాదు ఇది నావేదన ఇందుకు అపర్ణ సాక్షి. కానీ అయ్యో! అపర్ణా! నేను పడుతున్న యీ హింసను చూడు!

"నీకు యెనలేని స్వాతంత్ర్యాన్నిచ్చాను ఒకగొప్ప వ్యక్తిత్వాన్ని దిద్దామని ప్రయత్నించాను మృత్యువులాంటి లేమిని నీవు మరచిపోయి కలిమిలో ఉత్సాహంగా ఉయ్యాల లూగుతావని ఆశించాను కానీ నీవు నేను కోరినంతగా మారలేదు నీలోకొంత ధైర్యం ప్రవేశించింది కలిమిని అలంకరించుకోవడం నేర్చుకున్నావు నీవు నాకు సంతోషం కలిగింది. కానీ ఆ అబలాత్వమన్నది నీలోఅంతరించలేదు.

మహీధరోక్తులు

మహీధర నళినీమోహన్‌రావు



'హేల రావణుండు కైలాసగిరి నెత్తి
శైవధనువు నెత్త జాలడాయె
ఇందులోన మోసమేమొకద్దనితోచు
హృదయవర్తి యీ మహీధరోక్తి.

"స్నేహం ఏర్పడడానికి ప్రకృతిలోకటి కావలసిన అవసరంలేదు అంతేకాదు., విచిత్రప్రకృతి కల్గినా, వారితో సహవాసం చేస్తే అనేక వింత అనుభూతిని కలిగిస్తుంది డాక్టరువైనా నీవు 'బలహీనతత్వమా! నీవు ఆడదానివి'—అని షేక్స్పియరు అన్నట్లు ఉంటుందే నాకదొక ముచ్చటగా ఉండేది కానీ, కానీ,——అయ్యో అపర్ణా!

"నన్నుక్షమించ వలసినదిగా కోర్టువారిని కోరుతున్నాను పరిస్థితి నాకు ఉన్మాదాన్ని కలిగిస్తున్నది

"ఆదివారంనాడు మధ్యాహ్నం భోజనం ముగించుకుని స్నేహితులెవరైనా కనిపిస్తారేమోనని 'బ్లూలైట్' హోటలుకు వెళ్ళాను. అక్కడెవరూ కనుపించలేదు ఇంటికి తిరిగి వెళ్దామనుకున్నాను ఎలాగూ వెళ్తున్నానుకదా, వెళ్ళే దారిలోనే పండుకో వచ్చును —కారాకిళ్లీ వేసుకుందామనిపించింది కిళ్ళీ వేసుకుని, రిక్షాయెక్కి ఇంటికి మరలాను రిక్షాలో ఉండగానే కళ్లు తిరగడం, ఒళ్లంతా చెమటపోయడం మొదలు పెట్టింది ఒళ్లంతా యెక్కడికో తేలి పోతున్నది

"ఇల్లు చేరింది రిక్షా రిక్షా దిగకముందే వాంతయింది నన్నుచూసి అపర్ణ గబగబా క్రిందికి దిగివచ్చింది ఎప్పుడూ లేనంతగా అలంకరించుకుని ఉన్నది అపర్ణ కానీ నేనో — నేను దర్భాగ్యుణ్ణి! నాజీవితం నవ్వులపాలైంది

నాపరిస్థితి చూసి సగం చచ్చిపోయిందపర్ణ.

"ఇదేమిటి?? ఇలా వణికిపోతున్నారేం?"

ఆమె చూపుల్లో అప్రశ్నలున్నట్లు నాకనిపించింది కానీ ఆమె యేమీ మాట్లాడలేదు ఆరాత్రినాకొక నరకంగా పరిణమించింది అంతకు మించి అపర్ణని బాధపడుతోందని నేను ఊహించలేదు.

"తెల్లవారిలేచి చూస్తే—

"అపర్ణ చచ్చిపోయి ఉన్నది ఆమె ఆత్మహత్య చేసుకున్నది ముళ్లచెట్టువిూద ప్రాకేతీగె ఆముళ్లను తప్పుకుని ప్రాకుతుంది కానీ కథలాంటి జీవితానికి యీ ముగింపేమిటో నాకర్థం కావడంలేదు ఆమె ప్రాకని తీగె, నేను విరోషిని!"

కోర్టు పేలవంగా నవ్వింది ●



ఏనుగు తరవాత ఏనుగంత పెద్ద జంతువు రైనోసిరస్—అంటే ఖడ్గమృగం. సుమారు ఆరు అడుగులఎత్తు 3, 4 టన్నుల బరువు ఉంటుంది ఇది అటు ఆఫ్రికాలోను, ఇటు ఇండియా, సుమత్రాలోను కనబడుతుంది.

ఖడ్గమృగం అంటే 'కొమ్ము' అందరికీ గుర్తుకువస్తుంది. నిజానికిది అన్ని కొమ్ముల్లాంటిదికాదు, వెంట్రుకలు దట్టంగా కుదించుకుపోయి అలా ఏర్పడుతుంది. ఆఫ్రికాలోని వాటికి రెండుంటాయి ఒకటి ముందు ఒకటి వెనక ఇండియాలో వాటికి ఒకే ఒక కొమ్ము ఉంటుంది. అస్సాంలోని కజిరంగా అభయారణ్యంలో ఇది ఉంది.

ఈరోజుల్లో రైనోలసంఖ్య తగ్గిపోవడానికి ఈ కొమ్ములే పరోక్షంగా కారణం వాటికేదో ప్రభావం ఉందని, అన్నిరకాల జబ్బులు నయం అవతాయనే నమ్మకం ప్రచారంలోఉంది, అందుకే ఆ కొమ్ములకెంతో గిరాకీ దానికోసం దొంగతనంగా అభయారణ్యాల్లో వాటిని చంపేస్తారు—

రైనోచర్మం సెంటీమీటరు పైన దళసరిగా ఉంటుంది, ఇండియాలో వాటికి అవసరమైన దానికన్నా ఎక్కువ వైశాల్యం చర్మం ఉండటం వల్ల, ముడతలుపడి కవచం మాదిరిగా ఉంటుంది—

ఖడ్గమృగానికి బుద్ధిబలం ఒకపాలు తక్కువే కొంతవరకు బాగానే విని పిస్తుంది. చెవులు నిక్కబొడిచి ఉంటాయి కనుపించేది తక్కువ కళ్లు చాలా చిన్నవి అయితే వాసనవల్ల బాగా పసికడుతుంది పరుగులో తక్కువేం కాదు. అవసరమైతే గుర్రాన్ని చివరంటా తరుముతుంది ఇంతకీ ఇది పక్కా శాకాహారి ఆకు అలములతోనే సరిపెట్టుకుంటుంది

రెండు మూడు ఏళ్లకొకసారి తల్లి ఒకపిల్లను కంటుంది పరిగెట్టేప్పుడు, చిత్రంగా రైనో తలకిందకు మూతినేలను అందినంతవరకు ఉంచుతుంది పిల్ల తోడుగా ఉంటే, ఆపిల్ల ముందు ఉంటుంది. తల్లికొమ్మును పిల్ల శరీరానికి ఆనుస్తుంది ఆవిధంగా పిల్లకు దారిచూపిస్తుంది! రైనోను అంటిపెట్టుకొని పక్షులుంటాయి. శరీరంమీద పురుగుల్ని ఏరి తినేస్తాయి శత్రువులొస్తే అరిచి బిగ్గరగా పడి ఉన్న దీనిని హెచ్చరిస్తాయి.

—జమ్మి కోనేటిరావు

వారఫలం

24-5-1968 శుక్రవారం మొదలు
30-5-1968 గురువారం వరకు

మేషం ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృషభం వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది ఆర్థిక వ్యవహారాలు వారం ఆఖరులో బాగా ఉంటాయి.

స్త్రీలకు — ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

మిధునం : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది వారంమధ్యలో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది సాటివారిలో గౌరవం లభిస్తుంది

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది దైవ కార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించ గలవు రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది ప్రయాణాలోచనలు చేస్తారు

సింహం వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి మీకంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించ గలదు

స్త్రీలకు — దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

కన్య లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడు తుంది ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు వారంమధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి బంధువులకు సహాయం చేస్తారు.

తుల : వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి సాటివారిలో గౌరవం లభిస్తుంది వారం మధ్యలో మీరు యెంత మంచిగా ప్రవర్తించినా యితరులకు అది చెడుగానే కన్పిస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృశ్చికం భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది సాటివారితో మాట పట్టింపులు తగవు ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహిస్తారు

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు

ధనుస్సు : వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది మీకు ముమ్ముందు ఉపయోగించ గల పరిచయాలు యేర్పడతాయి. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి వ్యాపారంలో సాటివారితో పోటి పెరుగుతుంది

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మకరం మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి

స్త్రీలు — కుటుంబ వ్యవహారాల్లో కార్య భారం పెరుగుతుంది నూతన విషయాలను తెల్సుకొంటారు

కుంభం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి మిత్రుల వ్యవహారాల్లో మీకృషి ఫలిస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు సాహసముతోకూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది


స్త్రీలకు — సంతోషకరమైన వార్తలను వింటారు సాటివారిలో గౌరవం లభిస్తుంది

మీనం భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

— మహేష్




Blue
Seal
TALC



లక్ష్మణుని వరం

మహేష్

'మనకు యిన్ని శాస్త్రగ్రంధాలుగాని, పరిశోధనలుగాని అనవసరం'అని ఖచ్చితంగా అన్నాడు చంచ్రలావు.

'శాస్త్రగ్రంధాలూ, పరిశోధనలూ లేకపోతే యెలాగ? ప్రజలకు నాలుగు విషయాలూ తెలియాలి గదా!'అని తన సందేహాన్ని వెలిబుచ్చాడు చిదంబరం

'ప్రజలకు నాలుగు విషయాలూ తెలియాలి అంటే, దానికి పనిగట్టుకొని శాస్త్రగ్రంధాలను చదవనక్కరలేదు ఏమంత్రిగారి ప్రసంగం విన్నా, లేకపోతే సినిమా నటీనటుల జవాబులు చదివినా చాలు వాటిలో అన్ని విషయాలు ఉంటాయి. భాగవతం మొదలుకొని బాల్‌రామాయణ్ను వరకుగల అన్నివిషయాల మీద సాధికారంగా మాట్లాడగల మంత్రివర్యులు మనకు ఉన్నారు పాఠకులు యే ప్రశ్న వేసినా, దానికి శాస్త్రప్రమాణాలతోసహా సమాధానాలు యివ్వగల సినిమా నటీనటులు ఉన్నారు. అందుచేత మనకు వేరే శాస్త్ర గ్రంధాలు అక్కరలేదు ఈ మంత్రివర్యుల ప్రసంగాలు, సినిమా నటీనటుల జవాబులు పాఠ్య విషయాలుగా నిర్ణయిస్తే చాలు వీటిని చదివిన ప్రతివ్యక్తీ ఒకవిజ్ఞాన సముద్రుడు కావచ్చును' అని తన అభిప్రాయాన్ని ఉద్ఘాటించాడు చంచ్రలావు

నిజమే మంత్రుల ప్రకటనల్లోనూ, సినిమా నటీనటుల జవాబుల్లోనూ, అద్వైత వేదాంతం మొదలుకొని అణుసిద్ధాంతం వరకూగల అన్నివిషయాలు ఉంటాయి ఏమంత్రిని చూసినా విజ్ఞాన భాస్కరునిగా ప్రకాశిస్తున్నాడు ఏ సినిమా నటుని చూసినా, సర్వజ్ఞ నామార్హత కన్పిస్తుంది ఏ సినిమానటిని చూసినా నానాశాస్త్ర పారంగతత్వం తొణికిసలాడుతుంది జీవితమంతా విజ్ఞాన సముపార్జనలో గడపినవారికి కూడా యిన్ని విషయాలు తెలియవు గదా! వీళ్ళకు యింతజ్ఞానం యెలాగ లభించిందనే సందేహం యెవరికైనా కలుగుతుంది దీనికేదైనా, దేవరహస్యం ఉండవచ్చునన్నాడు చిదంబరం

'దేవరహస్యం అంటే జ్ఞాపకం వచ్చింది దీనికి లక్ష్మణుని వరం ఒకటి ఉన్నది' అన్నాడు చూడామణి

'ఏమిటావరం?'అని చిదంబరం ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు

శ్రీరాములవారు రావణాసురుని సంహరించిన తరువాత సీతాదేవితోను లక్ష్మణునితోను అయోధ్యకు తిరిగివచ్చారు విభీషణుడు సుగ్రీవుడు, ఆంజనేయుడు, జాంబవంతుడు, యుద్ధంలో పాల్గొన్న వానరులూ కూడా శ్రీరాములవారితో పాటు అయోధ్యకు వచ్చారు.

శ్రీరాములవారి పట్టాభిషేకం జరిగిన తరువాత విభీషణుడు, సుగ్రీవుడు, మొదలైనవారు వారివారి నివాసాలకు వెళ్ళిపోయారు. ఆంజనేయులవారు మాత్రం శ్రీరాముని సేవిస్తూ అయోధ్యలోనే ఉండిపోయారు. ఆంజనేయులవారితోపాటు కొందరు వానరులు కూడా అక్కడనే ఉండిపోయారు

ఆంజనేయులవారు కేవలం రామభక్తులే కాకుండా మహాపండితులు కూడాను. సూర్యునివద్ద వేదాలను అధ్యయనం చేశారు. నవవ్యాకరణాలను చదివారు. అందుచేత ఋషులు అక్కడ ఏ సభను జరిపినా, ఆంజనేయులవారినే అధ్యక్షులుగా ఉండమని కోరేవారు. ఋషులందరూ ఆంజనేయులవారి పాండిత్యాన్ని పొగడుతుండేవారు.

మిగిలిన వానరులను మాత్రం యెవరూ పిలిచేవారుకాదు. ఇది వారికి చాలా కష్టాన్ని కలిగించింది తమను యెవ్వరూ పిలవకపోయినా కూడా వానరులు ఒక సభకు వెళ్ళారు.

సభలో ఆంజనేయులవారిని సింహాసనంవంటి పీఠంమీద కూర్చోపెట్టారు. మెడనిండా పూలదండలువేశారు. వేదజ్ఞ హనుమాన్‌కి జై! శాస్త్రజ్ఞ హనుమాన్‌కి జై! అని ఋషులందరూ జయజయ ధ్వానాలు చేస్తున్నారు

సభా నిర్వాహకులు తమ అడావుడిలో యీ వానరులను కూర్చోమని కూడా అనలేదు దానితో వానరులకు చాలా కోపం వచ్చింది. వెంటనే వారు తమ బసకు తిరిగివచ్చి సత్యాగ్రహం చేయడం ప్రారంభించారు

మర్నాటిఉదయం శ్రీరాములవారు మామూలుగానే కొలువుకు వచ్చారు ఒక్క వానరుడు కూడా కొలువులో కన్పించలేదు. తరువాత శ్రీ రాములవారు భోజనశాలకు వెళ్ళారు వానరులు రాత్రినుంచీ భోజనానికి రాలేదని, భోజన శాలాధికారులు శ్రీరాములవారికి తెలియజేశారు

వానరులు భోజనానికి రాకపోవడానికి, కొలువుకు రాకపోవడానికి కారణం యేమిటో శ్రీరాముల వారికి బోధపడలేదు భక్తవత్సలుడైన శ్రీరాముడు వెంటనే యీ విషయాన్ని తెల్సుకోవడానికి లక్ష్మణస్వామిని పంపారు లక్ష్మణుడు వానరులు ఉన్న భవనానికి వచ్చాడు వానరులందరూ తలా ఒకమూలను పడుకొని ఉన్నారు ఎవరూ లక్ష్మణులవారిని పలకరించలేదు అప్పుడు లక్ష్మణులవారు యిలాగ అన్నారు.

'వానరులారా మీరు యీవిధంగా సత్యాగ్రహం చేయడానికి కారణం యేమిటి? మీరురాత్రి భోజనానికీ, ఉదయం ఫలహారానికి కూడా భోజనశాలకు వెళ్ళలేదట. కొలువుకు కూడా మీరు రాలేదు మీకు యేమి యిబ్బంది కలిగింది?'

ఈ మాటలు విని ఒక వానరుడు లేచి లక్ష్మణునికి నమస్కరించి యిలాగ అన్నాడు.

'లక్ష్మణస్వామీ! ఋషులందరూ ఆంజనేయుల వారిని వేదజ్ఞుడని, శాస్త్రజ్ఞుడని పొగడుతున్నారు మా అంతటవేము సభకు వెళ్ళినా కూడా యెవరూ మమ్మల్ని కూర్చోమనలేదు అందుచేత అన్నింటినీ మించిన సర్వజ్ఞత్వాన్ని మాకు ప్రసాదించు ప్రపంచంలో గల అన్ని విషయాలూ మాకు తెలియాలి మాకు తెలియని విషయం అంటూ ఉండకూడదు'.

దానిమీద లక్ష్మణుల వారు బాగా ఆలోచించి యిలాగ అన్నారు

'భగవంతుడొక్కడే సర్వజ్ఞుడు మిగిలినవారికి యెవరికీ సర్వజ్ఞత్వం లభించదు పోనీ, కొంత జ్ఞానం కావాలన్నా దానికి మీరు శ్రమపడి చదవవలసి ఉంది ఎదుటివాణ్ణి మోసగించో, ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు యెగగొట్టో కష్టపడకుండా డబ్బును సంపాదించవచ్చునుగాని, జ్ఞానం మాత్రం అలాగలభించదు అయితే దైవకటాక్షం ఉన్నట్లయితే జ్ఞానం త్వరలో లభిస్తుంది అందుచేత మీరు చదవడం ప్రారంభించండి మీకు త్వరలోనే జ్ఞానం లభించేటట్లు నేను చేస్తాను'

ఆమాటలు విని వానరులందరూ తమలోతాము కూడబలుక్కొన్నారు చివరకు వారందరూ ఒక నిర్ణయానికి వచ్చారు అప్పుడు ఒక వానరుడు లక్ష్మణుల వారితో యిలాగ అన్నాడు

'స్వామీ! మాకు చదివే వోపిక లేదు అన్నీ తెలుసుకోవాలనే కోరికాలేదు మాకు యేమీ తెలియక పోయినాసరే అన్ని విషయాలూ మాకు తెల్సునని ప్రజలు అనుకుంటే చాలును అలాగున మాకువరం ప్రసాదించు'

'వానరులారా! మీకు అన్ని విషయాలూ తెల్సునని అందరూ అనుకొనే లాగున చేయలేను కానికొంత మంది మాత్రం అనుకొనేలాగున చేయగలను అదైనా యిప్పుడుకాదు కలియుగంలో మీరు రాజకీయనాయకులుగాను, సినిమా నటీనటులుగాను జన్మిస్తారు వేదాలకు అర్థం మొదలుకొని ఏటం బాంబులు తయారు చేసే విధానం వరకుగల అన్ని విషయాలమీద మీరు అప్పుడు ప్రకటనలు చేస్తుంటారు పత్రికలు వాటిని పతాక శీర్షికలతో ప్రచురిస్తుంటాయి ప్రజలు వాటిని చదివి ఆనందిస్తుంటారు' అని లక్ష్మణుల వారు వారికి వరం యిచ్చారు

అప్పటికే బాగా చీకటి పడడంవలన ముగ్గురు మూర్ఖులూ పూరివైపు బయుల్దేరారు. ●

అభియోగాలలో వింతలు

'క్లియోపాట్రా' ఫిలిమ్ నిర్మాతలమీద దావా

"ఒక పిల్లి కూనను ఎలిజబత్ టేలర్‌కు అమ్మిన తరువాత నా జీవితం సర్వనాశనమైపోయింది" అని మిస్ జూలీ స్టైర్మన్ జ్యూరీకి చెప్పింది ఈ జూలీస్టైర్మన్ వృత్తి పిల్లులను పెంచడం

ఈ అమ్మకం పర్యవసానంగా "క్లియోపాట్రా"లో పిల్లుల వనితగా నటించడానికి తను అంగీకరించడం జరిగినదని ఆమె చెప్పింది 'క్లియోపాట్రా' ఫిలిమ్‌లో మిస్ టేలర్ నటించిన సంగతి తెలిసినదే

ఈ ఫిలిమ్‌లో జూలీ స్టైర్మన్ పిల్లుల మహిళగా నటించుతూండగా ఆమె పెంచుతున్న అబ్సీనియన్ పిల్లులూ, పర్షియన్ పిల్లులూ మరణించినవి ఈ జాతుల పిల్లులు ప్రపంచంలో అంత ఎక్కువగా లేవట కాంట్రాక్టును ఉల్లంఘించినందుకూ, తన మీద అభాండాలు వేసినందుకూ పరిహారంగా డబ్బు ఇవ్వాలని ట్వెంటియత్‌సెంచరీ ఫాక్స్ సంస్థమీద జూలీస్టైర్‌మన్ దావావేసింది

హైకోర్టులో ఆమె ఇట్లా చెప్పింది '1960 లో ఎలిజబత్ టేలర్‌కు నేనొక జాబు వ్రాసి ఉన్నాను ఆ జాబును న్యాయస్థానానికి చూపించవలసినదిగా కోరుతున్నాను

"ఎలిజబత్ టేలర్‌కు జంతువులంటే దయవంటిదేదో ఉన్నదని నేను అనుకొనడం లేదు పలుకుబడిగల సినీతార ఆమె అటువంటి వారితో ఎటువంటి లావాదేవీలు పెట్టుకుని ఉండేదాన్ని కాదు

"పిల్లులను పెంచే వృత్తిలో నాకు సహాయపడవలసినదిగా 1960 లో ఎలిజబత్ టేలర్‌కు నేనొక జాబు వ్రాశాను"

కానీ అటువంటి జాబు తనకు వచ్చినట్టు ఎలిజబత్ టేలర్‌కు గుర్తులేదు.

మిస్ స్టైర్‌మన్ ఇట్లా చెప్పింది "బర్టన్ దంపతులు ప్రయాణం చేస్తున్న బియాట్రిస్ నౌకలోకి నా తమ్ముడు వెళ్లినప్పుడు "ఆ పిల్లుల మనిషి"అన్నది ఎలిజబత్ టేలర్ ఆమెకు నేను గుర్తున్నానని దీన్నిబట్టి స్పష్టమవుతున్నది.

"ఏడుగురు నౌకరులను పిలిచాడు శ్రీ బర్టన్, నా తమ్ముణ్ణి వారు నౌకలో నుంచి గెంటేశారు.

"'క్లియోపాట్ర ఫిలిమ్ నిర్మాణానికి అబిసీనియన్ జాతి పిల్లులు అవసరమని విని ఆ సంస్థ మేనేజరు శ్రీ హారీ ఎడ్వార్ వద్దకు వెళ్ళాను 300 పిల్లులు కావాలన్నారు నేను నవ్వాను అన్ని పిల్లులు దొరకవన్నాను ఇరవై దొరకడమే చాలా కష్టమని చెప్పాను

"ఇంతకూ ఈ పిల్లులు ఆరు నెలల తరువాత కావాలి కనుక కొన్ని అబ్సీనియన్ జాతి పిల్లికూనలను కొన్ని వాటన్నింటినీ ఒక కుటుంబంగా పెంచి శిక్షణ ఇస్తానన్నాను

"ఒక ఒప్పందం కుదిరింది వారానికి రూ 25 లు నాకు ఇస్తామన్నారు ఫిలిమ్ నిర్మాణం సందర్భంలో ఒక్కొక్క పిల్లికి రోజుకు ఆరుగినీ లిస్తామన్నారు కంపెనీ రూ 75 లు ఇచ్చింది నాకు అనగా మూడు వారాల వేతనం ఇచ్చారన్న మాట"

కానీ పిల్లులను కొనేందుకే ఆ రూ 75 లు ఇచ్చినట్లు కంపెనీ తరఫు న్యాయవాది చెప్పారు

అటుతరువాత ఆమెకొక జాబు వచ్చింది ఫిలిమ్ నిర్మించే స్థలం మారినది కనుక పథకమంతా మారిపోయినదని ఆ జాబులో ఉన్నది

మిస్ స్టైర్‌మన్ న్యాయస్థానంలో ఇట్లా చెప్పింది "ఆ జాబు రాగానే పిచ్చెక్కింది నాకు ఇన్ని పిల్లులను నేను ఏం చేసుకోను చెప్పండి ఆ తరువాత కొన్ని రోజులకు వాటికి జబ్బు చేసింది ఒక దాని తరువాత మరొకటి అన్నీ చచ్చిపోయినవి"

—వి. ఎస్ అవధాని

సీరియల్

హృదయం చిగిర్చింది

కె. రామలక్ష్మి

జరిగిన కథ

రమ బావగారు ఆమెని కాలేజీ లేడీస్ హాస్టలులో చేర్చి వెళ్ళిపోతాడు. వార్డెను సరళని పిలిచి రమని పరిచయం చేస్తుంది సరళ చలాకీపిల్ల రమతో బాగా స్నేహం ఏర్పరచుకుంటుంది కొత్తగా వచ్చిన లెక్చరరు రామారావు రమపై మోజు చూపిస్తూ వుంటాడు. రమా, సరళా ఇద్దరూ ఆ విషయాన్ని గ్రహిస్తారు రమతో రామారావును కలిపి కాలేజీ పిల్లలు అల్లరి చేయడం మొదలెడతారు రామారావు సరళని రమ దగ్గరికి రాయబార మంపుతాడు తల్లికి సుస్తీ చేసిందని విన్న రమ చూసిరావ డానికి వెళ్తుంది బావతో రామారావు సంగతి చెప్పి అతన్ని ఒప్పిస్తుంది రమ రామారావు లిద్దరికి రిజిస్ట్రార్ ఆఫీసులో వివాహం అయిపోతుంది పాపని కూడా తమవద్దే వుంచుకుంటారు బయటివారి సూటిపోటి మాటలకి రామారావు బాధపడతాడు

7

తన భావిజీవితం ఎలా సాగుతుందో నన్న పిరికితనం ఆవరించింది రమని బాగా ఆలోచిస్తే దానికో తరుణోపాయం దొరక్క పోదు అని ఒకటే ఆలోచనలతో సతమతం కాసాగింది రమ .

మళ్ళీ వాళ్ళిద్దరూ కలిసి బయిటికి వెళ్ళలేదు ఇంట్లోకూడా కురవని మేఘం లాగా ప్రశాంతత చాలా గంభీరంగా తయారైంది. వసపోసినట్టు తెగమాట్లాడే పాప కూడా యీ మార్పు గ్రహించి నట్టుంది తల్లి కొంగుపట్టుకు తిరడగం ప్రారంభించింది రామారావుకూడా చాలా ముభావంగా ఉంటున్నాడు పాపతో ఊరికేవే చిలిపి కజ్జాలు పెట్టుకునే రామారావు పాపని తప్పించుకు తిరగడం ప్రారంభించాడు. ఇదే అన్నిటికంటే ఎక్కువ బాధాకరంగా ఉంది రమకి

ఆరోజు కాలేజీనుంచి హుషారుగా వచ్చాడు రామారావు అతనికో చక్కని ఆలోచన తట్టింది దాన్ని రమతో చెప్పి అమలులో పెట్టడం చాలా సులభం అని తలపోశాడు. కాని స్త్రీ హృదయం ఎవరికి అంతుచిక్కింది కనుక ? మాతృహృదయం లోని మమకారపు బలాన్ని మొండితనాన్ని కించిత్తుకూడా ఊహించలేక పోయాడు రామారావు. కాఫీగ్లాసు అందిస్తున్నరమతో అన్నాడు. 'పోనీ పాపని కొన్నాళ్ళపాటు సుందరందగ్గరే ఉండనిస్తే ?'

'ఎన్నాళ్ళపాటు ?' 'అనుకోకుండానే తీవ్రంగా అవేసింది రమ

'పోనీ అక్కడే ఉంటుంది' అన్నాడు. రమకేసి చూడకుండా

రమ అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది దానికేం బదులుచెప్తుంది ? తనతోపాటు తన పాపకీ భవిష్యత్తు బంగారుబాట పరుస్తుందని పంచరంగుల కలలు కన్న రమ ఆ ప్రశ్నకేం జవాబు చెప్పకల్గుతుంది ? అందుకే అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది

ఎవరో రామారావు కోసం వచ్చారు. వాళ్ళు మాట్లాడు కుంటూంటే పాప వెళ్ళింది 'రామ్మా పాపా, ఇలారా,'అంటూ దగ్గరకి పిలిచాడా పెద్దమనిషి. పాప వెళ్ళలేదు పరిగెత్తి లోపలికి వెళ్ళిపోయింది.

'ఎవరిపాప రామారావుగారూ, చుట్టాలొచ్చారా?' అడిగాడా పెద్దమనిషి

'మా పాపే' అన్నాడు రామారావు

'కాయ్! నిన్నామొన్న పెళ్ళయిన వారు యింత పిల్లెక్కడిదోయ్' అంటూ వేళాకోళంగా రామారావు భుజం చరిచాడు

ఆ చరుపు తన వీపుమీద పడ్డట్టు ఉలిక్కిపడింది రమ. ఏం మనుషులు ? వీళ్ళకి కావలసినవీ అక్కర్లేనివీ ఉండవా ?

రామారావు ఏం జవాబు చెప్తాడో అనివింది— కాని రామారావు జవాబు చెప్పలేదు గంభీరంగా అయిపోయి, త్వరగా ఆ పెద్దమనిషిని పంపించేసి తనూ బట్టలు వేసుకుని బయిటికి నడిచాడు—

రాత్రి బాగా ఆలస్యం అయేదాకా తిరిగి తిరిగి అలసిపోయి ఇంటికి తిరిగివచ్చాడు రామారావు ఇద్దరూ మౌనంగానే భోజనాలు ముగించారు

రామారావు ప్రవర్తన విపరీతంగా మారిపోసాగింది ఎప్పుడూ ఉత్సాహంగా ఉండి రమని ఉత్సాహంతో నింపే రామారావు మూగవోయాడు అసలు మాట్లాడ్డం మానేసినట్టే తయారయ్యాడు అవసరం అయితే మాట్లాడ్డం లేకుంటే ఊరుకోవడంగా కాలంగడుస్తుంది ఈ స్తబ్దత భరించలేక లప్పుడప్పుడు రమే అడుగుతూంది 'ఎందుకిలా అయిపోతున్నారు ? అని దానికేదో సమాధానం చెప్తాడు, లేకుంటే 'నన్ను వేధించకు రమా, నన్ను ఆలోచించుకోనియ్యి' అంటాడు.

'మనం ఒకరినొకరు కావాలని చేసుకున్నాం మీకు నేను నాకు మీరు తప్పించి ఆత్మీయులు లేరు. మీ బాధ నాతో పంచుకొండి మనిద్దరి మధ్యా అడ్డుగోడలు రానివ్వకండి' అంటూ ఓ రోజు భోరున ఏడ్చేసింది రమ

'ఇలా మనమధ్య నలిగిపోయే కంటే పాపని పెంపకాని కిచ్చేయకూడదా ?' అడిగాడు రామారావు రమని. పిడుగుపాటు లాగా అనిపించిందా మాట—రమ చెవులకి.

'ఏమిటన్నారు ?' వస్తూన్న కోపాన్ని ఆపుకొంటూ గట్టిగా అడిగింది

'ఆలోచించు రమా, మానసికంగా నువ్వెదురు చూసినంత ఎత్తుకి నేను పెరగలేనట్టుంది సంఘం ఏంచేస్తుంది ? అనుకున్న నేనిరోజు సంఘంలో ధైర్యంగా తలెత్తుకు తిరిగి సూటిగా జవాబు చెప్పలేకుండా ఉన్నాను మనిద్దరం యీ కొత్త వాతావరణంలో స్థిమిత పడేదాకా పాపని ఎక్కడైనా పంపించెయి రమా, అదొక్కటే మార్గం' చాలా సౌమ్యంగానే అన్నాడు రామారావు కోపంతోనూ ఆవేశంతోనూ ఒణికిపోయింది రమ 'నే చూస్తున్నది నే ప్రేమించిన మేష్టారి నేనా' అన్న అనుమానం కలగసాగిందామెకి

'ఏమిటీ మనిషి ?' ఒకెత్తుదాకా సంస్కర్త, రెండోఎత్తులో పిరికివాడా ? ఉన్నత భావాలు కలవాడని మురిసిపోయిన మేష్టారేనా యీమాటలంటున్నది అని భ్రమపడ్డింది.

'అది అసంభవం. వాతోపాటే పాపను నేను ఇక్కడ హాయిగా ఉంటూ పాపని ఎవరి చేతుల్లోనో ఎలా పెట్టను? పెట్టి ఎలా సంతోషంగా జీవితం సాగించను? మీరు బాగా ఆలోచించే అన్నారా ఆమాట?' నిలదీసినట్టు అడిగింది రమ

'ఏంచెయ్యమన్నావు? ఉద్యోగం చెయ్యాలా? ప్రతి వెధవకీ బదులు చెప్పుకుంటూ కాలక్షేపం చేయమన్నావా?' ఏమనాలో తెలియక కసిరాడు రామారావు

'నేనువేరూ, పాపవేరూ కాదు మేష్టారూ మేం ఇద్దరం ఒక్కటే మేం కావాలా? వద్దా? అన్నది తేల్చుకోండి—మీకది పరిష్కారం అవుతుంది' అంటూ అక్కడినుంచి లేచి వెళ్లిపోయింది రమ.

రామారావా రోజుమొదలు విపరీతంగా ప్రవర్తించడం ప్రారంభించాడు కాని అది ఇద్దరిమధ్యా లేచిన గోడని పెంచింది కాని తొలగించే అవకాశం కల్గించలేదు పాప కవిపిస్తే మండిపడేవాడు ఓ గంట ఎక్కడ కనిపించకపోతే ఏమైపోయింది? అన్నట్టు వెతికేవాడు దగ్గరకొస్తే కసిరి కొట్టేవాడు దూరంగా తొలగిపోతే పిచ్చి ఆదరణ ఒలకపోసి దగ్గరకి చేర్చుకునేవాడు రమకి అస లాతని ధోరణి అంతుచిక్కడం మానేసింది. ఇంట్లో వాతావరణం భయంకరంగా భరింపరానిదిగా తయారైంది.

ఆదివారంనాటి ఉదయమే ఇంటిపని అంతా త్వరగా ముగించింది రమ పాపకి చక్కగా ముస్తాబు చేసింది తనూ స్నానం చేసి బట్టలు మార్చుకుంది.

రమ తయారవడం చూసి ఓ క్షణం చలించిపోయాడు రామారావు. ఊరికి వెళ్లిపోతుందా! అన్న అనుమానం నీడగా తోచకపోలేదు

'నేను హాస్టలుకి వెడుతున్నాను సరళతో కొంచెం సేపు గడిపివస్తాను మీ భోజనం బల్లమీద సిద్ధంగా పెట్టాను' అని చెప్పి బయలుదేరింది ఆ మాటలకి గుండెలమీదనుంచి బరువు దింపినట్టు అనిపించింది రామారావుకి సరళదగ్గరకేకదా? సాయంత్రం వచ్చేస్తుంది—అని ధైర్యం చెప్పుకున్నాడు

'రమ లేకుండా ఎలా?' అన్న పిచ్చి ప్రశ్నకు సమాధానం చెప్పుకోలేక సతమతమైపోయి రామారావు వేరు ఆలోచనల లోపడి దృష్టిని మళ్లించాడు.

ఈ సమస్యకి పరిష్కారం ఏమిటి?

'ఏమని చెప్పను? నాభార్య పాప అని చెప్పాలా? ఎలాచెప్పాలి? ఎందుకిలాంటి ప్రశ్నలువేసి వేధిస్తారు చుట్టూ మనుష్యులు.

పాపతో రమతో పెనవేసుకుపోయిన తన జీవితాన్ని ఈ చుట్టూమనుషులు దుర్భరం చేస్తారుకాబోలు! అనుకున్నాడు రామారావు

రామారావు ఓపట్టాన పైకి తేలేరకం కాదు పెళ్లి అయిన తరువాత, పాప



యింటికివచ్చిన తరువాత అతనెంతో సర్దుకున్నాడు ఎవరేమన్నా వాటిని రమదాకా రానివ్వకూడదనీ, ఆమె బాధపడుతుందనీ జాగ్రత్తపడేవాడు. తను విన్నమాటలు చెప్పలేని జవాబులు మరిచిపోవడంకోసం పాపతోనూ రమతోనూ విపరీతంగా దగ్గరై అన్నీ మరిచిపోయి హాయిగా ఉండడం నేర్చుకున్నాడు. కాని ఎన్నాళ్ళ? ఎన్నాళ్లిలా సాగుతుంది? ఎవరో ఒకరు ఏదో అంటే దానికి బదులుచెప్పకుండా ఉండలేమా? ఏమిటిదారి? అని ఆలోచించాడు. రమను కూడా నొప్పించాలని అలా చెప్పలేదు రామారావు తన హృదయంలో దాచుకున్న వాటిని చేతకాని విధంగా బయిల్పెట్టడంతో రమని నొప్పించాడు.

ఎవరిపాప? ఎవరిపాపేమిటి? పాపలు పరమాత్మని స్వరూపాలని తెలియదా వాళ్లకి? ఎందుకిలాటి చొప్పదంటు ప్రశ్నలు వేస్తారు? ఎవరిపాపైతే వీళ్ళకెందుకు?

ఆ క్షణంలో రామారావుకి ఎందరెందరో దిక్కులేని పాపలు, జ్ఞాపకానికివచ్చారు. సంఘంలోని సంకుచితుల ప్రశ్నలకి సమాధానాలు చెప్పలేక అప్పుడే ప్రసవించిన పసికందు ప్రాణాలుతీసిన అల్లులు; రోడ్డు మీద ఎక్కడో ఎవరికి తెలియకుండా వదిలేసిన తల్లులు, రెండోకంటికి తెలియకుండా పిల్లలను కని శరణాలయాలలో వదిలే స్త్రీలు—ఎందరెందరో రామారావుకి జ్ఞాపకానికి వచ్చారు

ఎదుటివారిని ఇరుకున పెట్టే ప్రశ్నలు వేయనిదే అరాలు తీయనిదే ఉండలేని జీవులు వుంటారు. వారివల్ల అమాయకులు ఎంత

హృదయం విగిర్చింది

మహావ్యధకు గురిఅవులారో ఊహించను కూడా లేరు ఇలాంటి ప్రశ్నలు ఆత్మహత్యలకీ, హత్యలకీ, అనుమానాలకీ, ఎడబాటులకి దేనికేనా దారితీస్తాయని ఓక్షణంసేపు ఆలోచించనైనా ఆలోచించరు నరంలేని నాలుకకేం; చాలాసులభంగా అనేస్తుంది కాని ఆ అన్నమాట అంకుశంలా అమాయికులని పొడిచి వారినుండి వారే పారిపోయేలా చేస్తుందే? అదెందుకు తోచదీ మనుషులకి?

ఉదయాన్నేలేచి రమ తయారవుతూంటే ఏదో తెలియని భయంతో అదరిపోయాడు రామారావు

రమకాని తనుగాని పాపగాని చేసిన తప్పేమిటి? హాయిగాఉన్న తమ నెందుకిలా వేధిస్తారో అర్థం కాలేదు తను మటుకెందుకు రమమీద కసురుకోవాలి? అని తనని తనే నిందించుకున్నాడు

దీనికేదో పరిష్కారం ఉండాలి ఏ సమస్యకైనా పరిష్కారం లేకపోవడం అంటూ ఉండదు కదా?

రమ–పాప – ఎవర్ని దూరం చేసుకుంటాడు? ఎందుకు దూరం చేసుకోవాలి. ఏవేవో అర్థంలేని ఆలోచనలతో అలసిపోయాడు రామారావు అతనికాక్షణంలో—భగవంతుడే దానికోదారి చూపిస్తాడన్న గుడ్డి ఆలోచన ఒకటి వచ్చింది... అవును, మన చేతుల్లోలేని పరిష్కార మార్గం, మనం ఎదురుచూడని పరిష్కార మార్గం మరెవరో సూచించాలి కదా! అదే భగవంతుడనుకుంటే బాధ్యత ఎవరిమీదా ఉండదు!

రమ వెళ్ళాక రామారావు ఆ కుర్చీలోంచి లేవనేలేదు. అలాగే కూర్చుండిపోయాడు చేతిలోఉన్న పేపరు చూస్తున్నాడన్న మాటేగానీ రామారావు మనస్సు రమచుట్టూ పాపచుట్టూ, తమచుట్టూ తలెత్తిన సమస్యచుట్టూ తిరుగుతూనే ఉంది 'వితంతువుని వివాహం చేసుకోకల సంస్కారం ఉన్నవారు ఆమె పాపని స్వీకరించ కల్గిన హృదయ వైశాల్యంలేదా?' అని ప్రశ్నించుకున్నాడు

'నన్నే వాళ్ళలా అడక్కపోతే వేధించక పోతే" నటూర్చాడు..

* * *

హాస్టలులో సరళగదిలో అడుగుపెట్టింది రమ మంచంమీద బోర్లపడుకుని ఏదో చదువుకుంటున్న సరళ తలెత్తి చూసి గబుక్కున లేచింది

'రా, రా, మళ్ళీ ఇప్పట్లో కళ్ళపడతావనుకోలేదు' అంటూ పాతస్నేహితురాలిని ఆప్యాయంగా ఆహ్వానించి మంచంమీద కూర్చోపెట్టింది పాపని తనందుకుని ముద్దుపెట్టుకుని ఒళ్ళో కూర్చోపెట్టుకుంది.

పాప సిగ్గుపడి రమకేసి చేతులు చాపింది 'తీసుకో'మని

'అత్తమ్మ, ఫరవాలేదు కూర్చో' అని చెప్పింది రమ

'ఏం ఇలా వచ్చావు? ఆదివారం పూట మేష్టారింట్లో లేరా?' సంభాషణకి ఉపక్రమిస్తూ అడిగింది సరళ

'ఉట్టినే, ఏం తోచడంలేదు కాస్సేపు నీదగ్గర కూర్చుని కబుర్లు చెప్పుకుందామని వచ్చాను' ముభావంగా అంది రమ

'కాయ్, అలా ఎప్పుడూ రావునువ్వు, మీ ఇద్దరు మిగతాలోకాన్నెప్పుడో మరిచిపోయారు' ఇంతట్లోకే కామాక్షి లలితా జ్యోతీ అంతా బిలబిలమంటూ సరళ గదిలోకి వచ్చేశారు.

'ఓ రమ వచ్చిందా!' అన్నారు మంచం మీద కూర్చున్న రమని చూసి

'రమకి పెళ్ళి మాంచిరంగు నిచ్చిందే' అంది లలిత

'కొందరికలా పడుతుంది పెళ్ళి. కొందరు చూడు, ఎందుకు చేసుకున్నాంరా అన్నట్టు ఎండిపోతారు!' అరిందాలా అంది జ్యోతి

'అంతా తెలిసినట్టే చెప్పేస్తున్నారే కాస్త తగ్గండి' అంది కామాక్షి.

'బాగా చెప్పావు కామాక్షీ వీళ్ళకెలా పడుతుందో చూడకపోతావా?' నవ్వుతూ అంది రమ

ఒకళ్ల చేతుల్లోంచి ఒకళ్ళకి మారి అలా వాళ్ళ చంకన ఉండిపోయింది పాప.

'మీరిద్దరూ కబుర్లు చెప్పుకుంటూ ఉండండి మేం పాపతో ఆడుకుని తీసుకువస్తాం' అంటూ గాలిదుమారంలాగా వచ్చినట్టే వెళ్ళిపోయారు.

'నువ్వు వెళ్ళిపోయాక నాకు అంతా స్నేహితులే రమా,' అంటూ నవ్వింది సరళ

'నేనున్నప్పుడు నీతో ఎవరినీ స్నేహం చేయనీయలేదా ఏం?' అడిగింది రమ.

'ఆ దేమిటో ఎప్పుడూ మనిద్దరం కలిసి ఉండడంతో అంతా దూరందూరంగా ఉండేవారు ఇప్పుడలాకాదు అంతా సమానంగా కబుర్లుచెప్పి ప్రాణాలు తీస్తున్నారు' అంది సరళ

స్నేహితురాలితో తమమధ్య జరుగుతున్న ఘర్షణను గురించి చెప్పాలా వద్దా అని చాలాసేపు ఆలోచించింది రమ చివరికి చెప్పకూడదనే నిర్ణయించుకుంది 'ఇదేలాగో మేమే పరిష్కరించుకోవలసినది సుందరం బావ అయితే అలాగే చెప్పను' అనుకుంది

సరళతో కబుర్లు చెప్తూంటే కాలం యిట్టేగడిచిపోయింది పాపను తీసుకు వెళ్ళిన లలితావాళ్ళు యింకా రాలేదేమా అనుకుంటూ ఉండగానే గాబరాగా పాపని ఎత్తుకుని పరుగెత్తుకు వచ్చింది కామాక్షి

'సరూ, పాపడోక్రందే ఒళ్ళుకూడా వెచ్చగా ఉన్నట్టుంది' అంటూండగానే రమ పాపని అందుకుంది పాపఒళ్ళు చాలా వేడిగా ఉంది కళ్ళుకూడా జ్వరభారంగా ఉబ్బినట్టు ఉన్నాయి

'నేనిక వెడతాను మళ్ళీ ఎప్పుడో వస్తాలే' అంటూ లేచింది రమ

'జాగ్రత్త యింటికివెళ్ళగానే డాక్టరుకి కబురెట్టు అశ్రద్ధచేయకు' అంటూ స్నేహితురాలిని రిక్షా ఎక్కించింది సరళ

ఎంతో ఆత్రంగా ఇంట్లోకివచ్చిన రమకి ఎదురుగా వాలుకుర్చీలో పడుకుని రామారావు కనిపించడంతో కొండంతధైర్యం వచ్చింది. అమ్మయ్య! అనుకుంది

'పాపకి చాలాజ్వరంగా ఉంది డాక్టరుని పిలుస్తారా?' పాపని పడుకోపెట్టివచ్చి అడిగింది — రామారావు పక్కనిలబడుతూ కళ్ళుతెరిచి చూశాడు రామారావు అతని కళ్ళు జ్యోతుల్లాగా ఉన్నాయి

'పాపకి చాలాజ్వరంగా ఉంది డాక్టరు దగ్గిరికి వెళ్ళిరండి' ప్రాధేయపూర్వకంగా అడిగింది రమ

'అదేపోతుందిలే' అంటూ గుండెల మీదున్న పేపరుఎత్తి పట్టుకున్నాడు రామారావు అతనిగొంతులో ధ్వనించిన నిర్లక్ష్యానికి అదిరిపడింది రమ.

మారుమాట్లాడకుండా లోపలికి వెళ్ళిపోయింది తనకు చేతనయిన గృహవైద్యం అంతా చేయడం ప్రారంభించింది మరునాటి ఉదయానికి పాపకి జ్వరం తగ్గలేదు సరికదా వాంతులుకూడా ఎక్కువ అయిపోయాయి రమ కాళ్ళు చేతులూ ఆడ్డం లేదు ఏంచేయాలి? పాపకి ప్రాణంమీదికి వస్తే?' పిచ్చిఆవేశం వచ్చేసింది రమకి.

'పాప చచ్చిపోతే సమస్య తేలికగా పరిష్కారం అయిపోతుందనుకుంటున్నారా మేష్టారూ?' విషాదంగా నవ్వుతూ అడిగింది కళ్లంట నీళ్ళు వర్షంలాగా జారుతున్నాయి

'రమా' ఆశ్చర్యంగా అరిచాడు రామారావు

'అంతే నా ఉద్దేశ్యం అంతే పాప చచ్చిపోతే పాపచచ్చిపోతే ' ఇక మాట రాకుండానే మూర్ఛపోయింది రమ

'రమా' అంటూ చేతులమీద ఎత్తి ఆమెను మంచంలో పడుకోపెట్టాడు రామారావు చల్లనినీళ్ళు ముఖంమీద జల్లాడు

'ఎంత దారుణంగా ఆలోచించావు రమా, నేను రాక్షసుణ్ణా' అనుకుంటూ రమ చేయి నిమురుతూ కూర్చున్నాడు

'నేనలా అనుకోలేదు రమా, నేనెప్పటికీ అలా అనుకోను, నువ్వు నమ్మవా?' ఆమెకి, వినబడాలన్నంత నెమ్మదిగా చెప్పాడు కాని రమకి తెలివి రాలేదు

ఏం చేయాలో తోచలేదు రామారావుకి రెండు నిముషాలసేపు కాలుకాలిన పిల్లిలాగా ఇటు పాప మంచంకేసీ అటు రమ మంచంకేసీ నడిచాడు

అప్పటి కతనికి తోచింది పొరుగున ఎవరేనా ఉన్నారేమో అని పక్కకి వెళ్ళి చూశాడు ఓ పెద్ద ముత్తయిదువు గుమ్మంలో కూర్చుని బియ్యం ఏరుకుంటోంది 'పిన్నిగారూ,' అంటూ నెమ్మదిగా పిలిచాడు రామారావు

'ఏం బాబూ!' అందావిడ తలెత్తి.


'మా పాపకీ, ఆవిడకీ కూడా ఒంట్లో బాగులేదు నేవెళ్ళి డాక్టర్ని పిల్చుకు వస్తా ఓ క్షణం యిక్కడ ఉండగలరా?' ప్రాధేయ పడుతున్నట్టు అడిగాడు

'దానికేం బాబు నువ్వు వెళ్ళు నే తలుపు జేరవేసి వస్తాను' అంటూ ఆవిడ లేచారు

రామారావుకి కొండంత ధైర్యంవచ్చింది. గబగబ బట్టలు వేసుకుని వీధిలోకి నడిచాడు—

డాక్టరు కోసం—వెడుతూనే అనుకున్నాడు

—ఇక బాధ్యతలన్నీ నేనే భరిస్తాను. రమకి ఏమాత్రం బాధకల్గినా నేను



హృదయం చిగిర్చింది

భరించలేను' అని అలా నిశ్చయించు కోవడంలో తృప్తి, ధైర్యమూ చిక్కాయి అతనికి.

డాక్టరుని వెంటపెట్టుకుని వచ్చాడు

'ఫరవా లేదు మానసికంగా బాగా అలసి పోయినట్టుంది కొంచెం రెస్టు తీసుకో మనండి' అన్నాడు డాక్టరు— ఇంజెక్షను యిస్తూ

పాపకికూడా యింజెక్షనిచ్చి మందురాసి యిచ్చాడు.

పిన్నిగార్ని ఉండమని మందులుకూడా తెచ్చేశాడు రామారావు.

పిన్నిగారికి ఎంతో కృతజ్ఞతలు చెప్పకుని పంపాడు.

'ఏం కావాలన్నా పిలుబాబూ' అంటూ ధైర్యం చెప్పి వెళ్లారావిడ

రమకి తెలివిరావడంకోసం ఎదురు చూస్తూ మంచందగ్గిరే కుర్చీ వేసుకుని కూర్చున్నాడు రామారావు

రమకి తెలివి వచ్చేసరికి మంచంమీద పడుకుని ఉంది చుట్టూ చీకటి టైమెంతై ఉంటుందో ఊహించుకోలేక పోయింది. అది రాత్రా పగలా అన్నది కూడా అర్థం కాలేదు తిరిగి కళ్లు మూసుకుని ఆలోచించడం ప్రారంభించింది పాప జ్ఞాపకానికి రాగానే చీకట్లో దీపం వెల్గించినట్టయింది 'పాపా, తల్లీ ఎక్కడున్నావు?' అంటూ ఆత్రంగా లేవబోయింది.

'అప్పుడే లేవకు రమా, పాప ఇదిగో ఇక్కడే నిద్రపోతూంది' అంటూ వారించాడు రామారావు అయినా వినకుండా లేచి కూర్చుంది రమ ఆ మసక చీకట్లో కళ్లు నులుముకుని చూసింది—పరిశీలనగా తన మంచంమీద దుప్పటిలో హాయిగా నిద్రపోతూన్న పాపని చూసేదాకా రమకి నమ్మకంలేదు

'డాక్టరు వచ్చి మందిచ్చి వెళ్లాడు రమా, నీకూ ఇంజక్షనే ఇచ్చాడు. రెస్టు తీసుకో'

మంచంమీద ఓరగా కూర్చుని రమ చేయి తనచేతిలోకి తీసుకుంటూ అన్నాడు రామారావు.

'నాకు బాగానే ఉంది. నన్ను లేవనివ్వండి' అంది తన చేతిని అతనిచేతిలోంచి విడిపించుకోవాలని చూస్తూ.

'వద్దు రమా, నీచేయి అలా ఉండనీ, ఎందుకు నామీదంతకోపం పెంచుకున్నావు?' వాడిఉన్న ఆమె చెక్కిలి నిమురుతూ అన్నాడు

'నాకు కోపంలేదు చేతకానితనం అంతే' ముభావంగా అంది రమ

'నాకు తెలుసు నీకు కోపం వచ్చిందని అంతేకాదు నన్ను అసహ్యించుకుంటున్నావు కదూ?'

'మేమంటేనే మీకలా ఉంది నాకెందుకు అలా ఉంటుంది! వినారే వినారే' రమ కంఠం దుఃఖంలో పూడుకుపోయింది.

'మానసికంగా నేను చాలా క్షోభపడుతున్నాను రమా, నేను యథాలాపంగా అన్న మాటకి నువ్వెంత విపరీతార్థం చేశావో ఊహించుకుంటేకూడ ఒళ్లు జలదరిస్తోంది నన్నంత నీచంగా ఊహించుకుంటున్నావా?'

'మీరలా అనడంతో నా కాళ్లకింద భూమి తొలగి పోయినట్టయింది నేనింకేం చేయగలను?' నీరసంగా అంది రమ

'నేనూ చాలా ఆలోచించి ఒకనిర్ణయానికి వచ్చాను రమా, అది నీతో చెప్పేలను కునేలోపలే మనమధ్య అనవసరంగా అడ్డుగోడలు లేచాయి అన్ని సంగతులూ వివరంగా రాస్తూ సుందరాన్ని రమ్మని రాశాను' అన్నాడు రామారావు

'వస్తున్న ధైర్యం కాస్తా వెనక్కి పోయింది రమకి

'సుందరం ఎందుకు? మన సమస్యలు మనం పరిష్కరించుకోవాలి గాని' లేచి కూర్చుందుకు ప్రయత్నిస్తూ అంది రమ.


అతను నీకూ నాకూ కూడా ఆప్తుడు అతనితో చర్చించి 'ఏపనేనా చేయడం మంచిదని తోచింది. అందుకే రమ్మని రాశాను'


'వద్దు సుందరం ముందు మన తగువులు పెట్టకండి నేను సహించలేను' ఆవేశంగా అంది రమ 'సుందరంతో ఏమీ చెప్పవద్దు మీకు తోచినట్టు మీరు చేయండి'

'నేనేం చెప్పాలనుకుంటున్నానో అడగకుండానే ఎందుకంత ఆవేశపడతావు?' అనునయిం ధ్వనిస్తూ అన్నాడు రామారావు


'ఏముంది చెప్పడానికి పాపనడిగితేగా. ఆ విషయంలో నా నిర్ణయం నేను చెప్పాను. పాపతోపాటే నేనూ. మా ఇద్దరిలో ఒకరే కావాలంటే లాభంలేదు' కంటికి చేయి అడ్డంగా పడేసుకుని పడుకుంది రమ.

(ఇంకా వుంది)




తప్పక చూడండి!
చంద్రరేఖ రా ఫిలిమ్స్ వారి
మూగజీవులు
పాటలు: శ్రీశ్రీ
సంగీతం: కోదండపాణి
కెమేరా: భాస్కర్, ప్రకాష్‌బాబు
కథ, మాటలు, నిర్మాణం, దర్శకత్వం:
జి. వరలక్ష్మి
BRP

తెలుగు చిత్రాల్లో నాయికగా నటి షీలా



ప్రతిరోజూ అభ్యంగన స్నానం

ఫొటోలు: ప్రభాకర్
వ్యాసం శ్రీనివాస్

'చెమ్మీన్' చిత్రంలో అంతర్జాతీయ ప్రశస్తి నందుకున్న తార షీలా మిల మిల మెరిసే అపరంజి మేనుకల్గిన అందాల తార షీలా సర్వదా చిరునవ్వుతో పల్కరించే సత్సంప్రదాయంగల తార షీలా యిప్పుడిప్పుడే మన తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది ప్రతిమాఫిలింస్‌లో శ్రీ రామారావుతో, కౌముదీ ఫిలింస్‌లో శోభన్‌బాబుతో నాయికగా నటించే యీమె యిప్పటికి 70 తమిళ, మళయాళ చిత్రాల్లో వివిధ్న పాత్రలను పోషించి తారాస్థాయి నందుకుంది

ఈమెకు వీణ వాయించడం, స్విమ్మింగ్ చెయ్యడం, గుర్రపు స్వారీ నిత్య కృత్యాలు భరతనాట్యం, కథక్, ట్విస్ట్ నృత్యాల్లో బాగా ప్రవేశంవుంది ప్రతిరోజూ కొబ్బరి నూనెతో అభ్యంగస్నానం చేస్తుంది సెట్టుకు వచ్చేప్పుడు తప్ప మిగతా సమయాల్లో ముఖానికి పౌడరుకూడ పూసుకోదు ఎపుడూ యీమెయింట్లో సంత



భాషలు నేర్చుకోవాలనే ఉత్సాహం,



విరామసమయాల్లో

త్పణ జరుగుతూ వుంటుంది. ఈమెకు భగవంతుడు శ్రావ్యమయినగొంతుయిచ్చినా మన దర్శక, నిర్మాతలు ఆమెచే పాడించడం లేదు అన్ని భాషలను నేర్చుకోవాలనే ప్రోత్సాహంతో ప్రతి భాషకు ఒక గురువును యేర్పాటు చేసుకుంది

ఏ పాత్రనయినా పోషించడానికి సిద్ధంమే నంటుంది షీలా. తెరపై శృంగారం ప్రేక్షకులకు రససిద్ధి చేకూర్చగల మోతాదులో వుండాలంటుంది షీలా. ముద్దులను మన చిత్రాల్లో ప్రవేశ పెట్టాల్సిన అగత్యము యేర్పడదని ఘంటాపథంగా చెప్తుంది షీలా. తాను నటివే అయినా, ఎడిటింగ్, దర్శకత్వం, సినిమాటోగ్రఫీల్లో కొంచెం విజ్ఞానాన్ని సంపాదించా అంటుంది ఆమె. మళయాళ చిత్రాల్లో వుత్తమోత్తమ పాత్రల్ని పోషించిన తనకు తమిళంలో వ్యాంప్‌పాత్రలు లభించడానికి బాధపడ్తుంది షీలా. సంసారానికి, సినిమావృత్తి ఎలాంటి అడ్డు కాదు; పోగా నటించేప్పుడు పాత్రలో పూర్తిగా లీనం గాకూడదంటుంది ఆమె మళయాళం, అరవం అనర్గళంగా మాట్లాడుతుంది. ఇంగ్లీషు, హింది, తెలుగును అర్థం చేసుకోగల విజ్ఞానం సంపాదించుకుంది. తాను తెలుగు చిత్రంలో నటించడం యిదే మొదలు అయినా, తెలుగు వాళ్ళ ట్రీట్‌మెంట్ ఎక్సలెంట్ అంటుంది షీలా.

సినీ కళాకారులకు రాజకీయాలలో జోక్యం వుండరాదు — వృత్తిలో పోటీ వుంటేనే రాణిస్తుంది అవి అంటుంది షీలా. ప్రతిరోజు 20 గంటలు షూటింగులో పాల్గొనడం అలవాటయి మూడు సంవత్సరాలయింది–అందుకే ఒక్కపూట షూటింగు లేకపోతే బోర్ కొడ్తుందిఅంటుం దామె అందరికీ మంచిగా వుంటూ, వ్యక్తి తలో కొంత సహాయంచేస్తూ మంచిగా ప్రవర్తించాలంటుంది షీలా

అప్సరస కాంతమ్మడ అనాథ యువతి వరకు, అల్ట్రా మాడర్నగర్ల్‌నుండి త్యాగమయి వరకు, త్రాగుబోతునుండి దాసీ వరకు ఏ పాత్రనిచ్చినా పరిపూర్ణంగా నటించి మెప్పించగల శక్తి – ఎప్పుడు తనకు ప్రసాదించాడని ఒక్కసారి అంటూనే, 'నటనలో తాను నేర్చవలసిన పాఠాలు చాలా వున్నాయని, 'కళ' అనంత మైనదవ్వల్ల దాన్ని గురించి తనకు అంతగా చెప్పే స్తోమత రాలేదంటుంది షీలా ●



'తెలుగువాళ్ల ట్రీట్‌మెంట్ అద్భుతంపి


పారిశ్రామికరంగంలో కె సి పి, కృషి

కె సి పి సంస్థ గత ఇరవయ్యారు సంవత్సరాల నుంచి పారిశ్రామికరంగంలో సేవ చేస్తున్నది. ప్రయివేటురంగంలో పంచదార ఫ్యాక్టరీ, మాచర్లలో సిమెంట్ ఫ్యాక్టరీ, తిరువొత్తియూర్‌లో భారీ ఇంజనీరింగు కర్మాగారం ఈ సంస్థ కృషికి నిదర్శనాలు. ఈ సంస్థ యంత్రాలతో నెలకొల్పిన ఏడు పంచదార ఫ్యాక్టరీలు దేశంలో పని చేస్తున్నాయి.


స్వంత ఫ్యాక్టరీలో [illegible] పెద్రమాంగనీస్, [illegible], ఎరువులు సల్ఫ్యూరిక్ యాసిడ్, కాన్ఫెక్షనరీ మొదలైనవి ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి దేశంలో అధిక ప్రచారంలో వుంటూ సంస్థకి అంతటా తియ్యని ఖ్యాతిని గడించి పెట్టాయి. అవి రవాణా ప్రపంచ వ్యాపారంలో ఈ పరిశ్రమలు పెరగటానికి అంగీకరిస్తూ [illegible] ఎంతో విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తున్నాయి.

'మారాలి మనం' నాటక ప్రదర్శన

విజయవాడలో జరుపబడిన నాల్గవ అఖిలభారత మద్య నిషేధపరిషత్తు సమ్మేళన సందర్భంలో శ్రీ తిపెట్టి లక్ష్మణరావు రచించిన 'మారాలి మనం' నాటక ప్రదర్శన జరిగింది. అఖిలభారత మద్యనిషేధ పరిషత్తు, న్యూఢిల్లీవారు జరిపిన నాటకారచనల పోటీలో ఈ నాటకం వెయ్యిరూపాయల బహుమతిని గెల్చుకున్నది. ఈ నాటకాన్ని మద్రాసు మేయరు డా హబీబుల్లాబేగ్ ఆవిష్కరించారు. అనంతరం యస్ డి యస్ నట సమాఖ్యవారు నాటకం హృద్యంగముంగా ప్రదర్శించారు. టిపెట్టి, బి యు మహేశ్వర్, బి శ్రీనివాసరావు, కె ఆర్ నాయుడు కె ఆంజనేయులు, బి వెంకటరావు, కె ఆర్ నాయుడు, కె ఆంజనేయులు, బి వెంకట్రావు, యస్ వి రమణ, జి మహేశ్వరరావు మాస్టర్ రవి, కుమారి సి హెచ్ సునంద, సి హెచ్ వరలక్ష్మి మొదలైనవారు చక్కగా నటించారు. నాటకానికి కె ఆర్ నాయుడు దర్శకత్వం వహించారు. ఒ. వి.



బొంబాయి ఆంధ్రమహాసభ (మహాశాఖ) పదిహేనవ వార్షికోత్సవ సందర్భంగా తీసిన చిత్రం



శ్రీలంకలో పర్యటించి మే 12వ తేదీన మద్రాసుకి తిరిగివచ్చిన శ్రీ అన్నాదురై విమానాశ్రయంనుంచి జీప్‌లో నగరంలోకి వస్తున్నప్పుడు తీసినచిత్రం. మద్రాసు మంత్రులు శ్రీయుతులు కరుణానిధి, మదియళగన్ మొదలగువారిని కూడా ఇందులో చూడవచ్చు



'అమాయకుడు'లో విజయలలిత.

చిత్రసమీక్ష

అమాయకుడు

పవిత్రమైన ప్రేమ ప్రాణమిస్తుంది గాని బలితీసుకోదని రూపిస్తూ— డబ్బు, ప్రేమ, అమాయకత్వం మధ్య నలిగిన కథ 'అమాయకుడు.'

అమ్మా నాన్నా లేని రాజా అనే అమాయకుడు ఉద్యోగంకోసం తిరుగుతూ 'మేరమ్మ' ఇంట్లో స్థానం సంపాదించుకుంటాడు ఉద్యోగం వేటలో అతనికి రాణి పరిచయమవుతుంది తను పేద దాన్నని దాసీపని చేసుకుంటున్నానని రాజాతో చెబుతుంది శ్రీమంతురాలైన రాణి రాజా అమాయకత్వం ఆమెని ఆకర్షించింది అతనితో పరిచయం పెంచుకుంటుంది రాజా అమాయకత్వం అతనికి ఉద్యోగంకూడా చూపి పెడుతుంది అది రాణీ బాబాయిగారి కంపెనీయే. పేద ధనికవర్గాల మధ్య భేదాలు బాగా ఎరిగిన ఆ బాబాయి రాణీ రాజాల మధ్య ప్రేమని అంగీకరించడు దానితో కొంత రసాభాస జరుగుతుంది.

అంతటితో అమాయకత్వానికి అవకాశం లేదంటూ సినిమాకథ ముగుస్తుంది!

ఈ చిత్రానికి మరో హిందీ చిత్రం మాతృక దానికి తెలుగుతనం తీసుకురావడానికి చేసిన మార్పులూ చేర్పులూ అసహజంగా లేవు పట్నంలో శాలిబండ హీటలోను—పాట చిత్రీకరణలోను కొత్తదనం బాగా కనిపిస్తుంది

గుమ్మడి, కృష్ణ, రేలంగి, ముక్కామల, అల్లు రామలింగయ్య, జమున, జి వరలక్ష్మి, విజయలలిత, కల్యాణ మొదలైన నటీనటులు పాత్రోచితంగా నటించి చిత్రాన్ని రక్తికట్టించారు

అడ్డాల నారాయణరావు చిత్రానికి దర్శకుడు బి శంకర్ సంగీతం కూర్చారు ఉదయశ్రీ మోహన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ వారి ఈ చిత్రానికి ఎం శంకరయ్య, వెంకట నర్సయ్య నిర్మాతలు.

—సికరాజు

సినిమా

మాధవి పిక్చర్స్ చిత్రం ఇన్‌డోర్ షూటింగును సారథిలో జరుపుకుంటుంది. ఎండలు విపరీతంగా వుండడంవల్ల మొదటి షెడ్యూలును ఊటీలో జరపడానికి నిశ్చయించి నిర్మాత శ్రీ అంబవేయులు తన యూనిట్‌ను మె రెండు వారంలో ఉదక మండలానికి తరలించారు దర్శకులు శ్రీ కె ఎస్ ప్రకాశరావు, అక్కినేని నాగేశ్వరరావు, జమునలు వెళ్తున్నారు పెండ్యాల నాగేశ్వరరావు సమకూర్చిన రెండు పాటలకు జమున, నాగేశ్వరరావులు యీ షెడ్యూలులో అభినయిస్తారు నంది సంభాషణలు వ్రాసిన యీ కథలో జగ్గయ్య, రంగారావు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, కె వి చలం, కాంచన యితర ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

* * *

శ్రీ ఎన్ టి రామారావు దర్శకత్వంలో ఎన్ ఎ టి అండ్ రామకృష్ణా కంబైన్స్ వారి విరచితంబయిన 'వరకట్నం' చిత్రం షూటింగు మె 8న వరికొండ గం 10-20 కు వాహిని 5వ



'రాజయోగం'లో కృష్ణవేణి.

'సినీ వార్త'

ఫ్లోర్‌లో ప్రారంభమైంది శ్రీ త్రివిక్రమరావు కొబ్బరికాయ కొట్టి షూటింగు కార్యక్రమాన్ని ప్రారంభించారు మొదటి షాట్ రామారావును పెండ్లికుమారుని గెటప్‌లో రవికాంత్ చిత్రించారు ముహూర్తానికి చిత్ర పరిశ్రమలోని హేమాహేమీలందరూ వచ్చారు అందరి పేర్లు వ్రాయడం వీలుగాక ముఖ్యులయిన కొందరి పేర్లు ఉటంకిస్తాను శ్రీ నాగిరెడ్డి, చక్రపాణి, డి వి ఎస్ రాజు, కృష్ణ కుమారి, పుండరీకాక్షయ్య, జగన్నాథరావు, పద్మనాభం, ఘంటసాల, ఎస్ భావనారాయణలు వచ్చి ఎన్ టి ఆర్, త్రివిక్రమరావులకు తమ శుభాకాంక్షల నందచేసారు చిత్రంలోని ముఖ్య భూమికల్ని రామారావు, కృష్ణ కుమారి, నాగభూషణం, సావిత్రి, సత్యనారాయణ, పద్మనాభం, రాజనాల, అల్లు రామలింగయ్య ధరిస్తున్నట్లు, సంగీతాన్ని టి, వి రాజు వినిపిస్తున్నట్లు నిర్మాత త్రివిక్రమరావు వెల్లడించారు మూగామి వస్తున్నందువల్ల షూటింగును యిప్పుడు పెట్టుకోవలసి వచ్చిందని, మొదట్లో, 'కోడలు దిద్దిన కాపురం' నిర్మించదల్చామని, కానీ ఏప్రెల్ 25న హైదరాబాదు నుండి రాగానే 'వరకట్నం' కథను నిర్ణయించుకుని, నటీనటులను ఎన్నిక చేసామని చెప్పారు

నిర్మాతయిన జానపద నాయకుడు

జానపద నాయకుడిగా సముచిత స్థానాన్ని సంపాదించిన టి ఎల్ కాంతారావు యిప్పటికి నిర్మాత అయ్యాడు ఆయనకు భార్యపై యెనలేని అనురాగం అభిమానం అని మరొకసారి బుజావు చేసుకున్నారు తన సంస్థకు హేమా మూవీస్ అని పేరుపెట్టి, ఏప్రెల్ 8 నుంచి మంచి రోజు అని జ్యోతిష్కులు చెప్పడం వల్ల వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో గోల్డెన్ స్టుడియోలో తమ 'సప్తస్వరాలు' షూటింగును మొదలెట్టారు. శ్రీ త్రివిక్రమరావు స్విచ్ ఆన్ చేసారు మాష్టర్ సత్యం క్లాప్ కొట్టారు మొదటి షాట్ మాష్టర్ రాజాపై అన్నయ్య తీసారు శ్రీ బి వి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టారు తొలిరోజు జరిగిన షూటింగు వివరం!

అది భువనేశ్వరీ నిలయం అక్కడ విద్యారణ్యస్వామి నిరంతర పూజలో నిమగ్నులై వుంటూ ఆ దేవిని మనసారా ప్రార్థిస్తూ, బుద్ధిమంతులయిన శిష్యుల్ని తయారు చేస్తూ వుంటారు అలా విద్యాబుద్ధులు అభ్యసించిన మానవోత్తముడే కాంతారావు విద్యారణ్య స్వామిగా నాగయ్య నటిస్తున్నారు



'చల్లని నీడ'లో సావిత్రీదేవి, జగ్గయ్య.



'భామావిజయం'లో రాజశ్రీ

వాగయ్య భవం పరిక్షించాలి ప్రతి రాగానికీ కొంత జీవస్థాయి వుంటుంది ఆ శృతి స్థానాన్ని పరిపక్వంగా అన గల్గినప్పుడే రాగం రక్తి కడుతుంది

కాంతారావు ఇదంతా మీ ఆశీర్వాదబలం నాన్నగారూ! అనడంతో దర్శకులు 'కట్' ఓ కే అన్నారు వీటూరి సంభాషణలు వ్రాసారు టి వి రాజా సంగీతాన్ని విన్పిస్తున్నారు బి కృష్ణ కళాదర్శకత్వాన్ని, అన్నయ్య కెమరాను ప్రొడక్షన్ నిర్వహణ బాధ్యతలను వెంచురామయ్య నిర్వహిస్తున్న యీ జానపద చిత్రంలో రాజశ్రీ, రాజనాల, ధూళిపాళ ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు

ఒళ్లంతా కళ్లే!

సునందిని పిక్చర్స్ నిర్మిస్తున్న జానపద చిత్రంయొక్క షూటింగు వాహిని స్టుడియోలో మే 5 నుండి 21 వరకు జరుగుతుంది ఈ షెడ్యూలుతో సగంపిక్చర్ పూర్తవుతుందని నిర్మాత మల్లికార్జునరావు వెల్లడిస్తూ, విఠలాచార్య ఒక్క నిమిషాన్నికూడ వృథాపుచ్చడం లేదని, కాంతారావు, కృష్ణ కుమారి, త్యాగరాజు, విజయలలితలు తమ సంపూర్ణ సహకారాన్నిచ్చి చిత్రాన్ని వేసుకున్న షెడ్యులుకన్నా ముందుగా పూర్తిచేసేందుకు తోడ్పడుతున్నారని వ్యక్తపర్చారు ఏప్రిల్ 8 న జరిగిన షూటింగును గూర్చి తెలుసుకుంటారా!

అది త్యాగరాజు విలాసమందిరం. అతనికి ఒళ్లంతా కళ్లువుంటాయి ఏమిటబ్బా అని ఆశ్చర్యపోయేరు సుమా! ఈచిత్రంలో త్యాగరాజు మహామాంత్రికుడు అతనికి వేసిన గెటప్ అలాంటిది కాస్ట్యూమ్సు నిండా కళ్లువుంటాయి కారణం యీ మాంత్రికుడి ప్రాణం కళ్లల్లోనేవుంది ప్రతి మనిషికి వుండేవి రెండేకళ్లు గదా! మరి యీ మాంత్రికుడి ఆయుస్సు ఎందులో వుందో చిత్రంచూసి మీరే నిర్ణయించండి అప్సరసల్లాంటి కృష్ణకుమారి, విజయ

సినిమా డైరీ

● మధుపిక్చర్స్ "పన్ దయం' తమిళ చిత్రాన్ని తెలుగులో నిర్మిస్తున్నారు ముఖ్య పాత్రలను శోభన్ కృష్ణ, విజయ నిర్మలలు పోషిస్తారు

● హైద్రాబాదుకు చెందిన శ్రీ శ్రీధరరెడ్డి చిత్రంలో నాగేశ్వరరావు నటించేందుకు అంగీకరించారు

● జెమినీగణేష్, నాగేశ్వరరావు అన్నదమ్ములుగా నటించిన "మాదర్‌కుల మాణిక్యం'యిప్పుడు మళయాళంలో నిర్మింపబడుతూవుంది

● వీనస్ పిక్చర్స్ ఈస్టుమన్ కలర్‌లో నిర్మిస్తున్న "పూలరంగడు" తమిళ చిత్రంలో గీతాంజలి విజయనిర్మల తెలుగులో వాళ్లు వేసిన వేషాల్నే వేస్తున్నారు

● హృషీకేష్ పిక్చర్స్ వారి "అందంకోసం పందెం"లో ఒక ముఖ్యపాత్రను త్యాగరాజు ధరిస్తున్నారు

● విరల్ కంబైన్స్ నిన్నే పెండ్లాడుతా' చిత్రం పదిరీళ్లు తయారైంది

● తారక రామా పిక్చర్స్ నిర్మించే సాంఘికాన్ని శ్రీ బి ఎ సుబ్బారావు డైరెక్టుచేస్తారు

● అంయారన్ మూవీస్ నీయుం—నానుం" తమిళ చిత్రంలో సావిత్రి రవిచందర్ అక్కాతమ్ముళ్ళుగా నటిస్తున్నారు

● మద్రాసు ఫిలిం ఫ్యాన్స్ అసోసియేషన్ మద్రాసులోని మేకలాధియేటర్లో మూడుహంగేరియన్ చిత్రాల ప్రదర్శనలను ఏర్పాటు చేసారు

● ప్రముఖ హాలివుడ్ నటులు రిచర్డ్ బర్టన్, రెక్స్ హారిసన్‌లు స్టాన్లీడోనే నిర్మించే "స్టేర్ కేస్" లో నటించేందుకు అంగీకరించారు

● సెప్టెంబరు 15న కార్క్‌లో జరుగనున్న అంతర్జాతీయ చిత్రోత్సవంలో పాల్గొనడానికి "తక్‌దీర్"చిత్రం ఎన్నిక చెయ్యబడింది

● దేవానంద్ నిర్మిస్తున్న "ప్రేమ్ పూజారి" హింది చిత్రం తమ యూనిట్‌ను యూరప్‌కు తరలిస్తున్నారు

● శ్రీ దేవి కంబైన్స్ "చుట్టరికాలు" చిత్రంలో ఆలెన్‌జిల్ అనెడి ప్రఖ్యాత కాబ్రాడ్యాన్సరు నృత్య ప్రదర్శనాన్ని చూడ గలరు

● క్యారెక్టరు నటి శ్రీమతి జి వరలక్ష్మి కుమార్తె సౌభాగ్యవతి కనకదుర్గకు చిరంజీవి సూర్యనారాయణ మూర్తికి త్యాగరాయ నగర్ లోని అమరావతి కళ్యాణ మండపంలో మే 9 న వైభవంగా వివాహం జరిగింది

● ప్రముఖ తమిళ గుణచిత్ర నటుడు శ్రీ సుందరరాజన్ గత శుక్రవారం బాలాజీనగర్‌లో నూతన గృహ ప్రవేశం చేశారు

● డింపిల్ ఫిలింస్ నిర్మించే గాన్వర్" చిత్రంలో రాజేంద్రకుమార్ నాయకుడిగా నటిస్తున్నారు

● ఎస్ కళ్యాణరావ్ అండ్‌కంపెనీ 'గోదావరి పుష్కర మహిమ" డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు ఈచిత్రం యొక్క పాటలరికార్డింగ్ మే 4న విక్రంస్టుడియో శ్రీ ఎస్ భావనారాయణ అధ్వర్యంలో జరిగింది ఈ చిత్రాన్ని శ్రీ సురటి దుర్గారావు నిర్మిస్తున్నారు



'పంతాలు—పట్టింపులు'లో రమాప్రభ.

లలితలను తన ప్రియురాళ్ళుగా చేసుకోదల్చి విశ్వప్రయత్నాలు చేస్తాడు. కానీ తన ప్రాణాన్నే పోగొట్టుకుంటాడు. ఈచిత్రంలో కోదండపాణి సంగీతాన్ని విన్పిస్తున్నారు'

*   *   *

మనందిని సంస్థలో నటించే నటీ, నటులకు మేకప్‌చేసింది ఎవరా అని నిశలా చార్యను ప్రశ్నించాము. ఆయన ఒక మూలగా నిలబడివున్న 20 ఏళ్ల కుర్ర వాడ్ని చూపించారు. అతడే సాంబయ్య. వయస్సు చిన్నదే. అయినా మేకప్ చెయ్య

సినిమా

డంలో సిద్ధహస్తుడనిపించాడు.

బంధుత్వంతెలియక పెరిగిన వైషమ్యం

లాల్ సోదరులు నిర్మించిన సంస్థయే ప్రతిమామూవీస్. వీరి చిత్రానికి సంభాషణలు వ్రాసినది శ్రీమతి లత. వీరి చిత్రంలో నాయకుడు శ్రీ ఎన్. టి. రామారావు మళయాళనాయిక షీలా ప్రథమంగా నాయికగా నటిస్తున్న తెలుగుచిత్రం యిదే. టి. వి. రాజా సంగీత దర్శకత్వంలో ఆంగ్లో—

పాడిన ఆంగ్లో—అమెరికన్ పాటలున్నా చిత్రం లోని ప్రత్యేకత వీరి షూటింగు మే 10 నుండి విజయా స్టుడియోలో ప్రారంభమైంది శ్రీ ఎస్ డి లాల్ దర్శకత్వం, ఎస్ ఎస్ లాల్ ఛాయాగ్రహణం నిర్వహించే యీ సాంఘిక చిత్రంయొక్క మొదటి షెడ్యూలలో శ్రీ రామారావు, షీలా, పదిమంది ఆంగ్లో-యిండియన్స్ పాల్గొన్నారు ఈచిత్రంలో రాజవాల, రామారావు తండ్రి కొడుకులు కానీ ఆఖరి



'మనసంసారం'లో భారతి

వరకు వీరి బంధుత్వం యిద్దరికీ తెలియదు అందుకే ఒకరిపై మరొకరికి విద్వేషం, వైషమ్యం పెరుగుతుంది

*   *   *

రాజవంశంలో పుట్టిన కాంతారావు ఒక బెస్తవాడింట్లో పెరిగి పెద్దవాడవుతాడు రాకుమార్తె గీతాంజలి ఒక నర్తకి యింట్లో పెంచబడ్తుంది మహారాణి పుష్పకుమారి తనభర్తకు దూరమై కన్న బిడ్డల్ని పోగొట్టుకొని వరహాలశెట్టి యింట్లో దాసిగా పనిచేస్తుంది మేనల్లుడు సత్యనారాయణ బుద్ధిమంతుడయ్యాడని



'రాము'లో జమున్న, రామారావు

మురిసిపోయిన మహారాజా రాజనాలకు వెన్నుపోటు తగుల్తుంది అతడు నీచుడౌతాడు కాకరాల నూరిపోసిన దుష్టనీతులు సత్యనారాయణను దుర్మార్గుడ్నిగా మారుస్తాయి వీళ్ళు ఏగతి పాల్పడతారు? తల్లిదండ్రులు తమ కన్నబిడ్డల్ని చేరుకోగలరా? సత్యనారాయణ ఏమౌతాడు? అనేది అంశాలను 'రాజయోగం' చిత్రంలో మీరు చూస్తారు సుబ్బరామదాస్ దర్శకత్వంలో యీ చిత్రం సర్వాంగ సుందరంగా తయారయ్యేందుకు నిర్మాత వీరరాజా సకల సదుపాయాల్ని సమకూర్చారు

స్టీమ్‌లాంచిలో ఛేజింగ్ సీన్స్

చిన్ని బ్రదర్స్ 'కుంకుమ బరిణె' యూనిట్ హైదరాబాదు పరిసరప్రాంతాల్లో ఔట్‌డోర్ దృశ్యాలను ముగించుకుని మే 5న మద్రాసు చేరుకున్నారు. మారువేషాల్లో అంజలీదేవి, శోభన్‌బాబు, పద్మనాభం, గీతాంజలి, విలన్ రాజనాలను ఏడిపించే పాటను దర్శకులు వేదాంతం రఘు



'సుడిగుండాలు'లో సుకన్య



'తిక్కశంకరయ్య'లో జయలలిత.

వయ్యి చక్కగా చిత్రించారు దుర్గా కెమెరా అద్భుతంగా పల్కింది వికారాబాద్ అనేడి చోట యిహా పాట చిత్రీకరణ జరిగింది ఇదిగాక స్టీంలాంచిలో రెండురోజుల పాటు ఛేజింగ్‌సీన్సు చిత్రీకరింప బడ్డాయి ఈ పౌరాణిక చిత్రం యిప్పటికి పదిరీళ్లు పూర్తయింది సముద్రాల జూనియర్ రచన పాగించిన యీ చిత్రంలో ఆదినారాయణ రావు అమృతాన్ని సంగీతంలో చిలికించారు. ముఖ్య పాత్రలను అంజలీదేవి, కాంతారావు రంగారావు శోభన్‌బాబు, రాజశ్రీ, పద్మనాభం, గీతాంజలి, రాజనాల, గుమ్మడి (గెస్టు), గాక భీమరాజు, ఆనందమోహన్‌లు ధరిస్తున్నారు ఈ చిత్రాన్ని ఎడి



మనసంసారం'లో భారతి

టింగు టేబిలుపై వుంచడమే తరువాయి' నాగేశ్వరరావు నటించనున్న 'మహాకవి క్షేత్రయ్య' ప్రారంభ మవుతుందని నిర్మాత ఆదినారాయణరావు వెల్లడించారు

దేశమంతా గాలించినా దొరకలేదు!

'సుడిగుండాలు' జూన్ 14న రిలీజ్ చేస్తున్నా హిందీ ఎజిటేషన్ మూలంగా సెంట్రల్ అవార్డ్సు కాస్త ఆలస్యమయ్యేట్లుంది ఇంగ్లీషు సబ్ టైటిల్స్ వేయించి, 'సుడిగుండాలు చిత్రాన్ని అంతర్జాతీయ పోటీకి పంపదల్చుకున్నాం అన్నారు దర్శక, నిర్మాత ఆదుర్తి అయితే 'విశాల నేత్రాలు' మాటేమిటి అని ప్రశ్నించాము.

సినిమా



'పూలపిల్ల'లో పుష్పలత

ఆ ప్రోగ్రాము యొక్క కుదరదండీ, ఆ చిత్రంలో నాయిక వేషానికి దేశమంతా గాలించాను ఎక్కడా కన్పించలేదు తీరా కె ఆర్ విజయను నాయికగా ఒకే చేస్తామనుకునేసరికి ఆమె నిండుచూలా లయింది

పైన 'అన్నపూర్ణ' చిత్రాన్ని సెప్టెంబరులో మొదలెడ్తాను నాయకీ నాయకులుగా జమున, నాగేశ్వరరావు ఉంటారు ఇదిగాక మూడు హిందీ చిత్రాలను డైరెక్టు చెయ్యాలి, అన్నారు ఆదుర్తి

* * *

సారధిస్టుడియోస్ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నిర్మిస్తున్నారు దర్శకత్వాన్ని శ్రీ వి మదు



నటి వి. హేమ.

మీకు తెలుసా?

ప్రముఖ నటుడు శ్రీ గుమ్మడి ప్రతి ఏడాది వేసవికాలంలో ఏదో హిల్‌స్టేషన్‌కు పోవడం అలవాటు ఈ సారి నందిహిల్స్‌కు వెళ్లారు

నటుడు త్యాగరాజు ఎం ఏ (ఫిలాసఫీ) చదువుతూ వుండేప్పుడు సినిమాపై మోజుగల్గి మద్రాసుకు వచ్చేసాడు

ప్రఖ్యాత ఛాయాగ్రాహకుడు శ్రీ ఎం కె రాజు జనరంజని పిక్చర్స్ 'చల్లని నీడ' ఔట్‌డోర్ దృశ్యాన్ని చిత్రీకరించే సమయంలో కాలుజారి క్రిందపడ్డారు 28 అడుగుల ఎత్తునుండి క్రిందపడ్డ రాజుకు తలపై బలమయిన గాయం తగిలింది

హాస్యనటుడు బాలకృష్ణ మదనపల్లినుండి తిరుపతికి సతీసమేతంగా కారులో వచ్చేప్పుడు బాకరాపేటదగ్గిర యాక్సిడెంట్ జరిగింది కారు బోల్తా పడిందేగానీ ఆ ఏడుకొండలవాడి దయ వల్ల యెవ్వరికీ గాయాలు తగల్లేదు

ప్రముఖ విలన్ రాజనాలకు తెల్లటి షార్క్‌స్కిన్ గుడ్డలంటే చాలా యిష్టం ఆ గుడ్డను ఎంతధరయిచ్చి అయినా సరే వెంకు ఒక జత కొనక మానరు

హేమా మూవీస్ 'సప్తస్వరాలు'లో కాంతారావుకు చిన్నవయస్సు వున్నప్పుడు కన్పడే రూపంలో ఆయన పెద్దకుమారుడు ప్రతాప్ కన్పిస్తాడు

కథా రచయిత పీటూరికి హోటలులో కూర్చుంటేనే గానీ మూడ్ రాదట కలం కదలడానికి

సూదనరావు నిర్వహిస్తున్నారు సంగీతాన్ని శ్రీ సాలూరి రాజేశ్వరరావు సమకూర్చారు ప్రస్తుతం కథయొక్క తీరు, తెన్నూను శ్రీ డి మదుసూదనరావు తీవ్రంగా ఆలోచిస్తున్నారు - స్క్రిప్టు, సంభాషణలు

శ్రీ ... శెట్, ... ఏర్పాటు జరుగు తుంది శ్రీ మధుసూదనరావు అధ్వర్యంలో నిర్మితమయ్యే యీ సాంఘిక చిత్రం చక్కటి ప్రమాణాల్లో ఉంటుందనటానికి గతంలో వారి విజయాలే నిదర్శనం

నెల తిరగకముందే

ఎనిమిదిరీళ్ల చిత్రం

పోలీసు యినస్పెక్టరుగా శోభన్‌బాబు, కానిస్టేబిలుగా చలం, శ్రీమంతుడిగా గుమ్మడ పాల్గొన్న ముఖ్యమయిన సన్ని వేశాలని దర్శకుడు కె. బాలచందర్ ఏ.వి.



'భామావిజయం'లో కాంచన.

స్టుడియోలో రమణీయంగా చిత్రీకరించారు. ప్రసాద్ ఆర్ట్సు నిర్మిస్తున్న 'సత్తెకాలపు సత్తెయ్య' చిత్రం రాకెట్‌వేగంగా నిర్మిత మౌతూవుంది. ఆదుర్తి నరసింహమూర్తి సహకారంతో బాలచందర్ చిత్రాన్ని ప్రేక్షక జనరంజకంగా తయారుచేస్తున్నారు. వారికి నిర్మాత ప్రసాద్ సహకరిస్తున్నారు. శ్రీ ఎం. ఎస్ విశ్వనాథం తన హస్తవాసితో అమోఘమయిన బాణీలను విన్పిస్తున్నారు. ముఖ్యపాత్రలో శోభన్ బాబు, చలం, గుమ్మడి, రాజశ్రీ, విజయలలిత, జెమిని బాల, ఆనందమోహన్ కన్పిస్తారు. చిత్రం ప్రారంభించి నెలతిరక్కముందే ఎనిమిది

శ్రీ వాణీ సాహిత్య క్రాస్‌వర్డ్ పజిల్ నెం. 9


Licensed by the District Collector Warangal I /No 1 Dt 8—10—67
(ఈ పజిల్ తాలూకు కీ సొల్యూషన్ జిల్లా కలెక్టరుగారి కార్యాలయమునా సీలు చేయబడినది)

రూ. 800 లు

పోటీచేసి గెలుపొందండి !

మొదటి బహుమతి రు 400 రైట్ ఆన్సర్
రెండవ బహుమతి రు 250 ఒక తప్పు ఆన్సర్
3 వ బహుమతి రు 150 రెండు తప్పుల ఆన్సర్

నిఘంటువు శబ్దార్థచంద్రిక



ముగింపు తేది : 5—6—1968

ఆధారములు

అడ్డము :- 1. భూతభవిష్యద్వర్తమానములెరిగిన మహాకవి 3. పూర్వము రాజులు దీనిపై నెక్కి యుద్ధమునకు వెళ్లెడివారు 6. నిండు జవ్వనమైన విరహిణులను వేధించుటయే యతని పనియట 8. ఇది రానివాడు పశువుతో సమానమంటారు 9. నిర్మించువాడు 10. దూలములు లేకుండా కట్టిన యిల్లు 12. సత్సంతానముచే వంశముయొక్క ఇది కాపాడబడుచున్నది 13. సాధారణముగా దీనికి తడి యుని వాడుందురు 15. వివాహాది శుభకార్యములందు చాలామంది దీన్ని యేర్పాటు చేస్తారు 19. అగ్నిసాక్షిగా పెండ్లాడిన పెండ్లాము 20. మృగేంద్రుడు 23. ఇది నిజమనుట భ్రాంతియే 24 తెల్లకలువల తీగ.

నిలువు — 1. పార్వతి 2. ఇతనియింట కుడువరాదంటారు పెద్దలు 3. కొంద రితనిని పూజిస్తారు 4. సంతానహీనులు తరచు యితరుల పిల్లలను ఇది చేసుకొనుటకద్దు 5. ఈ వృత్తి నవలంబించువారు నిజముగా మనకు ప్రాణదాతలే 7. ఎడతెగకుండా కురిసే వర్షము 11. దర్జీవానికిది ముఖ్యమైన పనిముట్టు 12. దూరస్థులైనను దీనివల్ల ఒకరికొకరు సన్నిహితులగుట సహజము 14. స్త్రీలకిది కొంత అందమునిచ్చును 16. పసిపాపలను చూచినప్పుడు వారికిది పెట్టాలనిపిస్తుంది 17. నారదుని వీణ 18. పంచేంద్రియములలో నొకటి 21. మిక్కిలి స్వల్పమైన కాలము 22. భగవంతు డితని హృదయమందు బంధితుడని భక్తులు చెప్పుదురు.

కూపను ఒక్కింటికి ఒక్క రూపాయి మాత్రమే

నిబంధనలు :- 1. కూపనులు తుడుపులు, కొట్టివేతలులేకుండా తెల్లకాగితముపై చదరము గళ్ళరూపములో గీసి చక్కగా సిరాతో వ్రాసి పంపవచ్చును. లేదా 25 పైసల పోస్టేజి పంపినచో అచ్చు కూపనులు పంపుదుము. కాని లిస్టు రూపములో వ్రాయబడిన కూపనులు చెల్లనేరవు. 2. ప్రవేశరుసుము ప్రతికూపనుకు ఒక్క రూపాయి చొప్పున నగదురూపమునగాని, మనియార్డర్ లేక క్రాస్‌చేయని పోస్టల్‌ఆర్డర్ ద్వారాగాని పంపాలి. మనియార్డరైనచో M.O.రసీదు కూపనులతో తప్పక జతచేసిపంపవలెను లేనిచో కూపనులు పోటీలో నుంచబడవు. 3. ఒకపేరుతో రెండు కూపనులకంటె యెక్కువ పంపరాదు. ప్రతి కూపనుపైన మరియు పోస్టల్‌ఆర్డరు, మనియార్డర్‌ఫారములవెనుకభాగమున తప్పక పోటీదారుని పూర్తిపేరు, అడ్రసు వగైరా విశదముగా వ్రాయవలెను. 4. కూపనులు ముగింపుతేది సాయంత్రం 8 గంటలలోపుగా మాకు చేరునట్లు పంపాలి నియమిత సమయందాటినతరువాతవచ్చిన కూపనులు పోటీలో చేర్చబడవు. 5. ఈ పజిల్సులో ప్రతిపోటీదారు తానుపంపే రైటు మొదలు రెండు తప్పులవరకుగల ప్రతి కూపనుకు బహుమతిపొందవచ్చును. 6.A. కీ సొల్యూషను మరియు విజేతల లిస్టు ముగింపు తేది తరువాత ఒక వారములోపుగా ఆంధ్రపత్రిక తెలుగు దినపత్రికలో ప్రకటించబడును. అట్టి లిస్టు కొత్తపజిల్‌కూపనులు వగైరా ప్రత్యేకముగా కావలసినవారు 25 పైసల పోస్టేజిపంపి పొందవచ్చును. 6.B. తమ కూపనుల పునఃపరిశీలనకోరే పోటీదారులు విజేతల లిస్టు ప్రకటించబడిన తేదీలగాయతు 30దినములలోపుగా రూ. 5లు స్క్రూటినీ ఫీజు క్రింద మనియార్డరుద్వారా పంపుతూ ఒకదరఖాస్తు స్క్రూటినీ కమిటీ చైర్మన్‌గారిపేర వ్రాసి M.O. రశీదు దానితో తప్పక జతపరచి మేనేజర్ అడ్రసుకు పంపవలెను. అప్పుడు వీలైనంత త్వరలో కమిటీ నిర్ణయాన్ని పోటీదారులకు తెలుపుదుము. అట్టిపోటీదారులు విజేతలైనచో రావలసినబహుమతి మొత్తముతోపాటు స్క్రూటినీ ఫీజుకూడ తిరిగి పంపించబడును. కానిచో స్క్రూటినీ ఫీజు వాపసుచేయబడదు. నిర్ణీత గడువు దాటిన తరువాత ఎట్టి ఆక్షేపణలు అంగీకరింపబడవు. 7. కీ సొల్యూషన్‌లోని మాటకు సరిపోని ప్రతిమాట ఒక తప్పుగా నెంచబడును. 8. ఈ పజిలు తాలూకు అన్ని విషయములలో మేనేజరుదే తుదినిర్ణయము. 9. ఇండియాలో తప్పయితర దేశములలో నివసించువారు ఈ పోటీలో పాల్గొనుట నిషేధించడమైనది. 10. పై నిబంధనలు ప్రభుత్వ రూల్సునను సరించి రూపొందించబడినవి. కావున పోటీదారులెల్లరు పాటించి సహకరించ గోరుచున్నాము. 11. కూపనులు మనియార్డర్లు ఈ దిగువ అడ్రసుకు మాత్రమే పంపాలి.

The Manager, Sri Vani Sahitya Puzzles, Warangal-2. (A.P.)

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాత ప్రతులని తిప్పించుకోగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్ళల అతికించిన, స్వంత చిరునామాగల కవరు కూడా పంపాలి స్టాంపులు మాత్రం పంపరాదు స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజీకల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు

నవలలు

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పి పంపిస్తాము వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగు మాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీల పరిమిత ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింప బడుతాయి

కార్టూన్లు

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్లు తిప్పి పంపకోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి స్టాంపులు మాత్రం పంపరాదు

పరా వ్రాతప్రతులనీ కార్టూన్లనీ వీలు వెంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాల చేస్తాము కాని, వాటి విషయమయి ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్లు పంపగలరు

సంపాదకుడు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

సినిమా

రీళ్ళ చిత్రం తయారయిందంటే నిర్మాత కృషిని శ్లాఘించితీరాలి ఈ చిత్రాన్ని పూర్ణావారు ఆంధ్రాలో విడుదల చేస్తారు

*   *   *

తారా ప్రొడక్షన్స్—'ప్రేమపాశాలు' అనే చిత్రాన్ని ప్రముఖ తారాగణంతో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు స్క్రిప్ట్ వర్క్ పూర్తి కావచ్చింది అతి త్వరలో సెట్స్‌కి వెళ్ళాలనుకుంటున్నారు శ్రీ సి ఎస్ రావు దర్శకత్వం వహించే ఈ వినోదమయ శృంగార చిత్రానికి రచన టి పి మహారథి, నిర్మాణం ఎ కోటేశ్వర రావు


నరసచిత్ర

'నరసచిత్ర' అనే నూతనసంస్థ తొలి సాంఘిక చిత్రాన్ని నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు దీనికి కథారచన అని సెట్టి సుబ్బారావు, కెమెరా వరదరాజన్, కళ రంగారావు, కూర్పు బి గోపాలరావు, నృత్యం వేణ గోపాల్, దర్శకత్వం ఎ యస్ అప్పారావు నిర్వహిస్తున్నారు

—శ్రీనివాస్



'వినాయకి పాపలు'లో జమున-జగ్గయ్య



ఉత్తరాలు

(2-వ పేజీ తరువాయి)

నాల్గవ అఖిలభారత తెలుగు రచయితల మహాసభలు—1968


మే 31, జూన్ 1, 2 తేదీలలో నాల్గవ అఖిల భారత తెలుగు రచయితల మహాసభలు హైదరాబాదులో జరిపేందుకు కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి. ఈ మహాసభల ఆహ్వాన సంఘానికి, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, అధ్యక్షులుగా ఉండుటకు అంగీకరించారు. మొదటి రోజు కార్యక్రమ ప్రారంభం జరిగాక, తక్కిన రెండు దినాలు సాహిత్యగోష్ఠులు జరుగుతాయి. "తెలుగు— భాష— నేటి సమస్యలు— అవసరాలు" మరియు "తెలుగులో సాహిత్య విమర్శ— దాని స్వభావ స్వరూపాలు" అన్న విషయాలపై సాహిత్య చర్చలు జరుగుతాయి. యీ చర్చలలోనూ, కవి సమ్మేళనంలోనూ పాల్గొనదలచిన ప్రతినిధులు తమ పేర్లు ప్రధాన కార్యదర్శికి సూచింప కోరుతున్నాం. భారతీయ భాషల గురించి ఒక సాహిత్య సమావేశం కూడా ఏర్పాటవుతోంది. ఇదేకాక, ఒక ప్రత్యేక సంచిక, ఆంగ్ల, ఆంధ్రభాషల్లో వెలువడుతుంది. రచయితలు, ప్రతినిధులు తమ రచనలు పంపవచ్చును. సముచితమైన వాటిని ప్రచురించెదము. విస్తృతస్థాయిలో పుస్తక, చిత్రలేఖన ప్రదర్శన కూడా ఏర్పాటు కానున్నది. రచయితలు, చిత్రలేఖకులు, ప్రచురణ కర్తలు తమ గ్రంథాలు, చిత్రాలు కార్యాలయానికి పంపమని మనవి చేస్తున్నాము. ఈ మహాసభల సందర్భంలో చర్చించాలనుకున్న తీర్మానాలు గూడా ప్రతినిధులు త్వరలో పంప కోరుతున్నాం. త్వరలోనే విపులమైన కార్యక్రమం వెలువడుతోంది. ఇప్పటికే అఖిలాంధ్ర నుంచి, రెండువందలపైగా ప్రతినిధులుగా చేరారు. ప్రతినిధులకు రైలు కన్సెషను లభిస్తుంది. రచయితలు, మిత్రులు, మాకు తెలియని మీ మిత్రుల చిరునామాలు కూడా పంపి, సభలకు వచ్చి, మాతో సహకరించ కోరుతున్నాము.

దామోదరం సంజీవయ్య— పోతుకూచి సాంబశివరావు,
అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి.

అభినందనలు

ప్రముఖ హీరోలు ఇరువురు జాకీర్ హుస్సేన్ (రాష్ట్రపతి) గారిచే గౌరవింపబడి "పద్మశ్రీ" బిరుదు ప్రదానము చేయబడిన సందర్భాన్ని పురస్కరించుకొని మీ (మా) ఆంధ్ర సచిత్ర వారపత్రిక ద్వారా నటసామ్రాట్— పద్మశ్రీ నాగేశ్వరరావుగార్కి, నటరత్న— పద్మశ్రీ రామారావు గారికి నా హృదయ పూర్వకాభివందనములు నందజేసుకొను చున్నాను. మీ పత్రిక ద్వారా అభివందనలు నందజేసుకొనుటకు అవకాశములు యివ్వ వలసిందిగా కోరుచున్నాను.

మల్లాది విరల్‌బాబు (బళ్ళారి)



ఇటీవల తిరుపతి టి. టి. డి. ట్రాన్సుపోర్ట్ వర్కర్స్ నాట్యకళా మండలి తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటయిన సభకు శ్రీ అనంతశయనం అయ్యంగారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సినీనటుడు శ్రీ టి. ఎల్. కాంతారావును టి. టి. డి. ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. ఉమాపతి తిరుపతిలోని త్యాగరాజమందిరంలో సన్మానించారు.



జలపాతంలో జలకాలు (ఫొటో : బ్రహ్మదేవ్)

ఒకవారం విపరీతం

(10వ పేజీ తరువాయి)

స్కూల్‌లో దయ్యం

జెపెపూర్ (షిల్లాంగ్)లో వో ఆడపిల్లల స్కూల్లోకి మధ్యాహ్నం (మే నాలుగున) దయ్యం ఒకటి వచ్చిందట ఆ దయ్యాన్ని చూసిన ఒక పిల్ల మూర్ఛ పోయిందట మరోకాస్సేపటికి దయ్యం మళ్ళీ వచ్చిందని అరిచి, దాన్ని చూసిన మరో ముగ్గురు పిల్లలు మూర్ఛ పోయారుట ఈ దయ్యాన్ని పట్టడానికి డాక్టర్ను అక్కడికి పరుగెట్టారు.



పిల్లుల భవిష్యత్తుకి విరాళం

"కుక్కలను చూసి ఎవరైనా జాలిపడతారు' కుక్కఎలాగయినా మనిషిచాటున బ్రతుకగలదు కానీ, పాపం పిల్లుల విషయంవేరు పీటిని ఎవరూ ప్రేమగా చూడరు కనుక నా ఆస్థిలో 30వేలపౌనుల్ని (సుమారు ఎనభై వేల కన్నా ఎక్కువ) పిల్లులకు రాస్తున్నాను ఈ డబ్బుతో పిల్లుల భవిష్యత్ జీవిత విధానాలు చక్కబరచండి—"అని 86 ఏళ్ళ వృద్ధురాలు బాత్ (ఇంగ్లండ్) లో చనిపోతూ తన వీలునామాలో రాసిందట—భూతదయంటే యిదేనా!

చిత్రం ఖరీదు 45 లక్షలు

1563 లో 86 ఏళ్ళ మాస్టర్ టిటాన్ అనే వృద్ధుడు వేసిన రిసరెక్షన్ (పునరుజ్జీవనం) అనే తైలవర్ణ చిత్రపటం ఏప్రియల్ 27వ తేదీన మాయమయ్యిందట మాడోర్ (రోమ్) లో శాంతా మారా అనే చర్చిలో వుండేదట ఇది 404 సంవత్సరాలకు చెందిన యీ చిత్రానికి 45 లక్షల ఖరీదు కట్టారు—విచిత్రం!!

* * *

సతారా జిల్లాలో సైకడ గ్రామంలో ఒక గొప్ప కులపు పిల్లతో అమర్యాదగా, అసభ్యంగా ప్రవర్తించాడన్న అనుమానం మీద ఒక హరిజన బాలుణ్ణి ఊరివారు తరుముకొంటూ పోయారట అతను యింటికి వెళ్తే, వీళ్ళూ యింటికివెళ్ళి ఆ యింటి వాళ్ళను రాళ్ళతో కొట్టి, ఈ బాలుణ్ణి చంపేసి మరీ వచ్చారట ఆ ప్రజలు

తీర్పుతెచ్చిన ముప్పు

బొంబాయిలో యిద్దరు విదేశీయులకూ ఒక టాక్సీ డ్రయివరుకూ తగాదావచ్చి, పరిష్కారంగాక దగ్గరలోనేవున్న పోలీసు స్టేషనుకు (మే ఒకటిన) వెళ్ళారట అక్కడి పోలీసు ఆఫీసరు తీర్పు టాక్సీ డ్రయివరువైపే చెప్పేసరికి ఆగ్రహంతో ఆ విదేశీయులలో ఒకడు కత్తితో ఆ ఆఫీసరును, మరో ఆఫీసరును, ఇంకా ముగ్గురు పోలీసులను పొడిచాడట.

మేరీ సాక్షాత్కారం!

కెయిరోలో ఈజిప్షియన్ కాప్టిక్ చర్చిలో మేరి మాత కనుపించిందని అలజడి బయలుదేరింది. మేం చూశామంటే, మేం చూశామని జనం అనడంతోనే ఆచర్చి చుట్టుప్రక్కల ప్రదేశమంతా తీర్థప్రజతో నిండిపోయిందట మళ్ళీ మేరిమాత కనుపిస్తే చూడాలన్న ఆత్రంతో జనం వున్నారట.

కాయగూరల దండలు

రేపల్లెలో జరిగిన ఒక వివాహసందర్భంలో పూలమాలలకు బదులు కాయగూరలమాలలు (వంకాయ, బెండ, దొండ, కాకర వగైరా) వుపయోగించారట— అల్ట్రామోడరన్‌గా లేదూ!

పగలు భక్తులు - రాత్రి దొంగలు

మద్రాసులో దొంగతనాలు 'దొరతనాల'హోదాలలో జరుగుతున్నాయి పగటిపూట భక్తులవేషాలతో వచ్చి, వీలు చూసుకుని, రాత్రిళ్ళ కొల్లగొడుతున్నారనీ, యీ ముఠాల్లో స్త్రీలుకూడా వున్నారనీ, త్వరలోనే అందర్నీ బంధించే ప్రయత్నాలు సఫలమవగలవనీ శ్రీ కరుణానిధి ధైర్యం చెప్పారు

—ఫాలాక్షుడు

...బృహత్కథామంజరి

(9వ పేజీ తరువాయి)

ఉన్నందున గుర్తుపట్టలేదు.

మరునటిదినం దేవస్మిత పురుషవేషం తోనే కటాక్షదీపం రాజును దర్శించుకొంది. సవినయంగా ఆయనతో ఇలా విన్నవించింది:— 'ప్రభూ' నేను తామ్రలిప్తవాసినిని, నా యజమాని బానిసలను ఎవరో ఇక్కడికి అపహరించుకొని వచ్చారు. నాకు అప్పగించేటట్టు చేయండి.'

రాజు ఆమెమాటలు నమ్మాడు. అక్కడి జనాన్నంతా తన సభకు పిలిపించాడు; 'తామ్రలిప్త వర్తకుడా, ఇక్కడ ఈసభా మధ్యంలో ఉన్న జనాన్నంతా పరీక్షించుకో. నీ దాసులెవరో గుర్తించి పట్టుకో' అన్నాడు.

దేవస్మిత అందరినీ పరీక్షగా చూచింది. తనయింటికి వచ్చిన నలుగురు వైశ్యయువకులనూ ఆనవాలుపట్టింది. 'వీరే నా యజమానిదాసులు!' అని రాజాకు విన్నవించింది. రాజా విస్తుపోయాడు. 'వర్తకుడా' వీరు మాద్వీపం వణిగ్యువకులు. మీకు దాసు లెట్లా అవుతారు? నీ మాటలు నాకు సందేహాస్పదాలుగా ఉన్నాయి.' అన్నాడు.

దేవస్మిత వినయంగా, 'మహారాజా మీకు సందేహముంటే, వీరి శిరోవేష్టాలు తొలగించి చూపుతాను. వీరినొసటిపై మా కుక్కకాలి గుర్తులు ఉన్నాయి. మీరే తిలకించండి.' అని విన్నవించింది.

రాజా వారి ఉష్ణీషాలను తీయించాడు. దేవస్మిత చెప్పినట్టు వారి ఫాలతలంపై స్పష్టంగా కుక్కకాలి గోళ్ళగీతలు కనిపించాయి. రాజుకూ కుతూహలం కలిగింది. 'ఏమిటి ఇదంతా? నాకు విపులంగా తెలుపు' అని కోరాడు.

దేవస్మిత జరిగిన వృత్తాంతమంతా పూసగుచ్చినట్టు నివేదించింది. రాజా ఆశ్చర్యంతో సంగతంతావిని 'వీరు నీదాసులు కావడం నిజమే' అంటూ వారిని ఆమెకు అప్పగించాడు. ఆ వైశ్యయువకుల బంధువులు ఆమెకు కోరినధన మిచ్చి వారిని దాస్యంనుంచి విడిపించుకొన్నారు.

గుహసేనుడు తన భార్య సాహసాన్ని ఎంతగానో ప్రశంసించాడు. తర్వాత వారిద్దరూ అపారధనంతో తామ్రలిప్తను చేరారు; సుఖంగా ఉన్నారు.

వసంతకుడు చెప్పినకథను వాసవదత్త విని సంతసించింది. మంచి శీలంగలవారి మనస్సు సాధ్వులచరితం విని మురిసిపోవడం సహజం.

(ఇంకా వుంది)

ఆటలు

మద్రాసులో ఫుట్‌బాల్ పోటీలు



మద్రాసు లోని నెహ్రూ స్టేడియం లో 15 రోజుల పాటు జరిగిన ఉత్తమశ్రేణి ఫుట్‌బాల్ పోటీలలో బొంబాయి మఫత్‌లాల్ మిల్స్ మే 7వ తేదీన రిజర్వ్ బ్యాంక్ జట్టుని వోడించి మద్రాస్ ఫుట్‌బాల్ అసోసియేషన్ షీల్డ్‌ని గెలుచుకున్నది. ఈ షీల్డ్‌ని ప్రారంభించినప్పట్నుంచీ మద్రాసు ఫుట్‌బాల్ కీర్తిని నిలబెడుతున్న రెండవ బృందం రిజర్వ్ బ్యాంక్. మొదటిది అయిన ఇ. సి. ఎఫ్. 1961 నుంచి వరసగా నాలుగుసార్లు ఈ షీల్డ్‌ని దక్కించుకున్నది. 1965లో మొదటిసారిగా మఫత్‌లాల్ మిల్స్ పోటీలలో పాల్గొనటమే కాకుండా షీల్డ్‌ని గెల్చుకుని రికార్డు స్థాపించింది. గత సంవత్సరం రన్నర్స్ అప్‌గా వచ్చింది. తిరిగి ఈ సంవత్సరం విజయాన్ని సాధించింది. బొంబాయి బృందంలో ఎక్కువమంది మహారాష్ట్రులు ఉన్నారు. డెరిక్ డిసౌజాకి తోడుగా భూపేందర్‌సింగ్, అమర్ బహదూర్‌లు మంచి ముందంజ వేయడంలో బాగా తోడ్పడ్డారు. ఫైనల్స్‌లో భూపేందర్ రెండు గోల్స్ చేసి చక్కని ఆటని ప్రదర్శించాడు. మూడో గోల్‌ని రిఫరీ అనుమతించనందున అది లభ్యం కాలేదు. అతనుచక్కని మెళుకువని, నైపుణ్యాన్ని ప్రదర్శించాడు.

మొట్టమొదటి ఆటలో మఫత్‌లాల్ సదరన్ రైల్వేని 4 గోల్స్‌తో వోడించింది. అందులో మూడు డిసౌజా చేశాడు. మిల్స్ సంపాదించిన 10 గోల్స్‌లో అతను 5 చేశాడు. కానీ 3 మాత్రమే లెక్కకి తీసుకున్నారు.

సికింద్రాబాద్‌కి చెందిన సౌత్ సెంట్రల్ రైల్వేని మఫత్‌లాల్ వోడించింది. రైల్వే బృందంలో చాలమంది ప్రముఖ ఆంధ్ర ఆటగాళ్ళు ఉన్నారు. సెమీఫైనల్స్‌లోని రెండు లెగ్స్‌లో రెండు బృందాలు సరిసమానంగా చెరో 3 గోల్స్ చేశాయి. బహదూర్ చేసిన అద్భుతమైన గోల్‌తో మూడవ మ్యాచ్ ముగిసింది. కలకత్తా మహమ్మడెన్ స్పోర్టింగ్‌ని మొదటి మాచ్‌లో వోడించిన ఖ్యాతి స. సెం. రై. కి దక్కింది. రైల్వేలో ముఖ్యడైన ఇజాక్ మూడు మాచ్‌లలో 4 గోల్స్‌చేశాడు.

కలకత్తా నుంచి మూడు బృందాలు, జలంధర్‌నించి బి. ఎస్. ఎఫ్ (బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్), మాజీ పంజాబ్ పోలీస్ పాల్గొనడంతో ఈ పోటీలకి అఖిల భారత గుర్తింపు వచ్చింది. కలకత్తా బృందం మోహన్‌బగన్ మొదటి పోటీలోనే బి. ఎస్. ఎఫ్‌తో వోడిపోయింది. మోహన్‌బగన్ బ్రహ్మాండమైన ఆటని ప్రదర్శించింది కానీ ముగింపులో విఫలమైంది. బి. ఎస్. ఎఫ్. సెమీఫైనల్స్‌లో శక్తివంతమైన ఆటని ప్రదర్శించింది కానీ రెండు లెగ్స్‌లో రిజర్వుబాంక్ పై వోడిపోయింది. స్థానిక బృందం చక్కని ప్రదర్శనని యిచ్చింది. విక్టర్, పద్మనాభన్‌లు మంచి ఆటని ప్రదర్శించారు. బి. ఎస్. ఎఫ్‌పై ఘనవిజయాన్ని సాధించకముందు కలకత్తా మూడవ జట్టు, నవుత్ ఈస్టరన్ రైల్వే బృందాలతో ఆడిన ఆటలో బాంక్ చేసిన 11 గోల్స్‌లో విక్టర్ చేసిన 7 గోల్స్ విజయకారకాలు అయినవి. మోహన్‌బగన్‌తో తిరిగి ఆడిన ఆటలో బి. ఎస్. ఎఫ్. విజయాన్ని సాధించింది. అంతర్జాతీయ ఆటకాడు విమానం దిగి వచ్చినా దురదృష్టవశాత్తు అతను కనీసం మూడు మంచి అవకాశాలను జారవిడిచాడు. స్థానిక ఛాంపియన్‌లు అయిన ఐ. సి. ఎఫ్. ని మొదటి ఆటలోనే బి. ఎస్. ఎఫ్. వోడించింది.

ఇంత చక్కని ఫుట్‌బాల్ పోటీలకి అవకాశాన్ని కల్పించిన మద్రాస్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అభినందించదగినది. పోటీలన్నీ ఏలాటి చిన్న సంఘటన లేకుండా జరిగిపోయాయి. ప్రేక్షకుల గుంపు ఆటస్థలంలోకి లంఘించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోబడ్డాయి.

—కె. ఎస్. నరసింహన్

పుస్తకాలు

సమాంతరరేఖలు

రచన శ్రీ పసుపులేటి మల్లికార్జునరావు క్రౌన్ అక్టేవో 391 పేజీలు వెల: రు 8 లు ప్రచురణ శివజ్యోతి పబ్లికేషన్స్, ఏలూరురోడ్, విజయవాడ 2

రెండు ఇనపకమ్మీలమీద నడిచే చక్రాలు వాటి మధ్యదూరాన్ని ఎన్నడూమార్చుకోవు ఒకదాన్నిమించి ఒకటి వేగం పుంజుకోదు అలా జరిగితే ప్రయాణంతా నాశనం కావచ్చు రైలు పట్టాల్లాగానే సమాంతరరేఖలు కలవవు ఈ సమాంతర రేఖలే నవలలో చిత్రింపబడిన బింబ ప్రతిబింబాలు

కాలేజి ప్రాంగణంలో ప్రారంభమైన ఈ నవల రైలు బండిచిట్టచివరి కంపార్ట్మెంటుస్టేషను దాట డంతో కనుమరుగవుతుంది

నాయిక పేరు సీత పూర్తిపేరు సునీత ఆమెకు అందముంది, చదువుంది అలాగని ఏదో సాధించాలన్న ఆత్యాశకుపోయి పతనంకాక, ఎన్నో విష కీటకాల బారి నుండి తనసుతాను రక్షించుకుంటూ, ఎవరూ వేలెత్తి చూపని విధంగా రోజులు నెట్టుకొస్తున్న ఆమె—జీవితం అన్న పదానికి ప్రతినిధి ఒంటరి బతుకు ఏకాకిఅన్నమాటకు సరిఅయిన అర్థం ఆమె చెప్పినట్టు మరెవరూ చెప్పలేరు దైనందిన జీవితంలో నిరంతర సంఘటనల మూలంగా, సంఘర్షణల మూలంగా రాటు దేరిన ఆమె హృదయంఆవేశాలకూ ఉద్రేకాలకూ అతీత మైంది మొదటిమాటలోనే ఎదుటివాళ్ళను చదివేస్తుంది

ఇందుకు సరిగ్గా విరుద్ధంగా చిత్రింపబడ్డాడు, కథానాయకుడు వేణు గొప్ప ఇంటిబిడ్డకు ఉండవలసిన హోదా, దర్జా—అన్నీ వున్నాయి అయితే—ఒక విధమైన కమ్యూనిస్టు తత్వం ఒంటబట్టిన సునీతనే ప్రేమిస్తాడు వేణుని సునీత తన ఆరాధ్యదైవంగా ప్రేమిస్తుంది ప్రాణమిస్తుంది. పెళ్ళాడటానికి మాత్రం ససేమిర వప్పుకోదు.

కారణం? — రాధ.

రాధ వేణు మేనకోడలు పరసావాసీ, ఈడూజోడూ ఆటా, పలుకూ—అన్నీ సరిగ్గా సరిపోయిన జంట రాధా—వేణులది

తన స్వామి వేణు శ్రేయస్సుకోరిన సునీత అటు వేణుకునస్సుగొప్పించలేదు ఇటురాధను విడదీయనూ లేదు పర్యవసానం? —

డాక్టర్ ఆర్తి సునీతతో అంటుంది 'ఒక సమయం వస్తుంది అప్పుడు మన జీవితాలు ఒక ప్రళయాన్ని చూడవచ్చు ఫలితంగా మనం అందరమూ కలుసుకుంటాము లేదా తలా ఒక తీరానికి చేరుకుంటాం' అని

ఆ సమయం రానే వచ్చింది.

ఆర్తి అనుకున్న ప్రళయం రాలేదుగాని, సునీత మాత్రం దూరపు తీరాలకు వెళ్ళిపోయింది

తక్కినవాళ్ళ—ముఖ్యంగా వేణు సుఖపడటానికి తను దూరం కావటం ఎంతయినా అవసరం—అనుకుంది సునీత అన్నంతపని జరిగింది అందుకనే ఆమెకు పాఠకులనుంచీ, నవలలోని తక్కిన పాత్రల నుంచీ సానుభూతి లభిస్తుంది

పూర్తిగా కాకుండాపోయినా, కల్యాణిపాత్రకూడా కొంతవరకు సునీతను పోలివుంది తన ధర్మం నిర్వర్తించటం పూర్తి అయింది పాపను కనడంతో తనింక జీవించటం అనవసర మనుకుంది అంతే, కన్నుమూసింది అలాగే — సునీత కూడా తన కర్తవ్యం పూర్తికాగానే కనుమరుగయింది అయితే, ఒక్కటే తేడా—కల్యాణి కాలు జారింది సునీత జాగర్తపడింది

అలాగని సునీతలో కూడా దౌర్బల్యం లేకపోలేదు మనసారా తను వలచిన వేణు బాహువుల్లో ఇమిడిపోయిన ఘట్టాలు ఎన్నో వున్నాయి అటువంటప్పుడు—తనను పెళ్ళాడమని సునీతను కోరినప్పుడు వేణు చెంప ఛెళ్ళుమనిపించటానికి కారణం? — సునీత చేత గొప్పత్యాగం చేయించటం రచయిత ఉద్దేశమని పిస్తుంది

నాయిక సునీత చెప్పిన నయాపైస వేదాంతం మరుపురాని ఒక మచ్చుతునక 'ఎంతోమంది ఈ చిన్న నయాపైసాకోసం ప్రతివాడిని దీనంగా ప్రార్థిస్తుంటారు వన్నీ కలిస్తేనే ఒక రూపాయి డబ్బు అనే అతివిలువైన పదార్థానికి మూలం ఈ నయాపైసనా దృష్టిలో దీనికున్న విలువ రూపాయలకు ఉండదు'

అన్ని విధాలా సునీత వేణుని అధిగమించింది అందువల్ల వేణు పాత్రకు శక్తి కొరవడటం సహజం.

దేవకి పొందిన అన్యాయానికి గోవిందరావు మొదలైనవారంతా పశ్చాత్తాపపడ్డారు మరి—ఆ అన్యాయానికి పరిష్కారం లేకుండా అలా వదిలెయ్యడమేనా? —

దేవకి కథ కృత్రిమంగా— కావాలని కల్పించినట్టుంది అదీగాక— కన్నతల్లి కాలుజారిన కథను కన్నతండ్రి చెప్పడం విరుద్ధంగా అనిపించదా? —

కథ పొడుగునా సునీతకు అన్యాయం జరిగినా, ఆ పాత్రను అతి చాకచక్యంగా పోషించుకువచ్చారు రచయిత ఏ పాత్రకూ లేని ప్రత్యేకత సునీతలో కన్పిస్తుంది సునీతను అంత ఉదాత్తంగా చిత్రించగల్గటమే రచయితలో ప్రత్యేకత.

గ్రామీణ, పట్టణ జీవితాలు రెండింటినీ చక్కగా మేళవిస్తూ, ఆయా మనస్తత్వాలను వివిధ కోణాలలో ప్రదర్శించి, పాఠకుల హృదయాలను రంజింపజేసే ఒక దివ్యసందేశాన్ని అందిస్తున్నదీ నవల

— శివకుమారి

లెనిన్ గురించిన సంస్మృతులు

ప్రచురణ ప్రగతి ప్రచురణాలయం, మాస్కో. వెల రు 0—55 అనువాదం శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తి.

90 పుటల యీ పుస్తకంలో జి ఎమ్ క్రెజిజినోవ్స్కియ్ తదితర నలుగురు సోవియట్ ప్రముఖుల వ్యాసాలున్నాయి. చిన్నవానింతరం మాస్కో ఫ్యాక్టరీ, మిల్లు కార్మికుల సభలకు వ్లదిమిర్ఇల్యిచ్ లెనిన్ హాజరవుతుండే వాడు ఆ అనుభవాలను 85వ పుటనుంచి 90వ పుట వరకూ పొందుపరిచారు ఈ పుస్తకంలో

ఒకసిద్ధాంతంలో నమ్మకమున్న వారు ఆసిద్ధాంత ప్రవక్తనూ ఆసిద్ధాంతానికి వ్యాఖ్యానం చెప్పి, అమలు జరిపే నాయకులనూ పొగడడం చరిత్రలో జరుగుతూవచ్చిన సంగతే అయితే ఇతర నాయకులవంటి నాయకుడు కాదు లెనిన్ "శ్రమజీవులను క్రుంగదీసే దుర్భర భారములన్నిటి నుండి వారిని విముక్తి చేయడం, సర్వ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సిద్ధింప జేసేందుకు పోరాటం సాగించడం, సోషలిజాన్ని సాధించడం, మహనీయమూ ఉదాత్తమూ అయిన ఈ లక్ష్యానికి జీవితాన్ని అంకితం చేసిన" నాయకుడు లెనిన్

లెనిన్‌తో కలిసి పని చేసిన వారు వ్రాసిన వ్యాసాలను గురించి గానీ, వారి అభిప్రాయాలను గురించిగానీ వ్యాఖ్యానించ నవసరం లేదనుకుంటాను ఎందుకనంటే అవి వారి అభిప్రాయాలు. వారి అనుభవాలు వారికి అట్టి అభిప్రాయాలను కలిగించినవి వాటిని ప్రకటించే హక్కువారికి ఉంటుంది ఆ అభిప్రాయాల మంచి చెడులను తర్కించ దలిచే వారు వేరే పుస్తకాలు వ్రాయవచ్చు చాలా మంది వ్రాశారు ఇంకా రాస్తారు కూడా

ఈపుస్తకం అనువాదాన్ని గూర్చి, కూర్పును గూర్చి అభిప్రాయం తెలియ జేయవలసినదిగా ఆఖరి పుటలో మాస్కో ప్రోగ్రెస్ పబ్లిషర్స్ కోరినారు

వ్లదిమీర్ ఇల్యిచ్ బ్రతికి వున్నప్పుడు అతనితో సన్నిహితంగా వుండే భాగ్యం కలిగిన — మాకు అతని జీవితకాలంలోనే అతని గురించి చెప్పుకోవడం మాకత్యంత ఆనందకరమైన విషయంగా ఉండేది" ఈవాక్యంలో రెండవసారి "మా" అనవసరం కాదా? అత్యంత ఆనందకరమైన విషయంగా ఉండేది" అంటే సరిపోదా? మొత్తం మీద అనువాదం సరళ శైలిలో నే ఉన్నది కూర్పు ముచ్చటగా ఉన్నది

—వి ఎస్. అవధాని

తెలుగు వెలుగు

గౌహతి ఆంధ్రా కల్చరల్ అస్సోసియేషన్‌వారి 1968 సంవత్సరపు సవనీర్ పలువురి రచయితల తెలుగు, ఇంగ్లీషు రచనలు, సంఘం కార్యకలాపాలు ఇందులో వున్నాయి

శ్రీత్రినాధ వ్రతకల్పము

పద్యకృతి—పూజా విధానయుతము కృతికర్త శ్రీ సోమయాజుల శ్రీ రామదత్తాత్రేయశర్మ. 41 పేజీలలో వ్రతకల్పము వివరముగావింపబడినది వెల 75 పైసలు రచయిత పేర ఖండవల్లి, ప గో. జిల్లాకు రాయాలి ●

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.








క్రొత్త సూత్రం 'గోయా' మీరు కనే
కలల టాల్కం పౌడరు. తక్కిన
టాల్కులకన్న ఇది తేలికగా.
ఆహ్లాదకరంగా ఉంటుంది.

ఇంకను, 'గోయా' నిపుణుల
సాయంతో. సుగంధితమైన యీ
'టాల్క్' రోజంతా హాయినిస్తూ.
పరిమళాన్ని వెదజల్లుతుంది.

అందాల 'బ్లాక్ రోస్' పువ్వులా
పరిమళించే గార్డేనియా. 'మురిపించే'
'పాస్‌పోర్ట్'లలో మీక్కావలసింది
ఎన్నుకోండి!

జ్ఞాపకం వుంచుకోండి. ఈ మూడున్నూ
చిరకాలం మన్నే క్రొత్త నిడుపాటి
డబ్బాలలో దొరుకుతున్నాయి.

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్
(ఇంగ్లండ్‌లో స్థాపితం)




క్రొత్త సూత్రంతో తయారయిన
ఆహ్లాదకరమైన టాల్క్ ఇప్పుడు
పొడుగైన క్రొత్త టిన్నులలో
లభిస్తోంది

AGC-5 TE

సుగంధముతో గూడిన టాల్కు తయారుచేసే

గోయా

పారిస్
లండన్
న్యూయార్క్



Regd No. 4479. ANDHRA SACHITRA VARA PATRIKA.



ఆంధ్ర.. నైజాం.. సీడెడ్.. మైసూర్..
ప్రీమియర్.. దివ్యదత్త.. నవభారత్.. శారద.....

నిర్మాత
P. గంగాధరరావు